లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 200, పేజీలు : 10+6 వెల : 6.50

లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్
వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ
విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ
తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు
నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి • సూళ్లూరుపేట • గూడూరు
నెల్లూరు • కర్నూలు • హైదరాబాద్ • నిజామాబాద్





# వజ్రాభరణాల వేడుక!

అన్ని షోరూంలలో



క్యారెట్‌కు

రూ.4000 తగ్గింపు

రూ.~~62000~~ రూ.58000



V.A. గ్రాముకు రూ.1500 మాత్రమే

ఈ సదావకాశం కొన్ని రోజులు మాత్రమే!

మా ధరలతో చెక్ చేయండి!

లలితాలో మార్కెట్‌లో కంటే క్యారెట్‌కు అతి తక్కువ ధర. ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు. V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

**నాణ్యత సర్టిఫికెట్**

షోరూంవాళ్ల సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

**కలర్ & క్లారిటీ**

E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటీ వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

**ఎక్స్ఛేంజ్ పాలసి**

వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

ధన వందనం

బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం

ఏ నగ అయినా కానీ
50%
తరుగు(V.A.) లేదు

ఒక నెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో
50%
బోనస్

చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000 / రూ.10000

## అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి,
కొత్త నగలు తీసుకోవచ్చు!

100% V.A. లేదు!

5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి, తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.

11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ, తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!

99% వెండి వస్తువులకు తరుగు లేదు!



Lalithaa®

www.lalithaajewellery.com

Customer Care
90 99 999 916

## లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

వైజాగ్: 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001. విజయవాడ: 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133.
గాజువాక: 10-10-66, మెయిన్‌రోడ్, విశాఖపట్నం. ఫోన్: 91333 23009. విజయనగరం: ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922-256123.
రాజమహేంద్రవరం: 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799.
కాకినాడ: 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. శ్రీకాకుళం: 8-12-8, గొర్లెవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799.
గోపాలపట్నం: 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550. అనంతపురం: 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
ఒంగోలు: 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405. నరసారావుపేట: 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123.
చిత్తూరు: 15-359, చామంతిపురం, వేలూరు రోడ్. ఫోన్: 91333 23018. అనకాపల్లి: 14-9-5, ట్రంక్ రోడ్. ఫోన్: 0892-4226678 / 79.
సూళ్లూరుపేట: 12-153, జీఎన్‌టీ రోడ్. ఫోన్: 9966100553 / 0862-3243244. గూడూరు: 1 & 3, హాస్పిటల్ రోడ్. ఫోన్: 9966100551 / 0862-4229699.
నెల్లూరు: 1490, మినీ బైపాస్ రోడ్, మాగుంట లేఅవుట్. ఫోన్: 9966100556 / 0861-2314233.
కర్నూలు: 40/29-A, మేడం కాంపౌండ్, పార్కు రోడ్, జెడ్.పి. మెయిన్ రోడ్, ఫోన్: 7799950308, 08518-224474 / 76.

19-08Pg3exHMNWJQEK:Layout 1 1/1/02 7:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

19-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 200, పేజీలు : 10+6 వెల : 6.50

అణుబాంబులు వాడేందుకు మేమూ సిద్ధం: బెలారస్

పాక్ ప్రధాని సలహాదారుగా యాసిన్ మాలిక్ సతీమణి

5లో

## ప్రపంచ పర్యాటక పటంలో ఏపి ప్రత్యేకం

### విజయవాడలో ఇంటర్నేషనల్ హోటల్‌ను ప్రారంభించిన సిఎం జగన్


### రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక రంగ అభివృద్ధి

### హయత్, ఓబరాయ్‌తో సహా 11 బ్రాండెడ్ సంస్థల హోటళ్లు, రిసార్టులు



శుక్రవారం విజయవాడ గుణదలలో హాయత్‌హోటల్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యాటక పటం (మ్యాప్)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక ప్రత్యేకమైన స్థానం పొంద నుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఇందుకు అనుగుణంగా ప్రత్యేక పర్యాటక పాలసీని తీసుకుని వచ్చినట్లు తెలి పారు.ఆ దిశలోనే మంచి చైన్ హోటల్స్‌ను కూడా ప్రోత్సహిస్తు న్నామన్నారు. సీఎం జగన్ శుక్రవారం విజయవాడ నగర పర్యటన లో భాగంగా గుణదలలో నూతనంగా నిర్మించిన హయత్ ప్లేస్ హోటల్(ఇంటర్నేషనల్‌బ్రాండ్)ను ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వల నను సీఎం జగన్ హోటల్ ప్రారంభ అనంతరం చేసారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ హోటల్స్ చైర్మన్ వీర స్వామి, హయత్ ఇంటర్నెషనల్ ఏరియా ప్రాంతీయ విభాగం అధ్య క్షుడు శ్రీకాంత్, మేనేజింగ్ డైరెక్టర్ సాయికార్తీక్‌లతో పాటు ఈ ప్రాజెక్టులో మమేకమైన అందరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో పర్యాటకరంగ అభివృద్ధి సీఎం జగన్ ప్రత్యే కంగా శ్రద్ధ తీసుకుంటున్నారు.ఇందుకు సంబంబంధించిన ఆయన అధికారులకు ఒక కార్యచరణ నిర్దేశించారు.వారికి ఆయన కీలక సూచనలను చేస్తూ విజయవాడలోనే కాకుండా ఆంధ్ర రాష్ట్రమంతా ఇలాంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్, ప్రముఖ హోటల్స్ వచ్చి ఆంధ్ర రాష్ట్రమంతా ఇలాంటి పెద్ద ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్,ప్రముఖ హోటల్స్ వచ్చి రాష్ట్రానికి గ్లోబల్ ప్లాట్‌ఫాం మీద, ప్రపంచ పర్యాటక రంగం ఆకర్షణీయంశంగా గుర్తింపునకు చర్యలు తీసుకున్నామన్నారు.ఒబెరాయ్‌తో మొదలుకుని ఇవాళ ప్రారంభం చేసుకుంటున్న హయత్ వరకు దాదాపు 11 పెద్ద బ్రాండ్లుకు సంబంధించిన సంస్థలన్నింటిని ప్రోత్సహిస్తూ ఏపీను ప్రపంచ పర్యాటక మ్యాప్‌లో పెట్టేందుకు ఇన్ని రకాలు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కల్పించాలన్నారు. రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటకరంగానికి ఏపీ చిరునామాగా మారాలని సీఎం జగన్ అన్నారు. ఆతిధ్యరంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకొంటున్నామన్నారు.రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. పర్యాటక రంగానికి సంబంధించి ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిధ్యం,అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇందుకోసం హాస్పిలాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్థులకు ఉండాలన్నారు.కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.మన పుణ్యక్షేత్రాలు తిరుపతి,శ్రీశైలం,విజయవాడలకు సంబంధించిన అవగాహన కల్పించాల్సి వుందన్నారు.విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని,ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీసులను ఏర్పాటు చేయడం కీలకంశంగా తీసుకోవాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం.విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహాం ఏర్పాటు,దానితో పాటు స్మృతి వనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు.మన గిరిజన ప్రాంతాల్లోని ఆహ్లాదకర వాతావరణం,లంబసింగి తదితర ప్రాంతాల విశిష్టతను అందరికి వివరించాలన్నారు.మనం పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. అవసరమైన వసతితో పాటు,ఇతర సదుపాయాలు ≫6



జాబిల్లికి దగ్గరగా చంద్రయాన్-3 ఉపగ్రహం

## డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతం

### చంద్రునికి 113 కిలోమీటర్ల దూరంలోనే చంద్రయాన్-3

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 18 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ప్రయాణం ఆద్యంతం విజయవంతంగా జరుగుతోంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మొదటి డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ల్యాండర్ మాడ్యూల్‌లో ఇంజన్‌లోని ఇంధనాన్ని మండించి చంద్రయాన్-3ని జాబిల్లి వైపు మరింత దగ్గరగా మళ్లించారు. ఇస్రో శాస్త్రవేత్తలు అలుపెరగకుండా భూకేంద్రాల నుంచి మన చంద్రయాన్-3ని ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ జాబిల్లి దక్షిణ ధ్రువం వైపు నడిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన ల్యాండర్ చంద్రుని దగ్గరకు క్రమంగా పయనిస్తోంది. శాస్త్రవేత్తలు ముందుగానే రెండుసార్లు డీబూస్టింగ్ ఆపరేషన్లు నియంత్రించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో మొదటిసారి శుక్రవారం మధ్యాహ్నం ఈ ఉపగ్రహాన్ని జాబిల్లికి 113 కిలోమీటర్ల తక్కువ దూరం, 157 కిలోమీటర్ల ఎక్కువ దూరానికి మళ్లించినట్లు ఇస్రో ప్రకటించింది. ఇదేవిధంగా రెండవ డీబూస్లింగ్ ఆపరేషన్ ఈ నెల 20న నిర్వహిస్తామని ప్రకటించింది. ప్రస్తుతానికి ల్యాండర్ మాడ్యూల్ (ఎల్ఎం) క్షేమంగా ఉన్నట్లు ఇస్రో నిర్ధారించింది. రెండో డీబూస్టింగ్ ఆపరేషన్ తర్వాత మూడురోజుల వ్యవధిలోనే చంద్రయాన్-3 జాబిల్లిపైకి దిగి పరిశోధనలు ప్రారంభిస్తుందని శాస్త్రవేత్తలు ధీమాగా ఉన్నారు.



## రక్తహీనత నియంత్రణకు చర్యలు

### మంత్రి విడదల రజని

**విజయవాడ,ఆగస్టు18,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికలు,బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టినట్లు ఏపీ వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని తెలిపారు.ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వివరించారు.పాఠశాలల విద్యార్థుల్లో నులిపురుగుల నివారణను ఒక ఉద్యమం మాదిరిగా నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా విద్యార్థుల నేత్ర,దంత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధపెట్టినట్లు మంత్రి రజని మీడియాకు తెలిపారు. మాతా,శిశు ఆరో ≫6

## ఎలుగుబంటిని బంధించిన అధికారులు

### చిరుత సంచరించే ప్రాంతాల్లో అటవీశాఖ అప్రమత్తం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు,18,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ రిజర్వ్ ఫారెస్ట్‌కు నడుమ శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం నెలకొంది. ఎటు చూసిన దట్టమైన అటవిప్రాంతం.నిత్యం శ్రీశైలం మల్లన్న దర్శనార్ధమై భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు.ఈక్రమంలోనే అటవి రహదారి వెంట వన్యప్రాణుల సంచరం కూడా ఉంటుంది.శ్రీశైలం రహదారుల్లో అనేక మార్లు పెద్దపులి,చిరుత,ఎలుగుబంటి, దుప్పులు,జింకలు,తదితర జంతువులు వాహనదారులు ప్రత్యక్షంగా చూసిన సంఘటనలు కూడా కొకోల్లలు.ఈ వన్యప్రాణుల సంరక్షణకు మూడు జిల్లాలకు చెందిన అటవి శాఖ ఫీల్డ్‌డైరక్టర్ కార్యాలయం కూడా నెలకోని ఉంది. ఇక్కడి నుండి అటవిశాఖ అధికారులు నిత్యం వన్యప్రాణుల సంరక్షణకు ఆత్మకూరు అటవిశాఖ డిప్యూటి డైరక్టర్ ప్రాజెక్టు టైగర్ ఆత్మకూరు అదికారి అలాన్ చాంగ్ తెరాన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ స్థానిక ఫారెస్ట్ రేంజ్ అఫీసర్ వి.నరసింహులుకు తగిన సూచనలు జారి చేస్తు సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంటారు. శ్రీశైలంకు చెరువలో ఉన్నా శిఖరేశ్వరం వద్ద ఎలుగుబంటి సంచారాన్ని పసిగట్టిన అటవిశాఖ అదికారుల వెంటనే అప్రమత్తం అయ్యి దానిని బందించే ప్రయత్నం ముమ్మరం చేసారు.ఈ నేపధ్యాంలోనే ఆత్మకూరు డి.ఎఫ్.ఓ అలాంగ్ చాంగ్ ధెరాన్ శ్రీశైలం చేరుకోని శ్రీశైలం,శిఖరం ప్రాంతాల్లో సిబ్బందితో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.కాగా ఎలుగుబంటిని పట్టుకునేందుకు శిఖరేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన మూడు బోనులను పరిశీలించారు.అదే విధంగా శ్రీశైలంలోని చిరుతపులి సంచరించే ప్రదేశాన్ని కూడా పరిశీలించారు. ఈక్రమంలోనే



ఎలుగుబంటిని వాహనంలో తరలిస్తున్న సిబ్బంది

రేంజ్ సిబ్బందికి మరియు వైడ్‌లైఫ్ రెస్క్యూ సిబ్బందికి తగిన సూచనలు చేసారు.ఈక్రమంలోనే శిఖరేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన బోనులో ఎట్టకేలకు ఆర్ధ రాత్రి సమయంలో ఎలుగుబంటిని చాకచక్యంగా బందించారు. బోనులో చిక్కిన ఎలుగుబంటిని అటవిశాఖ ఉన్నాతాధికారుల సూచనల మేరకు డిప్యూటి డైరక్టర్ అలాన్‌చాంగ్ ధెరాన్ సూచనల మేరకు రెస్క్యూ టీం, సిబ్బంది కలసి వెలుగోడులోని సూదం అటవి ప్రాంతానికి వాహనంలో తరలించడం జరిగింది.ఈ సందర్బంగా డిప్యూటి డైరక్టర్ అలాన్‌చాంగ్ దెరాన్ ప్రభాతవార్తతో మాట్లడుతూ శ్రీశైలంకు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనంకు వచ్చే భక్తులకు కాని,రహదారి మార్గంను ప్రయాణం చేసే వాహనాదారులకు కాని వన్యప్రాణుల నుండి ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా తగిన విధంగా తమ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తం వహిస్తూ విధులను ≫6



శుక్రవారం అమలాపురంలో జరిగిన సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

## అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం

### అమలాపురం సభలో చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తమకు అధికారం ఇస్తే భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తానని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని చార్జీలు మోత మోగిస్తూ ముఖ్యమంత్రి జగన్ పార్టీ ప్రజలపై బాదుడే అని విమర్శించారు. 2014-19 తమ ప్రభుత్వ కాలంలో విద్యుత్ చార్జీలు పెంచలేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అందాల కోనసీమలో తాను మూడు రోజులు పర్యటించానని పూతరేకులు లాంటి మంచి మనసున్న మనుషుల్లో చిచ్చురేపారని ముఖ్యమంత్రి జగన్‌కు వైసిపి రంగులు మీదున్న మక్కువ ప్రజలపై, అభివృద్ధిపై లేదని విమర్శించారు. దళితులపై కనీసం ప్రేమ లేదని ముఖ్యమంత్రిని విమర్శించారు. నాలుగున్నరలుగా చీకటిపాలన సాగుతోందని, రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని సైకో జగన్ పోవాలని పిలుపునిచ్చారు. ప్రజల రక్తం తాగే జలగ ఈ జగన్మోహనరెడ్డి అని ఆర్టీసీ, మద్యం, ఇసుక,నిత్యవసర వస్తువులతో పాటు చెత్తపేరుతో కూడా నిత్యం దోచుకుం టున్నాడని ధ్వజమెత్తారు. కనీసంరోడ్లపై పడినగోతులు కూడా పూడ్చకుండా ≫6



## బ్రిక్స్ సదస్సులో కలవనున్న మోడీ, జిన్‌పింగ్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** భారత ప్రధాని నరేంద్రమోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మరోసారి భేటీ కానున్నారు. వచ్చే వారం దక్షిణాఫ్రికాలో జరిగే బ్రిక్స్ సదస్సు ఇందుకు వేదిక కానుంది. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగే ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు వ్యక్తిగతంగా హాజరు అవుతారని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రకటించింది. దీంతో మోడీ, జిన్‌పింగ్ భేటీపై ఆసక్తి నెలకొంది. ఇరువురునేతలు చివరిసారి గతేడాది నవంబర్‌లో బాలిలో జరిగిన జి20 సదస్సులో మాట్లాడుకున్నారు. అంతకు ముందు ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో మాత్రం ఇద్దరు నేతలు పలకరించుకోకపోవడం గమనార్హం. అంతర్జాతీయ వ్యవహారాలపై పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి సవాలు చేసే భౌగోళిక రాజకీయశక్తిగా ఎలా ఎదగాలనే విషయంపై చర్చించేందుకు బ్రిక్స్ దేశాలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో జోహన్నెస్‌బర్గ్ వేదికగా ఆగస్టు 22, 24 తేదీల్లో సమావేశం కానున్నాయి. అయితే ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యక్తి ≫6



యార్లగడ్డ వెంకట్రావ్

## వైఎస్సార్సీకి యార్లగడ్డ గుడ్‌బై

### గన్నవరం సభలో టిడిపి తీర్థం

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 18, ప్రభాతవార్త :** గన్నవరం నియోజకవర్గ వై.కాంగ్రెస్ నాయకులు, కేడిసిసి మాజీ అధ్యక్షులు యార్లగడ్డ వెంకట్రావ్ వై.కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు ప్రకటించారు. పాదయాత్రలో భాగంగా ఈనెల 22వతేదీ గన్నవరంలో జరిగే లోకేష్ బహిరంగసభలో యార్లగడ్డ టిడిపిలో చేరే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో గన్నవరం నుండి ≫6

## రాజ్యసభ బిలియనీర్ ఎంపిల్లో మనోళ్లే అధికం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** రాజ్యసభ సభ్యుల్లో 12శాతం మంది బిలియనీర్లే ఉన్నారు. వారిలో 75 మందిపై క్రిమినల్‌కేసులు కూడా ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. తెలంగాణలో ఉన్న ఏడుగురు ఎంపిల ఆస్తులు మొత్తం 5596 కోట్లుగా ఉన్నాయి. అలాగే 11మంది ఆంధ్రప్రదేశ్ ఎంపిల ఆస్తులు 3823 కోట్లుగా ఉన్నట్లు తేలింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచేఎక్కువ మంది బిలియనీర్లు పార్లమెంటు ఉభయసభల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఎడిఆర్‌తోపాటు నేషనల్ ఎలక్షన్ వాచ్ సంయుక్తంగా క్రిమినల్, ఆర్థిక, ఇతర బ్యాక్‌గ్రౌండ్ వివరాలను మొత్తం పరిశీలనచేసింది. మొత్తం 233 రాజ్యసభ ఎంపిల్లో 225 మంది వివరాలను ఈ సంస్థలు సంయుక్తంగా అధ్యయనం చేసాయి. ప్రస్తుత రాజ్యసభలో ఒక స్థానం ఖాళీగా ఉంది. ఈ నివేదికప్రకారం 45శాతం అంటే ఆంధ్రప్రదేశ్‌నుంచి వచ్చిన 11మంది ఎంపిల్లో ఐదుగురు,తెలంగాణలో ఏడుగురు ఎంపిల్లో ముగ్గురు మహారాష్ట్రనుంచి 19 మంది ఎంపిల్లో ముగ్గురు, ఢిల్లీలోని ముగ్గురు ఎంపిల్లో ఒకరు పంజాబ్‌లోని ఏడుగురుఎంపిల్లో ఇద్దరు, హర్యానాలోని ఐదుగురు ఎంపిల్లో ≫6



## 'వివేకా' కేసులో అజయ్ కల్లం పిటిషన్ స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వివేకా హత్య కేసులో ఎపి మాజీ సిఎ స్, ఆ రాష్ట్ర ముఖ్య సలహాదారు అజయ్ కల్లం దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు శుక్రవారం విచారణకు స్వీకరించింది. వివేకా హత్య కేసులో తాను ఇచ్చిన వాంగ్మూలం బదులు వేరే అంశాలను సిబిఐ అధికారులు ఛార్జిషీట్ రూపంలో దాఖలు చేయడంపై అజయ్ కల్లం అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే.అయితే అజయ్ కల్లం పిటిషన్‌పై రిజిస్ట్రీ అభ్యంరాలు వ్యక్తం చేయగా వీటిని హైకోర్టు తోసిపుచ్చింది. అజయ్ కల్లం పిటిషన్‌ను మెయిన్ నంబర్ ఇవ్వాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది. ≫6

## మావోయిస్టు అగ్రనేత రాజిరెడ్డి కన్నుమూత

### అగ్రనేత తలపై కోటిరూపాయల నజరాన

### పెద్దపల్లి జిల్లా మంథనిలో విషాదం



రాజిరెడ్డి (ఫైల్)

**మంథని - ప్రభాతవార్త :** నాటి పీపుల్స్‌వార్ నేటి మావోయిస్టు అగ్రనాయకుడు నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యమబాటలో ఉండి కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, గణపతి లాంటి అగ్ర నాయకులతో కలిసి పనిచేసిన మల్లా రాజిరెడ్డి (74) అలియాస్ సంగ్రామ్ అలియాస్ దేశ్‌పాండే అలియాస్ గోపన్న మీసాలన్న అనారోగ్యంతో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ అడవుల్లో కన్నుమూశారు. మావోయిస్టులు రాజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించే వీడియోను సోషల్ మీడియాలో ≫6

వార్త


రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

–రూసో

# రాక్షసత్వానికి మించిన ఉన్మాదం

మహిళా రక్షణకోసం చట్టాలమీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా నేరస్తులపై కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా అవేమీ ఆగడంలేదు. అంతకంతకు పెరిగిపోతున్నాయి. మానవీయ సంబంధాలకు తిలోదకాలు ఇస్తున్నారు. నైతికవిలువలు పట్టించుకోవడం లేదు. అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్తే కాలయముడుగా మారి కర్కశంగా హత్యలుచేస్తున్నారు. సొంత కూతురిపైనే అత్యాచారానికి ప్రయత్నించి మట్టుపెట్టాడు మరొక కామాంధుడు. ఇక ప్రేమించలేదని అన్నెంపున్నెం ఎరుగని అమాయక యువతులను దారుణంగా చంపినసంఘటనలు కోకొల్లలు. తాజాగా పెద్దపల్లిజిల్లాలో దారుణ సంఘటన చోటు చేసుకొన్నది. పొట్టచేతపట్టుకొని కూలీపనుల కోసం మధ్యప్రదేశ్ నుండి వచ్చిన పదిహేనేళ్ల బాలికపై ఒనలుగురు కిరాతకులు సామూహిక అత్యాచారానికి పాల్పడి, నరకం చూపించారు. చికిత్స అందక వాంతులతోపాటు, రక్తస్రావంతో తీవ్ర అస్వస్థతకు గురై మరణించింది. పోలీసుల జోక్యంతో ఈ కిరాతకం వెలుగు చూసింది. నిందితులను అదుపులోకి తీసుకొన్నారు. దాదాపు అన్ని సంఘటనల్లోనూ పోలీసులు నిందితులను ఒకటి, రెండు రోజుల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. కటకటాల వెనక్కిపంపుతున్నారు. అయినా మార్పురావడం లేదు. ఇటువంటి నేరాలకు పాల్పడినవారిని న్యాయస్థానాలుకూడా కఠినంగానే శిక్షిస్తున్నాయి. కుమార్తెపై లైంగికదాడికి పాల్పడిన తండ్రికి మరణించేవరకు కారాగారశిక్ష విధిస్తూ మొన్న మార్చిలో హైదరాబాద్‌లోని నాంపల్లి పన్నెండవ అదనపు ఎంఎస్‌జెకోర్టున్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఇలా ఎన్నోకేసుల్లో కఠిన శిక్షలుపడుతున్నాయి. అయినా పోలీసులన్నా, చట్టాలన్నా జంకు గొంకు లేకుండాపోతున్నది. ఇటీవల చదువులు నేర్పే గురువులే విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్ని కేసుల్లో తల్లిదండ్రులు నేరుగా వెళ్లి ఆ అధ్యాపకులకు దేహశుద్ధి చేసిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఇక సామూహిక అత్యాచారాలు కూడా అంతేలేకుండాపోతున్నది. ఇటీవల హైదరాబాద్‌లో ఒక బాలికపై ఆరుగురు కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన సంచలనం రేపింది. మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల కేసుల్లో త్వరితగతిన విచారణ జరపాలని కేంద్ర హోంశాఖామంత్రి విజ్ఞప్తిచేశారు. జాతీయ నేరగణాంకాల ప్రకారం 2016–20 మధ్యకాలంలో మహిళలపై ఒక లక్షా అరవైనాలుగు వేలు అత్యాచార కేసులు నమోదుకాగా ఒక్క 2020లో దాదాపు ఇరవై ఎనిమిది వేలకుపైగా నమోదయ్యాయి. అయితే ఈ అఘాయిత్యాలను అరికట్టే విషయంలో ప్రభుత్వాలు ముందుజాగ్రత్త చర్యలుతీసుకోవడం లేదు. జరిగిన తర్వాత అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో నిందితులను తొందరలోనే పట్టుకోగలుగుతున్నారు. కానీ జరగకుండా నిరోధించలేకపోతున్నారు. సమాజం కూడా ఈ విషయంలో సరైనరీతిలో స్పందించడం లేదేమోననిపిస్తున్నది. మొన్న హైదరాబాద్‌లో ఒక మహిళను వివస్త్రచేసి నానాహింస పెడు తుంటే ఒక్కరు కూడా అడ్డుకోకపోవడం అటుంచి వినోదం చూస్తున్నట్టు సెల్‌ఫోన్‌లలో వీడియోలు తీస్తున్నారంటే ఏమనుకోవాలి? సమాజం ఎటువైపు వెళ్తుంది? మొత్తంమీద దేశవ్యాప్తంగా కూడా ఈ వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. చదువుసంధ్యలు పెరిగేకొద్దీ మనుషుల ప్రవర్తనలోమార్పు రావాలి. సాంకేతికంగా అభివృద్ధి చెందేకొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచిఏదో, చెడేదో గ్రహించేవిచక్షణా జ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమో ననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలపై జరుగుతున్న దాడులు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. మొన్న హైదరాబాద్‌లో జరిగిన సంఘటన ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు అద్దంపడుతున్నది. పదేళ్లలోపు బాలబాలికలు సైతం బాధితులవుతున్నారనే సమాచారం గందరగోళం కలిగిస్తున్నది. పాఠశాలకు వచ్చిపోయే మార్గాల్లో ఆకతాయిలు సూటిపోటిమాటలతో లేతమనస్సులను గాయపరుస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పోలీసులరికార్డులకు ఎక్కే అవకాశాలే తక్కువ. సంఘటనలు జరిగి గాయపడినప్పుడో, ప్రాణాలు పోయినప్పుడేతప్ప పోలీసుల దృష్టికి రావడంలేదు. ఇలాఎన్నో కేసులు నమోదుకాకుండానే మరుగునపడిపోతున్నాయి. ఏ యువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదుచేయడానికి సాహసించడం లేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువు చేయడం అయ్యే పనికాదని, ఒకవేళ అన్ని సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు ఆగిపోతాయని ఏ ఆడపిల్లనమ్మే పరిస్థితుల్లో లేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీటీమ్‌లు కొంతవరకు ఆకతాయిల ఆటలు కట్టించగలుగుతున్నాయి. కొందరు వలపన్ని పట్టుకుంటున్నారు. కానీ పటిష్టమైన కఠినమైన శిక్షలు వేయించలేకపోవడంతోతిరిగి జైలునుంచి వచ్చి అదే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఈ విషసంస్కృతి రోజురోజుకు పెరిగే సూచనలే కన్పిస్తున్నాయి. దీనిని నిరోధించాల్సిన బాధ్యత అటు పాలకులపైనే కాదు ఇటుసమాజంపై కూడాఉంది. ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారనేది నానుడి. సంస్కృతి, సంప్రదాయాలకు పెట్టింది పేరైన భారత్‌లో మాత్రం మహిళలకు భద్రత కొరవడుతున్నది. ఆదర్శనీయమైన, అత్యంత విలువైన మానవ వనరుల సంపదగా మహిళలను కొలవాల్సినదేశంలో నిత్యంవారిపై లైంగిక దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు జరగడంఅత్యంత దురదృష్టకరం. చట్టాలు చేయడంతోనే సరిపోదు. రాజకీయాలకు అతీతంగా, త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

> అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

> అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

## ప్రజావాక్కు



### తమకోనీతి పరులకో నీతి

తమ పార్టీ ఎమ్‌పి మహిళల పట్ల ఎలా ప్రవర్తించినా వారిని ఎంతలా బాధించినా పర్వాలేదు అనుకుంటారు. బాధిత మహిళలను పట్టించుకోరు. కనీసం సానుభూతి అయినా చూపరు. బాధించినా ఎమ్‌పిని ఏమీ చేయరు. ఆయనకు ఎటువంటి శిక్ష విధించరు. తమపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో మహిళలను సమాజంలోని ప్రతి పౌరుడు సిగ్గుతో తలవంచుకునేలా అవమానించినా అంతే వారికి బాధ అనిపించదు. అయితే తమ పార్టీకి చెందిన మహిళా ఎమ్‌పికో మహిళా మంత్రికో అవమానం జరిగితే ఊరుకుంటారా? తెలిసో, తెలియకో వారి పట్ల ఎవరైనా చిన్నపొరపాటు పని చేసినా నానా యాగీ చేస్తారు. గోరంతని కొండంతచేయడం కొండంత విషయాన్ని గోరంతగా భావించి తీసిపారేయడం బిజెపి నాయకులకి తెలిసినంతగా మరొకరికి తెలియదేమో.

*-మిథునం, హైదరాబాద్*

### వృద్ధులపై దయ చూపాలి

రాష్ట్రంలో వృద్ధులకు కలిగే ఇబ్బందులు సచివాలయం సిబ్బంది తొలగించాలి. ఒకవృద్ధునికి వయసు 60సంవత్సరాలు దాటే ఉంది. అయితే అతనికి ఆధార్ కార్డులో 59 సంవత్సరాలు అని ఉంది. అందుకే నీకు వృద్ధాప్య పింఛన్ రాదు అని సచివాలయం సిబ్బంది, వాలంటీర్ అంటున్నారు. సచివాలయం, వాలంటీర్ల తప్పుకాదు. ఇటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఆఫీసర్, తహశీల్దార్‌ల వద్ద వయసు నిర్ధారించే పత్రాలు ఇవ్వాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక జి.ఓ.ను జారీ చేసి సచివాలయానికి, మెడికల్ ఆఫీసర్‌లకు, తాహశీల్దార్‌లకు జిల్లా కలెక్టర్‌లకు జి.ఓ నకళ్లు పంపాలి.

*-శీరాపు శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా*

### భాషా పండితుల పట్ల నిర్లక్ష్యమేలా?

స్కూల్ అసిస్టెంట్‌తో సమానమైన విద్యార్హత కలిగి ఉండి, సెకండరీ గ్రేడ్ టీచర్ హోదాతో ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతినుండి పదవ తరగతివరకు మాతృభాష బోధిస్తున్న పండితులకు ఉన్నతస్థాయిహోదా మాత్రం దక్కడం లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. స్కూల్ అసిస్టెంట్లతో సమానంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న భాషా పండితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి. వెట్టిచాకిరికి స్వస్తి పలకాలి. ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహాసభల హామీ మేరకు, స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇస్తే న్యాయం కలుగుతుంది.

*-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా*

### వీడని కులవివక్ష

బ్రిటిష్ వలస పాలన ముగిసినప్పుడు కులవివక్ష, మహిళల అణచివేత, మతపరమైన హింసతోసహా అన్ని రకాల దోపిడీ, అణచివేత నుండి విముక్తి పొందాలనిభారతదేశ ప్రజలు ఆశించారు. కొత్త పాలకులు మనదేశ ప్రజల కన్నీళ్లు తుడుస్తామని హామీ ఇచ్చారు. స్వతంత్ర భారతరాజ్యం సమాజంలోని సభ్యులందరినీ మనుషులుగా, పౌరులుగా సమాన హక్కులతో పరిగణిస్తుందని ప్రజలు ఆశించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా మణిపూర్, హర్యానాలలో ఇటీవల జరిగిన సంఘటనలు దేశంలోని భయంకరమైన పరిస్థితులకు నిదర్శనం. ప్రజలు తమతమ కులం, జాతి, గిరిజన గుర్తింపు ఆధారంగా హింసాత్మక దాడులకు గురి అవుతున్నారు. వలస పాలన నుండి విముక్తి, ఆర్థిక దోపిడీ నుండి లేదా పేదరికం, ఆకలి నుండి స్వేచ్ఛను తీసుకురాలేదు.

*-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్*

### ఊహాలోకంలో హీరోలు

సినిమాహీరోలు పాల్గొనే బహిరంగ సభలకు తండోపతండాలుగా జనం వస్తారు. వారితో ఆ హీరో అభిమానులు కూడా ఉంటారు. వారు తమ అభిమాన హీరో మాట్లాడే ప్రతిమాటకు చప్పట్లు కొడతారు. ఈలలు వేస్తారు. కేకలు పెడుతూ నానా గొడవ చేస్తారు. చిరంజీవి విషయంలోనూ ఇలానే జరిగింది. ఆయన ఎక్కడ బహిరంగ సభ పెట్టినా ఇసుక వేస్తే రాలనంత మంది జనం వచ్చారు. అడుగడుగునా హారతులు పట్టి ఆశీర్వదించారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాంతో తాను గెలిచేసినట్టు అధికారంలోకి వచ్చేసినట్టు ముఖ్యమంత్రిని అయిపోయినట్టు ఊహాలోకాల్లో విహరించారు. అయితే ఆయన ఊహలు నిజం కాలేదు. అనుకున్నదొక్కటిఅయిందొక్కటిబోల్తాపడ్డావులే అన్నట్టుగా అయింది.

*-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్*

### పెరుగుతున్న అవినీతి

బిజెపి జాతీయనాయకులు ఆంధ్రప్రదేశ్‌కివెళ్లి జగన్ పాలన అంతా అవినీతిమయం అంటారు. తెలంగాణకు వచ్చి కెసిఆర్ పాలనను అదేమాట అంటారు. ఇంతటి అవినీతి ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలోను లేదని అంటారు. మరో ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రానికి వెళ్లినా అంతే. ఎన్నికలు జరిగేముందు వారి నోటి నుంచి వచ్చే మాట ఇదే. అయితే నిన్నమొన్నటివరకు వారిపాలనలో ఉన్న కర్ణాటకలో బహిరంగంగా అవినీతి కార్యకలాపాలు జరిగాయి. బొమ్మై ప్రభుత్వంనలభైశాతం కమిషన్ల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది.

*-జి. అశోక్‌రాయ్, నెల్లూరుజిల్లా*

# ప్రాణాలు తీస్తున్న చదువులను సంస్కరించాలి

**తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాను చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణలకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పిఒప్పించ లేక, ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక, మానసిక ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు.**

మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోయారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్నది. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావిభారత పౌరులను చూసి దేశం నివ్వెరపోతున్నది. ఒకరు కాదు, ఇద్దరుకాదు యేటా దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం సర్వత్రా ఆవేదన, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ, కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటి వారు, భవిష్యత్‌లో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా, ఆకస్మికంగా ఆరిపోతున్నారు. కనీ, పెంచినవారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నో కారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడికి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యంపాలై తనువులు చాలిస్తుంటే, మరికొందరు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. గతవారంలో తమిళనాడులో మెడికల్ కాలేజీలో ప్రవేశ అర్హత కోసం నీట్ పరీక్ష రెండుసార్లు రాసినా ఫలితం లేకపోవడంతో మూడోసారి వస్తుందో లేదో అనే అనుమానంతో పంతొమ్మిదేళ్ల జగదీశ్వరన్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఫొటోగ్రాఫ్ వృత్తిలో ఉన్న తండ్రి సెల్వశేఖర్ ఇంటికి చేరుకునేసరికి కుమారుడు ఉరివేసుకొని చనిపోయి ఉండడంతో జీర్ణించుకోలేకపోయారు. కుమారుడికి నాలుగేళ్ల వయసు ఉన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. ఒక్కగాను ఒక్క కొడుకును తల్లి, తండ్రి అన్నీతానై అల్లారుముద్దుగా పెంచుకొని డాక్టర్ చేయాలని కలలు గన్నాడు. రెండేళ్ల క్రితం పన్నెండో తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణుల య్యాడు. ఆ తర్వాత ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో శిక్షణ పొంది రాత్రింబవళ్లు కష్టపడి చదివి ప్రయత్నించినా సీటు రాలేదు. వస్తుందో, రాదో అనే అనుమానంతో జగదీశ్వరన్ ఉరివేసుకొని చనిపోయాడు. అంత్యక్రియలు పూర్తి చేసిన తర్వాత కుమారుని మరణాన్ని దిగమింగుకోలేక సెల్వశేఖర్ కూడా ఆ రాత్రి అదే ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కడే కాదు దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారత్‌లో 1995 -2019 మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షాడెబ్బైరెండువేల అరవై మంది బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టంచేసింది. దేశంలో ప్రతి గంటకు సగటున ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని ఎన్‌సిఆర్‌బి గతంలో పార్లమెంటుకు నివేదించింది. పోనీ పది, ఇంటర్ పరీక్షలలో మంచిమార్కులతో పాస్

**దామెర్ల సాయిబాబ**

అయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ఐఐటిల్లో సీట్లు పొందిన వారు సైతం ఈ చదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరమైన ఐఐటీల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. గత నెలలో హైదరాబాద్ ఐఐటిలో చదువుతున్న విద్యార్థి విశాఖపట్నం వెళ్లి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సంఘటన మరువకముందే మమతా నాయక్ అనే మరో విద్యార్థిని మొన్న బలవన్మరణానికి పాల్పడింది. 2019 నుంచి ఈ ఒక్క ఐఐటీలోనే ఏడుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇక్కడే కాదు ప్రతిష్టాకరమైన జాతీయ విద్యాసంస్థల్లో చేరిన మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటీల్లో ఇప్పటి వరకు ముప్పైతొమ్మిది మంది విద్యార్థులు, కేంద్రీయ యూనివర్సిటీల్లో ఇరవైఐదు మంది, ఎన్ఐటిలలో మరో ఇరవైఐదు మంది, ఐఐఎంలలో నలుగురు, ఐసర్లలో ముగ్గురు, ట్రిపుల్ ఐటిల్లో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. దేశంలో విద్యార్థుల బలవన్మరణాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సైతం కదలించాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలని తెలియచేస్తూ 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్ని ప్రధానే

## ఒక్క మాట

స్వయంగా రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలా తట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో విశ్లేషించారు. మార్కులకన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. ఈ బలవంతపు చావులకు కారణాలు ఎన్నో ఉన్నాయి. కారకులెందరో ఉన్నారు. ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలను అవలంబించేవారు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల పరీక్షల్లోపాల్గొనేందుకు విదేశాల నుంచి విద్యార్థులు తరలివచ్చేవారు. అప్పట్లో తరగతి గదుల్లో తక్కువ బోధించేవారు. ప్రయోగాత్మక విద్యకు అధికప్రాధాన్యత ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వబడులే కానీ ప్రైవేట్ బడులు అంతగా లేకపోయేవి. ఎక్కడో ఒకటి, రెండు ఉన్నా వాటి నిర్వాహకులు కూడా లాభాపేక్షలేకుండా విద్యాబోధనే ధ్యేయంగా నడిపేవారు. తెలంగాణాలో వాటిని 'కానిగి' బడులనేవారు. కానీ రానురాను విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. మారుతున్న కాల, మాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వపరంగా విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. విధానాలు, ఆలోచనలెన్నో ఉన్నాయి. అమలుకు నోచుకోవడం లేదు. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరోక పక్క పిల్లల చదువులకై తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే వారి జీవిత లక్ష్యంగా మారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సిందే. పిల్లల చదువుల కోసం పల్లెల నుంచి కడుపు చేతపట్టుకొని పట్టణాలకు, నగరాలకు వలసవచ్చి చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చేకొద్దిపాటి జీతంతో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీల్లో చదివితేనే తాము కోరుకున్న కాలేజీల్లో కావాల్సిన కోర్సుల్లో సీటు దొరుకుతుందనే ప్రచారం పెరిగిపోయింది. మరొక పక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నత విద్యను అభ్యసించినపిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో జీవనోపాధిలభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖాన్ని పొందాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ముచేసుకోవడంలో కొన్నికార్పొరేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఎన్నివేలమంది తమకాలేజీలో చదివితే ఎందరికి ర్యాంకులు వచ్చాయో చెప్పరు. కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకులగూర్చి పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నారు. తమ కాలేజీలో చదివినవారికే ర్యాంకులు, సీట్లు వస్తాయని భ్రమలు కల్పిస్తున్నారు. ఇక పిల్లలపై పడుతున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఆటపాటల్లేవు, మరో ధ్యాస, వ్యాపకానికి అవకాశం లేకుండా చదివే లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడి పెంచి చదివిస్తున్నారు. వారుపడుతున్న మానసిక ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడితోపాటు అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, తమలో తాము నలిగి నలిగి విపరీతమైన టెన్షన్‌కు గురైఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాను ఎందుకు ఆత్మహత్యకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలు రాసి తనువు చాలిస్తున్నారు. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాను చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణలకు గురైఅటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పిఒప్పించ లేక, ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక, మానసిక ఒత్తిడినితట్టుకోలేక తనువుచాలిస్తున్నారు. అయితే కొందరు అధ్యాపకులకు కొన్నిసందర్భాల్లో అర్థమైనా యాజమాన్యాలవ్యాపారకాంక్ష వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపట్టి ర్యాంకులు సంపాదించిన వారిలో కొందరికి ఐఐటి లాంటి సంస్థలో చేరినా, అక్కడ బోధనాపద్ధతులు, విధానంలో ఇమడలేకపోతున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానాల రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాలి. విద్యార్థిలోకాన్ని ఈ బలవంతపు చావులనుంచి బయటపడేసేందుకు ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులను దేశం కోల్పోతుంది. ఏకోణంలో చూసినా చదువులపేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు. ●

# సమగ్ర భావాల చిత్రమే ఫొటోగ్రఫీ

అందమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, విషాద సన్నివేశాలు, వెలకట్టలేని దృశ్యాలను పదికాలాలపాటు పదిలంగా మనకళ్లముందు ఉంచేది ఫొటో. జీవితంలో అత్యంత సంతోషకరమైన క్షణాలను, గత స్మృతులను నెమరవేసుకోవడం ఫొటోలతోనేసాధ్యం. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పొచ్చు. మనసు దోచే దృశ్యాలు. ఆలోచింపచేసే రూపాలు, వెరసి ఫొటోగ్రఫీ. అంతటి శక్తివంతమైనది ఫొటోగ్రఫీ. ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఎన్నో భావాలను ఒక చిత్రంతో తెలిపే గొప్పదనం ఫొటోగ్రఫీకి ఉంది. ఆధునిక కాలంలో మానవజీవితంతో ఫొటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. ఫొటోగ్రఫీకి శతాబ్దాల చరిత్ర ఉంది. రసాయనాలతో రూపొందించిన ప్లేటుపై కాంతిచర్యతో ఓ రూపాన్ని బంధించడాన్ని ఫొటోగ్రఫీ అంటారు. రెండు గ్రీకు పదాల కలయికే ఫొటోగ్రఫీ. ఫొటో అంటే చిత్రం. గ్రఫీ అంటే గీయడం అని అర్థం. ఫొటోగ్రఫీ అంటే కాంతితో చిత్రాన్ని గీయడం. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు తెలుపులతో ప్రారంభమైన ఛాయాచిత్రం కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది. డిజిటల్ సాంకేతిక విప్లవం ఫలితంగా ఇప్పుడది సెల్‌ఫోన్‌లో ఒదిగిన కెమెరాలు, పాకెట్ కెమెరాల రూపాల్లో సామాన్యుడి చేతిలో ఇమిడి ఉంది. ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జే.ఎం. దాగ్యూరే 1837లో ఫొటోగ్రఫీ ప్రాసెస్‌ను కొనుగొన్నారు.

**కామిడి సతీష్‌రెడ్డి**


అంతకుముందు 1826లో ఫ్రాన్స్‌కు చెందిన జోసెఫ్ నైసిఫోరా నీప్సీ ఫొటోగ్రఫీ చరిత్రలో తొలిసారిగా ఛాయాచిత్రాన్ని తయారు చేశారు. ఇంటి వెనుక పెరట్లో ఎనిమిది గంటలపాటు ఛాయాచిత్రాన్ని సిల్వర్ అణువులు ఉన్న ప్లేట్‌పై బంధించారు. కానీ దానిని ఎక్కువ రోజులు నిల్వ చేయలేకపోయారు. 1839జనవరి 9 ఆగస్టు 19న ఫ్రాన్స్‌ప్రభుత్వం ఫొటోగ్రఫీపై పేటెంట్ హక్కులను కొనుగోలు చేసి దానిని ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే యేటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుతున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ 1991 నుంచి దేశంలో ప్రతియేటా ఆగస్టు 19న ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరపడం ప్రారంభించింది. మనదేశంలో 1857 వరకు కూడా ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. కేవలం బ్రిటిష్‌రాజు, జమిందారులు, సిపాయిలు మాత్రమేదీన్ని ఉపయోగించేవారు. 1877 నుంచి ఫొటోగ్రఫీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. దేశంలో మొట్టమొదటిసారిగా లాలా దీనదయాళ్ ఫొటోగ్రఫీకి శ్రీకారం చుట్టారు. ఫొటోగ్రఫీకి ప్రాణమైన కెమెరాలు మొదట్లో చాలా పెద్ద సైజులో డబ్బా అంత ఉండేవి. ఆ పరికరాల ధర తక్కువే అయినా మానవ కృషి నైపుణ్యంపైనే ఫొటోగ్రఫీ ఆధారపడి ఉండేది. మొదట్లో ఎయిమ్ అండ్ షూట్ కెమెరాలు వాడుకలో ఉండేవి. ఇవి ఆకారంలో పెద్దగా ఉన్నా కొద్దిదూరంలోని వస్తువులనే కెమెరాలలో బంధింగలిగేవి. తర్వాత ఫీల్డ్ కెమెరాలు వచ్చాయి. ఇవే నల్లగుడ్డతో ముసుగు వేసుకొని ఫొటోతీసే కెమెరాలు. ఆ తర్వాత టిఎల్ఆర్ (ట్విన్‌లెన్స్ రిఫ్లెక్టర్) కెమెరాలు వచ్చాయి. మెడలో కెమెరా వేసుకొని కిందికిచూస్తూ ఫొటోలు తీసేవారు. ఎస్ఎల్ఆర్ (సింగిల్ లెన్స్ రిఫ్లెక్టర్) కెమెరాలు వచ్చిన తర్వాత 35 ఫొటోలు తీసే సామర్థ్యం వచ్చింది. ఇందులో లెన్స్ మార్చుకునే సదుపాయమూ వచ్చింది. ఆ తర్వాత డిజిటల్ కెమెరాల రాకతో ఫొటోగ్రఫీకి నిర్వచనమే మారిపోయింది. చిన్న సైజు మెమొరీ కార్డుతో వందలాది ఫొటోలు తీసే సామర్థ్యం, స్పష్టమైన రంగుల్లో అద్భుతమైన ఫొటోలు తీసే నైపుణ్యం అందరికీ అందుబాటులోకి వచ్చింది. కేవలం ఫొటోగ్రఫీనే వృత్తిగా ఎంచుకునేవారు కొందరైతే మరికొందరు సృజనాత్మకతను చాటుకునేందుకు ఫొటోగ్రఫీపై మక్కువ చూపిస్తున్నారు. హైదరాబాద్‌లో ఫొటోగ్రఫీ సంబంధిత రంగాల్లో విస్తృతమైన అవకాశాలున్నాయి. రోజుకో కొత్తదనాన్ని ఆస్వాదించే నగరంలో ఫ్యాషన్ రంగంలో ఎక్కువ అవకాశాలున్నాయి. నగరంలోని జెఎన్‌టియూలో బ్యాచ్‌లర్ ఆఫ్‌ఫైన్ ఆర్ట్స్, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వెంకటేశ్వర ఫైనార్ట్స్ కళాశాల, లకోటియా ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఫొటోగ్రఫీలో శిక్షణనిస్తున్నారు. వీటిలోనే కాకుండా పలు ప్రైవేట్ శిక్షణ కేంద్రాల్లో కూడా ఫొటోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నారు. ఆర్థికంగా వెనుకపడ్డ ఫొటోగ్రాఫర్‌లను గుర్తించి వారికిలోను సౌకర్యంకల్పించాలి. 51 సంవత్సరాలు దాటిన వారికి నెలనెల పింఛన్ ఇవ్వాలి. ●

# పెరుగుతున్న ఆర్థిక అసమానతలకు కారకులెవరు?

అతి పురాతన ప్రజాస్వామ్య దేశంగానే కాక అత్యంత సంపన్న దేశంగా ఆర్థికంగా, వాణిజ్యపరంగా, సాంకేతికంగా, సైనికంగా వివిధ రూపాల్లో అగ్రరాజ్యం అమెరికా ఎన్నెన్నో ఇతర దేశాలకు ఒక ఆదర్శంగా, అమెరికా అనుసరించే మార్గం చిరకాలంగా భాసిల్లుతుంది. అన్ని ప్రజాస్వామ్యదేశాల్లో మాదిరిగానే ఇక్కడ కూడా ఆర్థికం రాజకీయం కలగలిసి పోయింది. పర్యవసానంగా అక్కడ ఆర్థిక అసమానతలు అనూహ్యంగా పెరిగిపోయాయి. వీటికి ప్రోద్బలం అక్కడి స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ, స్వేచ్ఛ వాణిజ్యం, ఫ్రీ మార్కెట్ లాంటివి కారణాలుగా నిపుణులు పరిగణిస్తూ ఉంటారు. వీటి వెనుక అసలు కారణాలు ఇప్పుడు బహిర్గతం అవుతున్నాయి. కఠిక వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. అక్కడ జరిగిన, జరుగుతున్న ఆడిట్‌పై ఆడిట్ నివేదిక రూపంలో, తనిఖీలలో అత్యున్నత ప్రమాణాలు అమెరికాతోపాటు ఎక్కడైనా పెట్టుబడుల మార్కెట్లు, పెట్టుబడిదారులకు ఎల్లప్పుడూ అత్యవసరం. తప్పనిసరి. ఈ దృష్టితోనే ఇదే విషయంలో అప్పటిఅమెరికా అధ్యక్షులు జార్జ్ డబ్ల్యూబుష్ ఆడిట్‌పై పర్యవేక్షణ నియామక బోర్డుపై సంతకం చేసే సందర్భంగా స్వేచ్ఛ మార్కెట్ ప్రాథమిక సూత్రాల అయిన కొనుగోళ్లు, అమ్మకాలు, పొదుపు, పెట్టుబడి, లాంటి వాటిలో స్పష్టమైన నిబంధనలు, పూర్తి నిజాయితీతో కూడిన విశ్వసనీయత అవసరం. అసలైన సవాళ్లు, నిజమైన సవాళ్లు వీటి వాస్తవిక నిజాయితీ సమాచారంపై ఆధారపడి ఉంటుంది అని ఇచ్చిన సందేశం వీటి ప్రాధాన్యతను ప్రస్ఫుటం చేస్తుంది. ఇది వీటి అవశ్యకతను తెలుపుతుంది. ఈ ఆడిట్‌పై ఆడిట్ చేసే పర్యవేక్షక బోర్డు రిపోర్టులు గమనిస్తే అమెరికాలో వరుసగా రెండవ సంవత్సరం కూడా అక్కడి సంస్థలు, కంపెనీలు ఇచ్చే రిపోర్టుల్లో నాణ్యత పడిపోవడం గమనార్హం. ఇది ఎంతో అసమర్థనీయం. ఈ బోర్డు గత నెల 24న రిలీజ్ చేసిన అంతిమ రిపోర్టు ప్రకారం వారి తనిఖీ 2022కు సంబంధించిన రిపోర్టులోదాదాపు నలభై శాతానికి మించిన లోపాలతో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆ

**బి.లలితానంద ప్రసాద్**

లోపాలలో వారు కనుగొన్నది, వాటిని అంతకు ముందు ఆడిట్ చేసిన వారు వ్యక్తపరిచిన అభిప్రాయాలకు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ బోర్డు రిపోర్టు తెలిపేది ఏమంటే రిపోర్ట్‌లపై అమెరికాలో ప్రామాణికతపై సంతకాలు చేసేవారు సంబంధిత ఫైనాన్షియల్ స్టేట్మెంట్‌పై తనిఖీ చేయాల్సినంతగా చేయడం లేదని రుజువు అవుతుంది. ఏ విధంగా పరిగణించినా ఇది చాలా తీవ్ర



సమస్య. ఈ తనిఖీ బోర్డు సంబంధిత ఆడిట్ సంస్థలపై తగు చర్యలను ఎన్ఫోర్స్మెంట్ విభాగాలకు అప్పగించుటకు ఏమాత్రం సంశయించలేదు. గత సంవత్సరం 2022లో ఈవిధంగా చర్యలు గైకొని అపరాధ రుసుము విధించినవి అంతకుముందు 2021లో కన్నా రెట్టింపు ఉన్నట్లు బోర్డు పేర్కొంది. ఆడిట్ క్వాలిటీ పెరగాలంటే ఆడిటర్లు తమ బాధ్యతల నిర్వహణలో పారదర్శకత కీలకం. అది శక్తివంతమైనదిగా గుర్తించాలి. పాటించాలి. వీటిలో పారదర్శకత కొరకు చేసే ప్రయత్నాలలో భాగంగా ఈ బోర్డు తమ రిపోర్టుల్లో అదనపు సమాచారం పొందుపరుస్తుంది. గతంలో ఎన్నడూలేనంతగా వాటిలో ఆడిటర్లు స్వతంత్ర నియంత్రణతో సహా, గత నెల జులై మధ్యలో వారి వెబ్‌సైట్లలో ఇందుకొరకు అదనపు పరికరాలు ఏర్పరిచారు. తద్వారా ఆడిట్ సంస్థల దేశవ్యాప్త వైఫల్యాలను పరస్పరం పోల్చుకోవడానికి, స్వీయ మెరుగుదలకు. వీటి ద్వారా కంపెనీ డైరెక్టర్లు, ఆడిట్ కమిటీలు వీటిని ఉపయోగించుకోవడం ద్వారా ఆడిట్ సంస్థల తనిఖీ ఫలితాల్లో మరింత బాధ్యతాయుతంగావించడానికి, పెట్టుబడిదారుల తరఫున మరింత క్లిష్టమైన ప్రశ్నలు సంధించడానికి కాను. అంతిమంగా ఈ వైఫల్యంపై బాధ్యత అంతా ఆడిటర్లదే. కాబట్టి వారే దీన్ని సరిదిద్దాలి. తాము ఆడిట్ చేసే సంస్థల జవాబుదారీ తనం కూడా ఈ విషయంలో వారికి అదనపు ప్రోత్సాహాన్ని ఇస్తుంది అనేది కాదనలేని వాస్తవం. ఈ ప్రతి సంవత్సరం పెరిగే ఆడిట్ రిపోర్టుల్లో నాణ్యత లోపాలకు కారణాలు అనేకం. అవి సంస్థ, సంస్థకు తేడాలు ఉంటాయి. అందువలన వీటన్నింటిని సరిదిద్దాలి. అంటే ఒకమూస ప్రమాణాలు చాలవు. దీనికి సంబంధించిన కారణాలను బట్టి అందుకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టాలి. కొందరి అభిప్రాయం వీటికి కొవిడ్-19 కారణమంటున్నారు. అప్పటి రాజీనామాలు, టాలెంట్ కొరతతో తీవ్ర పోటీకి దారితీసిందంటున్నారు. మూడు సంవత్సరాల అనంతరం కూడా ఇంకా ఈ సాకులు చెల్లవు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి సంస్థలన్నీ సరికొత్త వ్యూహాలు రూపొందించుకోవాలి. అలాగే కొవిడ్-19 వివరణతో 40 శాతం లోపాల్ని ఏమాత్రం కప్పిపుచ్చలేదు. ఈ బోర్డు తనిఖీ చేసిన అనేకసంస్థలు సంవత్సరాల తరబడి ఈ లోపాలకు పాల్పడుతున్నాయి. పెట్టుబడిదారులు సహజంగా ఆడిట్ రిపోర్ట్‌లను విశ్వసిస్తారు. క్యాపిటల్ మార్కెట్లో పెట్టుబడులకు వారి ఫైనాన్షియల్ రిపోర్టింగ్‌లతో సరిచూసుకుంటారు. ఆ విశ్వాసాన్ని సదా నిలుపుకోవడానికి, పెంచుకోవడానికి ఆడిటర్లు బాధ్యతగా, నిజాయితీతో, పూర్తి విశ్వసనీయ రిపోర్టులు మాత్రమే ఇవ్వాలి. లేకుంటే ఆయా సంస్థలపై పెట్టుబడి, పెట్టుబడిదారుల భవిష్యత్తు తలకిందులవుతాయి. అమెరికా లాంటి అగ్రదేశంలోనే సాంకేతికంగా, చట్టపరంగా, ప్రభుత్వజోక్యం ఏమాత్రం లేకుండా ఎంతో పటిష్టంగా ఉందనుకునే చోటే ఈఆడిట్ల బాగోతం ఇంత లక్షణంగా ఉంటే ఇక మనలాంటి వర్ధమాన దేశాల పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. ●

19-08Pg5exHMNWJQEBPR:Layout 1 1/1/02 6:59 AM Page 1



# మణిపూర్‌లో సురక్షిత ప్రాంతాలకు పోలీసులు, ఉద్యోగుల బదిలీ!

**ఇంఫాల్, ఆగస్టు 18:** మణిపూర్‌లో వివిధ జాతుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది. దాదాపు 2వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు బదిలీ చేసింది. వీరిలో పోలీసులు కూడా ఉండడం విశేషం. ఇటీవల ఆ రాష్ట్ర



ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అందచేసిన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. దాదాపు నాలుగు నెలల నుంచి మణిపూర్‌లో జాతుల మధ్య తీవ్రమైన హింస చెలరేగిన విషయం విదితమే. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాల్లో పనిచేసే సిబ్బంది మధ్య కూడా తీవ్రమైన అంతరాలు తలెత్తాయి. ఇటీవల రాష్ట్రానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు ప్రధాని మోడీకి లేఖ రాశారు. పర్వత ప్రాంతాల్లోని ఐదు జిల్లాల వరకు ప్రత్యేకంగా ఓ చీఫ్ సెక్రటరీ, డిజిపిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ లేఖ రాసిన వారిలో బిజెపి ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. వారు కోరిన ఐదు జిల్లాల్లో చురాచాంద్‌పుర్, కాంగ్‌పోక్పి, చందేల్, తాంగౌపాల్, ఫర్జాల్‌కు కలిపి ఈ అధికారులను నియమించాలని వారు కోరుతున్నారు. ఈ ప్రాంతాల్లో కుకీ-జో ఆదివాసులు అధికంగా నివసిస్తుంటారు. ఇంఫాల్ లోయ తమకు ఏమాత్రం సురక్షితం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరులో కీలకమైన హైకోర్టు, సచివాలయం, పోలీసు ప్రధాన కార్యాలయం ఇంఫాల్‌లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమకు ప్రత్యేక కార్యాలయాలు అవసరమని కుకీ-జో ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. అప్పుడు తమ వర్గాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలను ఎదుర్కోవడం తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ నెలారంభంలో మణిపూర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు స్టేటస్ రిపోర్టును అందించింది. ఐఎఎస్ అధికారులు, డ్రైవర్లు, ప్యూన్లు, సెక్యూరిటీ గార్డులు, స్కూల్ టీచర్లను వారు సురక్షితంగా భావించే ప్రాంతాలకు బదిలీ చేసినట్లు పేర్కొంది.

# మధ్యప్రదేశ్‌లో బిజెపి 18 యేళ్ల పాలనంతా కుంభకోణాలమయం




## కాంగ్రెస్ 'అభియోగపత్రం' విడుదల

**భోపాల్, ఆగస్టు 18:** మధ్యప్రదేశ్‌లో గత 18 యేళ్లలో బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలను క్రోడీకరించి ఓ 'అభియోగపత్రం'ను కాంగ్రెస్ పార్టీ శుక్రవారం విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ శాఖ చీఫ్ కమల్‌నాథ్ ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గూగుల్‌లో 'స్కామ్' అని వెతికితే ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చిత్రం తెర పైకి వస్తుందని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో గత 18 యేళ్ల కాలంలో అవినీతి కుంభకోణాల్లో శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం ప్రపంచ రికార్డు నెలకొల్పిందని కమల్‌నాథ్ అన్నారు. బిజెపి స్కామ్‌ల చిట్టా చాంతాడంతా ఉందని, అందులో ప్రధానమైన కుంభకోణాల గురించి పేర్కొంటూ అభియోగాల చిట్టాలో పేర్కొన్నామని ఆయన అన్నారు. 50 శాతం కమీషన్ రాజ్‌ను ఏకంగా కుంభకోణాల రాష్ట్రంగా బిజెపి ప్రభుత్వం మార్చేసిందని మధప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ కమల్‌నాథ్ దుయ్యబట్టారు. 2018 నుంచి 2020లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ కుంభకోణాలపై ఎందుకు దర్యాప్తు చేయించలేదని విలేఖరులు ప్రశ్నించగా తాను 2018 మోడల్‌ను కాదని, తానిప్పుడు 2023 మోడల్‌నని కమల్‌నాథ్ అన్నారు. తమ ప్రభుత్వం కేవలం 15 నెలల కాలమే అధికారంలో ఉందని, అందులో రెండున్నర నెలలు 2019 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నమూనా ప్రవర్తనా నియమావళితోనే సరిపోయిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎంతసేపు మధ్యప్రదేశ్‌కు పెట్టుబడులు వచ్చేలా ఎలా తీర్చిదిద్దాలనే యోచనలోనే ఉన్నామో తప్ప అవినీతి, కుంభకోణాలపై దర్యాప్తుపై దృష్టి కేంద్రీకరించలేకపోయామని కమల్‌నాథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అభియోగపత్రంలో 254 కుంభకోణాల జాబితాను ఇచ్చామని, అందులో ప్రధానంగా 2,000 కోట్ల వ్యాపమ్ స్కామ్, అక్రమ మైనింగ్ (50,000 కోట్లు), ఇ-టెండర్ కుంభకోణం (3,000) కోటు,, ఆర్టీఒ స్కామ్ (25,000 కోట్లు), మద్యం కుంభకోణం (86,000 కోట్లు), మహాకాళ్ లోక్ (100 కోట్లు), విద్యుత్ స్కామ్ (94,000 కోట్లు) వీటి ప్రస్తావన ఉందన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మీడియా సమావేశంపై మధ్యప్రదేశ్ బిజెపి అధ్యక్షుడు విష్ణుదత్ శర్మ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కమల్‌నాథ్‌ను కరప్షన్‌నాథ్‌గా అభివర్ణించారు. కమల్‌నాథ్ 2023 మోడల్ కాదని, ఆయన 1984 మోడల్ అని అన్నారు. అప్పటి కాలంలో కాంగ్రెస్ హయాంలో సిక్కు వ్యతిరేక విధ్వంసం, చాలా అంశాలకు ఆయన మోడల్ అని విష్ణుదత్ శర్మ విరుచుకు పడ్డారు. ఇదిలా ఉండగా ఈ యేడాది ఆఖరులో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉందని, ఈ నేపథ్యంలోనే తమ పార్టీ గురువారం అభ్యర్థుల జాబితాను విడుదల చేసిందని అన్నారు.

# రాణా పిటిషన్ కొట్టివేత.. భారత్‌కు అప్పగించేందుకు లైన్ క్లియర్?



**వాషింగ్టన్, ఆగస్టు 18:** 26/11 ముంబైపై దాడుల కేసులో కీలక నిందితుడైన తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించడంపై కాస్త ముందడుగు పడింది. తనను భారత్‌కు అప్పగించాలన్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ రాణా వేసిన ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్‌ను అమెరికా కోర్టు కొట్టేసింది. అయితే కోర్టు నిర్ణయాన్ని రాణా సవాల్ చేసేందుకు ఇంకా అవకాశాలు మిగిలే ఉన్నాయి. తహవూర్ రాణాను అప్పగించాలని భారత్ చేసిన అభ్యర్థనకు అనుకూలంగా ఇటీవల కాలిఫోర్నియా జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. భారత్-అమెరికా మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందానికి అనుగుణంగా కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. అయితే ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ రాణా ఇదే కోర్టులో ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఇది రెండు రకాలుగా అమెరికా-భారత్ నేరస్థుల అప్పగింత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని రాణా తరపు అటార్నీ సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికాలో ఈ కేసుకు సంబంధించి అపరాధిగా తేలినా లేదా నిరపరాధిగా నిరూపించినా, అమెరికా-భారత్ ఒప్పందం ప్రకారం సదరు వ్యక్తిని అప్పగించడం కుదరదని రాణా తరపు అటార్నీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాణాను ఇల్లినాయిస్ కోర్టు నిర్దోషిగా పేర్కొంది.

అయితే రాణా వాదనలను తోసిపుచ్చిన కాలిఫోర్నియా జిల్లా కోర్టు, అతడి పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో రాణాను భారత్‌కు అప్పగించేలా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఆదేశాలు జారీచేసేందుకు మార్గం సుగమమైంది. అయితే అప్పగింత ఆదేశాలను సవాల్ చేసేందుకు రాణాకు ఇంకా అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రైటాఫ్ పిటిషన్ కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ రాణా నైన్త్ సర్క్యూట్ కోర్టులో అప్పీల్ చేశాడు. ఈ అప్పీల్‌పై విచారణ పూర్తయ్యేదాకా తన అప్పగింతపై స్టే విధించాలని కోరాడు. దీనిపై న్యాయస్థానం త్వరలోనే విచారణ జరపనుంది. 2008 నవంబరు 26న ముంబైలో ఉగ్రమూకలు జరిపిన భీకర దాడిలో దాదాపు 166 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ కేసులో రాణా కీలక నిందితుడిగా ఉన్నాడు. పాకిస్థాన్ మూలాలున్న రాణా, ఆ దాడులకు ఆర్థికసాయం చేశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.

# తాజా కరోనా కేసులు 50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,96,476కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,111మంది కోలుకోగా 1441 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,924కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.

### విద్యార్థుల వరుస ఆత్మహత్యల ఎఫెక్ట్

# కోటాలో కొత్త రకం ఫ్యాన్లు!

**కోటా, ఆగస్టు 18:** వివిధ పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్‌లోని 'కోటా' విద్యార్థుల వరుసప ఆత్మహత్యలు కలవ రపెడుతున్నాయి. దీంతో అప్రమత్తమైన స్థానిక యంత్రాంగం ఆత్మ హత్యల నివారణకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగం గానే కోటాలోని



అన్ని హాస్టళ్లు, పెయింగ్ గెస్ట్ (పిజి) వసతుల్లో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్లను ఏర్పాటుచేయాలని జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశించారు. ఐఐటి, జెఇఇ, నీట్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు కోటాకు వచ్చి శిక్షణ పొందుతారు. ఈ యేడాది దాదాపు 2.5 లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. అయితే గత కొద్ది రోజులుగా ఇక్కడ తరచూ విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ యేడాది ఇప్పటికే 20 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. గత ఎనిమిదేళ్లతో పోలిస్తే ఈ యేడాది కోటాలో ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే కోటా జిల్లా యంత్రాంగం గతవారం సమావేశం నిర్వహించింది. విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. మృతి చెందిన విద్యార్థుల్లో ఎక్కువ మంది ఫ్యాన్‌కు ఉరేసుకునే మరణించినట్లు గుర్తించిన అధికారులు, హాస్టళ్లు, పిజి గదుల్లో తక్షణమే వాటిని తొలగించాలని నిర్ణయించింది. వాటి స్థానంలో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. లోడ్‌ను గుర్తించిన క్షణంలోనే అన్‌కాయిన్ అయ్యేలా ఈ ఫ్యాన్లను తయారుచేశారు. అంటే లోడ్ గుర్తించగా ఫ్యాన్ సీలింగ్ నుంచి విడిపోయి కిందకు వేలాడుతుంది. ప్రస్తుతం కోటాలోని హాస్టళ్లలో ఈ ఫ్యాన్లను శరవేగంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇక దీంతో పాటు కోచింగ్ సంస్థలు కచ్చితంగా విద్యార్థులకు వీక్లీ ఆఫ్‌లు ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. అంతేకాకుండా ఒక తరగతి గదిలో 80 మంది మాత్రమే విద్యార్థులు ఉండాలని స్పష్టం చేశారు.

# బీహార్‌లో హిందీ పత్రిక జర్నలిస్టు కాల్చివేత

**పాట్నా, ఆగస్టు 18:** ఒక హిందీ దినపత్రిక పాత్రికేయుడు విమల్‌కుమార్‌యాదవ్‌ను నలుగురు గుర్తుతెలీనిసాయుధ నేరగాళ్లు కాల్పులుజరిపి హత్యచేసారు. అరారియా జిల్లాలో జర్నలిస్టు తన ఇంట్లో ఉండగానే తాపీగా నడుచుకుంటూ వచ్చిన నలుగురు నిందితులు సమీపంనుంచి గుళ్లవర్షం కురిపించడంతో అక్కడికక్కడే చనిపోయారు. బుల్లెట్లు ఛాతిలోకి దూసుకుపోయినట్లు వైద్యులు వెల్లడించారు.



ఉదయం ఐదున్నరగంటలకు అరారియా జిల్లాలోని రాణిగంజ్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ప్రేమ్‌నగర్‌లో ఉంటున్న విమల్‌కుమార్ ఇంటికి ఇద్దరు నిందితులు మోటార్‌బైక్‌పై వచ్చారు. ఒక బుల్లెట్ ఆయన కుడివైపు ఛాతిలో దిగిపోవడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు ధృవీకరించారు. హత్యచేసిన తర్వాత కూడా నిందితులు తాపీగా వచ్చిన మోటారుబైక్‌పైనే వెళ్లిపోయారు. నిందితులను గుర్తించేందుకు పోలీస్ జాగిలాలను రప్పించామని, గాలింపు బృందాలు రంగంలోకి దిగాయని నిందితులను సత్వరమే పట్టుకుంటామని అరారియా ఎస్పీ అశోక్‌కుమార్‌సింగ్ తెలిపారు. హతుడు జర్నలిస్టు విమల్‌కుమార్ తన తమ్ముడు గబ్బుయాదవ్ హత్యకేసులో కీలక సాక్షిగా ఉన్నాడు. 2019లో ఆయనసోదరుడి హత్యజరిగింది. హత్యకేసును ముందుకు తీసుకెళితే తీవ్రపరిణామాలుంటాయని ముందునుంచీ దుండగులు హెచ్చరిస్తున్నట్లు తేలింది. ఈకేసు విచారణ ఈనెల 19వ తేదీన ఉండటంతో హతుడు కోర్టుకు హాజరుకాకుండానే ఆగంతకులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. కేసును ఈకోణంనుంచి కూడా దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. 24గంటల్లోనే కేసును ఛేదిస్తామని ఆఆయన అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయనడానికి తాజా సంఘటన ఉదాహరణ. 2016లో జర్నలిస్టు రాజ్‌దేవ్‌రంజన్‌ను దుండగులు సివాన్‌లో కాల్చిఇ చంపారు. ఈకేసును సిబిఐకి అప్పగించారు. అప్పటినుంచి కనీసం ఐదుగురు జర్నలిస్టులు రాష్ట్రంలో వివిధ కారణాలపై కాల్పులకు గురయ్యారు. తాజా సంఘటన రోహతాస్ జిల్లాలో ధర్మేంద్రకుమార్‌సింగ్‌ను స్టోన్‌క్రషింగ్ మాఫియా హత్యచేసింది. అంతకుముందు మరో జర్నలిస్టు మిథిలేష్ పాండేను కూడా గయా జిల్లాలో హత్యచేసారు.

# అణుబాంబులు వాడటానికి మేమూ రెడీ!

**కీవ్, ఆగస్టు 18:** మా దేశంపై విదేశీ దాడులు జరిగితే మాత్రం రష్యా నుంచి తీసుకొన్న అణ్వాయుధాలను ప్రయోగించడానికి ఏమాత్రం వెనుకాడమని బెలారస్ హెచ్చరికలు జారీచేసింది. ఈ మేరకు ఆ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో తెలిపారు. నాటో దళాల మోహరింపులతో సరిహద్దులు ఉద్రిక్తంగా మారిన సమయంలో ఆయన ప్రభుత్వ రంగ వార్తా సంస్థ బెల్టా వద్ద ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. తాజాగా బెల్టాతో లుకషెంకో మాట్లాడుతూ ఉక్రెయిన్ సేనలు హద్దులు దాటనంత వరకూ తమ దేశం ఈ యుద్ధంలో భాగస్వామి కాదని పేర్కొన్నారు. కానీ తమ మిత్రదేశమైన రష్యాకు మాత్రం



సాయం చేయడం కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. ఒకవేళ నాటో దేశమైన పోలాండ్, లిథువేనియా, లాత్వియా వంటి దేశాలు కవ్విస్తే మాత్రం బెలారస్ తన వద్ద ఉన్న అణ్వాయుధాలతో సహా సర్వశక్తులతో స్పందిస్తుందన్నారు. అంతేకాకుండా తాము భయపడి దాక్కోవడం, ఎదురుచూడడం వంటివి చేయమని చెప్పారు.'మేము ఎవరినో బెదిరించడానికి ఇక్కడికి అణ్వాయుధాలు తీసుకురాలేదు. కానీ అవి ప్రత్యర్థులను బాగా భయపెడుతాయన్నది నిజం. ఇవి చిన్న అణ్వాయుధాలే పెద్దవి కాదు. అందుకే మాపై దాడి మొదలుపెట్టిన తక్షణమే వాటిని వాడతాం' అని పేర్కొన్నారు. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో బెలారస్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. ఈ దేశాన్ని మాస్కో ఓ లాంఛ్‌ప్యాడ్‌గా వాడుకొంటోంది. గతేడాది రష్యా దళాలతో కలిసి బెలారస్ సేనలు యుద్ధ విన్యాసాలుచేశాయి. అప్పుడే ఇవి కూడా ఉక్రెయిన్‌పై దాడిలో భాగస్వాములవుతాయని అందరూ భావించారు. ఈ యేడాది జూన్‌లో రష్యా నుంచి కొన్ని అణ్వాయుధాలను రక్షణ కోంస బెలారస్‌కు తరలించారు. ఈ విషయాన్ని వ్లాదిమిర్ పుతిన్ స్వయంగా ప్రకటించారు. దీనిలో సందేహించాల్సిన అవసరమే లేదని ఆయన వ్యాఖ్యానిచారు. ఇప్పటి వరకు రష్యా నుంచి ఎన్ని అణ్వాయుధాలు సరహద్దులు దాటి బెలారస్‌కు చేరాయన్న విషయంపై ఎటువంటి సమచారం లేదు. మరోవైపు పశ్చిమ దేశాలు కూడా బెలారస్ వద్ద అణ్వాయుధాలున్న విషయాన్ని ధ్రువీకరించడం లేదు. దీనికి తోడు అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అంచనా ప్రకారం ఒక వేళ బెలారస్‌లో అణ్వాయుధాలున్నా వాటిపై లుకషెంకో నియంత్రణ ఉండదు. పూర్తిగా రష్యా ఆధీనంలోనే ఉంటాయి.



# వివేక్ నమ్మకమైన అభ్యర్థి: మస్క్ ప్రశంసలు

**వాషింగ్టన్, ఆగస్టు 18:** అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ రామస్వామిని టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ప్రశంసించారు. ఆయన నమ్మకమైన అభ్యర్థి అంటూ కొనియాడారు. ఓ మీడియా సంస్థకు వివేక్ ఇచ్చిన ఇంటర్వ్యూను షేర్ చేస్తూ, ఈ మాట అన్నారు. వివేక్ భారత సంతతి వ్యక్తి. రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీ పడుతున్నారు. ఇటీవల వివేక్ తనపై విమర్శలు చేసినప్పటికీ, ఆయనను మస్క్ పొగడడం విశేషం. ఇటీవల మస్క్ చైనాలో పర్యటించారు. ఈ పర్యటనను వివేక్ తీవ్రంగా వ్యతిరేకించారు.' మస్క్ చైనా విదేశాంగ మంత్రితో భేటీ సందర్భంగా రెండు దేశాల మధ్య దూరం పెరగడాన్ని వ్యతిరేకించడంతో పాటు రెండు దేశాలను కవలలుగా పేర్కొనడం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ఈ విషయాన్ని చైనాలోని టెస్లా వైస్ ప్రెసిడెంట్ అక్కడి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. కానీ అమెరికాలో కాదు అని వివేక్ రామస్వామి వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. బీజింగ్ అజెండాకు అనుకూలంగా అమెరికా వ్యాపారవేత్త ప్రచారం చేస్తున్నారని, ఇది చైనాకు అనుకూలిస్తుందన్నారు. అమెరికాకు కావాల్సింది చైనా జేబుల్లో ఉండే నేతలు కాదని, బైడెన్‌తోనూ ఇదే తరహా సమయ్య అని వివేక్ విమర్శలు గుప్పించారు. ప్రముఖ వ్యాపారవేత్త అయిన వివేక్ రామస్వామి ఒహాయోలో ఆగస్టు 9, 1985లో జన్మించారు. ఆయన వయస్సు 37 సంవత్సరాలు.

# పాక్ ప్రధానికి సలహాదారుగా యాసిన్‌మాలిక్ సతీమణి

**ఇస్లామాబాద్, ఆగస్టు 18:** పాకిస్థాన్‌లో ఇటీవల ఏర్పాటైన ఆపద్ధర్మ ప్రభుత్వంలో ఓ టెర్రరిస్టు భార్యకు ప్రాధాన్యం లభించింది. ఆమెను ఏకంగా ఆపద్ధర్మ ప్రధానికి సలహాదారుగా పాక్ కేబినెట్ ఎంపిక చేసింది. జూనియర్ మినిస్టర్ హోదాను కట్టబెట్టింది. దీంతో ఈ టెర్రరిస్టు భార్య పాక్‌లో మానవ హక్కులు, మహిళా సాధికారత తదితర అంశాల్లో ప్రధానికి సలహాలు ఇవ్వనున్నారు. కశ్మీర్ వేర్పాటువాది యాసిన్ మాలిక్ భార్య ముషాల్ హుస్సేన్ ముల్లిక్‌ను ఈ పదవి వరించింది. కాగా, టెర్రర్ ఫండింగ్ కేసులో యాసిన్ మాలిక్ ఢిల్లీలోని తీహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. మాలిక్‌కు కోర్టు జీవి ఖైదు విధించగా ఎన్ఐఎ మాత్రం మరణశిక్ష విధించాలని వాదిస్తోంది. ఈ కేసులో ఈ నెల 9న వీడియో లింక్ ద్వారా యాసిన్ మాలిక్ కోర్టు విచారణకు హాజరయ్యాడు. టెర్రరిస్టు యాసిన్ మాలిక్‌తో ముషాల్‌హుస్సేన్‌వివాహం 2009లో జరిగింది. పాకిస్థాన్‌లో ప్రస్తుతం అన్వర్ ఉల్



హక్ కాకర్ నేతృత్వంలో ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతోంది. ప్రెసిడెంట్ ఆరిఫ్ అల్వీ ఇటీవల పార్లమెంట్‌ను రద్దు చేసి ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదని పాకిస్థాన్ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. డీలిమిటేషన్ ప్రాసెస్ కొనసాగుతుండటంతో ఎన్నికల నిర్వహణ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని ఎలక్షన్ కమిషన్ అధికారులు భావిస్తున్నారు.



# భారతీయ విద్యార్థులకు షాక్ - ఎయిర్‌పోర్టు నుంచే వెనక్కు పంపించేసిన అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 18:** పై చదువుల కోసం అమెరికాకు వెళ్లిన కొందరు భారతీయ విద్యార్థులకు అక్కడి ప్రభుత్వం ఊహించని షాకిచ్చింది. మొత్తం 21 మందిని ఎయిర్‌పోర్టు నుంచే రిటర్న్ ఫ్లైట్లలో వెనక్కు పంపిచేసింది. వీరిలో అధికశాతం తెలుగు రాష్ట్రాల వారేనని తెలిసింది. అట్లాంటా, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో ఎయిర్‌పోర్టులకు చేరుకున్న కొంత సేపటికి విద్యార్థులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో కొందరిపై అనుమానం రావడంతో వారి పత్రాలను లోతుగా పరిశీలించారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు, ఫోన్లు, మెయిళ్లు, కన్సల్టెన్సీలు, వారు ప్రవేశాలు పొందిన వర్సిటీల్లో ఫీజులకు సంబంధించిన వివరాలన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చివరకు కొందరి వద్ద ఉన్న పత్రాల్లోని వివరాలు సక్రమంగా లేకపోవడంతో వారిని వెనక్కు పంపించేశారు. ఇలా తిరస్కరణకు గురైన వారు మళ్లీ అమెరికా వీసాకు దరఖాస్తు చేసుకునేందుకు అయిదేళ్ల దాకా అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు.

# మణిపూర్‌లో మళ్లీ రెచ్చిపోయిన అల్లరిమూకలు.. ముగ్గురి మృతి

**ఇంఫాల్, ఆగస్టు 18:** తెగల మధ్య వైరం కారణంగా గత 100 రోజులుగా హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో మరోసారి అల్లరి మూకలు రెచ్చిపోయాయి. ఉఖ్రుల్ జిల్లాలో శుక్రవారం ఉదయం సాయుధులైన దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఉఖ్రుల్ జిల్లా పోలీసు అధికారి ఎన్.వాషుమ్ వెల్లడించిన వివరాల ప్రకారం, జిల్లా కేంద్రానికి 47 కిలోమీటర్ల దూరంలో కుకీ తెగవారు నివసించే తోవాయి కుకీ అనే గ్రామంపైకి ఉదయం 4.30 గంటల ప్రాంతంలో కొండపై నుంచి సాయుధ మూకలు విచక్షణా రహితంగా కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు గ్రామస్థులు మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కాల్పులు జరిపిన వారి కోసం రాష్ట్ర పోలీసులు, భారత సైన్యం సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు కుకీ-జో తెగల నివాసిత ప్రాంతాలకు స్వయంప్రతిపత్తిని ప్రకటించాలని గిరిజన మహిళల వేదిక కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో చెలరేగిన హింస కారణంగా సుమారు 160 మంది ప్రాణాలు కోల్పోగా, మూడు వేల మంది వరకు గాయపడ్డారు. ఆందోళనలను కట్టడి చేసి, శాంతి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం సుమారు 40వేల కేంద్ర బలగాలను మోహరించింది.

# గాల్లో ఉండగా ఇంజిన్ ఫెయిల్ - మంటలతో విమానం ల్యాండింగ్



**డల్లాస్, ఆగస్టు 18:** విమానం గగనతలంలో ఉండగా అత్యవసర పరిస్థితి ఎదురైంది. ఆకస్మికంగా ఇంజిన్‌లో మంటలు చెలరేగడంతో విమానాన్ని టేకఫ్ చేసిన వెంటనే ల్యాండ్ చేయాల్సి వచ్చింది. దాంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారాయి. సౌత్ వెస్ట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం టెక్సాస్‌లోని విలియం పి హాబీ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. అది మెక్సికోలోని కాంకస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరింది. కానీ టేకాఫ్ అయిన వెంటనే ఒక ఇంజిన్ నిప్పులు చిమ్మింది. దాంతో వెనకవైపు మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది 30 నిమిషాల వ్యవధిలో టేకాఫ్ అయిన చోటే విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు.' మాకు ఏదో పేలిన శబ్దం వినిపించింది. ఆ తర్వాత ఇంధనం వాసన వచ్చింది' అని ప్రయాణికుడు ఒకరు వెల్లడించారు. మెకానికల్ సమస్య రావడంతో ఈ పరిస్థితి తలెత్తిందని విమానయాన సంస్థ తెలిపింది. ప్రయాణికులందరినీ వేరే విమానంలో గమ్యస్థానాలకు పంపించామని తెలిపింది.

# డబ్బుకుకోసం రాఫెల్ ఫోటోలు ఐఎస్ఐకి పంపిన యుపి యువకుడు

ఇస్లామాబాద్, ఆగస్టు 18: పాకిస్థాన్లఓ ఉన్న బంధువులను కలిసేందుకు వెళ్లిన ఉత్తరప్రదేశ్ యువకుడిని ఐఎస్ఐ ఏజెంట్లు ట్రాప్ చేశారు. ఊహించనంత డబ్బు ఇస్తామని ఆశపెట్టడంతో వాళ్ల అడిగిన పని చేయడానికి సిద్ధమయ్యాడు. భారత్‌కు తిరిగి వచ్చాక దేశంలోని భద్రతా ఏర్పాట్లు, రాఫెల్ యుద్ధ విమానం సహా కీలకమైన ఏర్పాట్లకు సంబంధించి వాట్సాప్ ద్వారా ఐఎస్ఐ టెర్రరిస్టులకు చేరవేశాడు. దేశంలో దాడులు చేయడం ద్వారా అశాంతిని సృష్టించాలని కుట్ర పన్నాడు. అయితే సదరు యువకుడి గురించి పక్కా సమాచారం అందడంతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది వెల్లడించిన వివరాల ప్రకారం, మీరట్‌కు చెందిన కలీమ్ అహ్మద్ డబ్బు కోసం ఐఎస్ఐ ఏజెంట్లతో చేతులు కలిపాడు. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లి వచ్చాక మారు పేరు, తప్పుడు చిరునామాతో సిమ్‌కార్డు తీసుకున్నాడు. ఆ సిమ్ ద్వారా మన దేశంలోని వివిధ ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లుకు సంబంధించిన ఫోటోలను పాకిస్థాన్‌లోని ఐఎస్ఐ ఏజెంట్లకు పంపించాడు. యువతను రెచ్చగొట్టి జిహాదీలుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. అదేవిధంగా పలు చోట్ల పేలుళ్లకు పాల్పడి దేశంలో అశాంతిని సృష్టించేందుకు ఐఎస్ఐ ఏజెంట్లతో కలిసి పనిచేస్తున్నాడు. రాఫెల్‌యుద్ధ విమానానికి సంబంధించిన ఫోటోలను కూడా ఐఎస్ఐ ఏజెంట్లకు పంపించాడని ఎస్టీఎఫ్ అధికారులు తెలిపారు. కలీమ్ వ్యవహారంపై ఓ ఇన్ఫార్మర్ ద్వారా సమాచారం అందిందని, వెంటనే దాడులు చూసి కలీమ్‌ను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. కలీమ్ ఇంట్లో సోదాలు జరపగా, మారుపేరుతో తీసుకున్న సిమ్ కార్డు, అందులో పాకిస్థాన్ నంబర్లు, ఆయుధాలతో పాటు పలు కీలక ఆధారాలు దొరికాయని వివరించారు.

# లాలూకు షాక్.. బెయిల్‌పై సుప్రీంకు సిబిఐ



**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కిడ్నీ సంబంధిత సమస్య నుంచి కోలుకుంటున్న ఆర్జేడీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ షాకిచ్చింది. దాణా కుంభకోణం కేసుల్లో ఆయనకు మంజూరైన బెయిల్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. సిబిఐ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆగస్టు 25న విచారించనుంది. దాణా కుంభకోణానికి సంబంధించిన పలు కేసుల్లో జైలు శిక్షపడిన లాలూ ప్రస్తుతం బెయిల్‌పై బయటే ఉన్న విషయం విదితమే. అనారోగ్య కారణాల రీత్యా జార్ఖండ్ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. జైలు నుంచి విడుదలైన లాలూ గతేడాది డిసెంబరులో సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆయన కుమార్తె రోహిణి తండ్రికి కిడ్నీ దానం చేశారు. ఆ ఆపరేషన్ తర్వాత లాలూ కోలుకున్నారు. ఇటీవల విపక్షాల ఉమ్మడి కూటమి సమావేశానికి కూడా ఆయన హాజరయ్యారు. ఈ క్రమంలోనే ఆయన బెయిల్‌ను సవాల్ చేస్తూ సిబిఐ సుప్రీం కోర్టును ఆశ్రయించడం ప్రాధాన్యత సంతరించుకుంది. బీహార్‌లో 1996లో దాణా కుంభకోణం వెలుగు చూసిన విషయం విదితమే. మొత్తం రూ.950 కోట్లకు సంబంధించిన ఈ వ్యవహారంలో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న లాలూ ప్రసాద్ యాదవ్, దుమ్కా, దేవ్‌గఢ్, ఛాయ్‌బాసా కోశాగారాల నుంచి అక్రమంగా నగదు ఉపసంహరించారనే ఆరోపణలు వచ్చాయి. 1991 నుంచి 1996 వరకు పలు దఫాల్లో విత్‌డ్రా చేసినట్లు ఆరోపణలు రావడంతో ఆయనపై మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ ఐదు కేసుల్లోనూ ఆయన దోషఇగా తేలారు. తొలి నాలుగు కేసుల్లో మొత్తంగా 14యేళ్ల జైలు శిక్ష పడగా, నకిలీ బిల్లులు చూపించి డోరండా ట్రెజరీ నుంచి రూ.139.50 కోట్లు కొల్లగొట్టారన్న చివరి కేసులో సిఐఐ ప్రత్యేక న్యాయస్థానం ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ కేసుల్లో మూడేళ్లకు పైగా జైలు శిక్ష అనుభవించిన లాలూ, అనారోగ్య కారణాలతో బెయిల్‌పై విడుదలయ్యారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Short Tender Notice No:27/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 17-08-2023

01. Number of works : 2 Nos - Double Packing System & 1 No (Reverse Tendering)
02. Value of Works (ECV) : Rs.169.55 Lakhs + Rs. 137.36 Lakhs


Tender Notice

| | | Double Packing System | Reverse Tendering System |
|---|---|---|---|
| 01 | Downloading Starting Date | 17-08-2023 @ 05.30 PM | 17-08-2023 @ 05.30 PM |
| 02 | Downloading End Date | 21-08-2023 @ 02.30 PM | 21-08-2023 @ 02.30 PM |
| 03 | Last date of Submission of bid | 21-08-2023 @ 03.00 PM | 21-08-2023 @ 03.00 PM |
| 04 | Date of Opening Tenders (PQ) | 21-08-2023 @ 03.30 PM | 21-08-2023 @ 03.30 PM |
| 05 | Date of Opening Tenders | 22-08-2023 @ 03.00 PM | 22-08-2023 @ 03.00 PM |
| 06 | Date of evaluation tenders (TQ) | | 23-08-2023 @ 03.00 PM |

E-Tender Website : https://tender.apeprocurement.gov.in/
E-Mail ID for Clarifications / Communication : eeakp2015@gmail.com
Note : Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Tel No: 9966333342.
For Commissioner, GVMC

19-08Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:53 AM Page 1





చంద్రయాన్-3 తీసిన జాబిల్లి చిత్రాలు

## చంద్రయాన్-3 ద్వారా ఇస్రోకు అందుతున్న జాబిల్లి చిత్రాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 18 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రయోగించిన చంద్రయాన్-3 తన పనితీరును ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలకు ఫొటోల రూపంలో అందజేస్తోంది. ఇప్పటికే ఒకసారి చంద్రునిపై ఉన్న బిల్వ దృశ్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు పంపించిన చంద్రయాన్-3, ఈ నెల 15న భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజు మరిన్ని ఛాయా చిత్రాలు తీసి భూకేంద్రాలకు పంపించింది. శుక్రవారం ఈ దృశ్యాలను వీడియో రూపంలో ఇస్రో శాస్త్రవేత్తలు తమ అధికార ట్విట్టర్ ద్వారా సగర్వంగా ప్రకటించారు. ల్యాండర్ విడిపోకముందు ఈ ఫొటోలను చంద్రయాన్-3 తీసింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో జాబిల్లి చిత్రాలు వైరల్‌గా మారాయి. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపైకి చేరి జాబిల్లిపై శోధన చేయకముందే తన క్షేమంతమైన కెమెరాల ద్వారా పనితీరు మొదలుపెట్టింది. ల్యాండర్, రోవర్లు చేసే పరిశోధన అలా ఉంచితే ప్రొపల్షన్ మాడ్యూల్ సైతం కొన్ని నెలల పాటు చంద్రుని చుట్టూ చంద్ర కక్ష్యలోని పరిభ్రమిస్తూ మరిన్ని ఛాయాచిత్రాలను ఇస్రో కేంద్రాలకు అందించనుంది.

# రక్తహీనత నియంత్రణకు చర్యలు

≫య్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చేపట్టమన్నారు. సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టమన్నారు. మాతా శిశు మరణాలను నియంత్రించడంలో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజ ఉందన్నారు. ఇది సుస్థిరాభివృద్ధి సూచికలో కీలకంశంగా గుర్తింపు పొందిందన్నారు. రాష్ట్రంలో 99.66 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లో జరుగుతున్నాయన్నారు. ప్రతి వంద శాతం జరిగేలా మాదిరి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆస్పత్రుల నుంచి బాలింతలను తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఇళ్లకు చేరుస్తున్నామన్నారు. ఇప్పటికే వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి అందుబాటులో ఉండేవిధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు. మూడు నెలలకోసారి బి-12 విటమిన్ మాత్రలనువాడటం ద్వారా రక్తహీనతను తగ్గించవచ్చునన్నారు. ఈ విధానాన్ని మొదట ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన జిల్లాల్లో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

# వైఎస్సార్సీకి యార్లగడ్డ గుడ్‌బై

≫వై.కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన యార్లగడ్డ వెంకట్రావ్ స్వల్పఓట్ల తేడాతో టిడిపి అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ చేతిలో పరాజయం పాలయ్యారు. అనంతరం వంశీ టిడిపిని వీడి వై.కాంగ్రెస్‌లో చేరటంతో వీరి మధ్య ఆదిపత్యపోరు ఏర్పడింది. దీంతో అధిష్టానం యార్లగడ్డకు కెడిసిసి ఛైర్మన్ గా నియమించింది. అనంతరం ఆయన పదవీకాలం పూర్తికాగా అప్పటి నుండి యార్లగడ్డ ఖాళీగా ఉంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినప్పటికీ యార్లగడ్డను అధిష్టానం పట్టించుకోలేదు. వంశీతో కలిసి పనిచేసే ఎమ్మెల్సీ ఇస్తామని అధిష్టానం చెప్పినా తాను ససేమిరా అనటంతో తనను వై.కాంగ్రెస్ అధిష్టానం పట్టించుకోవటంలేదని కార్యకర్తల సదస్సులో యార్లగడ్డ పేర్కొన్నారు. దీంతో వారం రోజుల క్రితం గన్నవరంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి గన్నవరంలో వై.సి.పి కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ అధిష్టానంపై ధ్వజమెత్తారు. ఇదే వేదికపై రానున్న ఎన్నికల్లో గన్నవరం టిక్కెట్ తనకు కేటాయించాలని సిఎంకు విన్నవించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఇష్టం లేని వారు వెళ్ళి పోవచ్చు అనేరీతిలో వెంకట్రావ్‌నుద్దేశించి వ్యాఖ్యానించటంతో యార్లగడ్డ శుక్రవారం అనూయులతో సమావేశం నిర్వహించి వై.కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో నాయకులు కోటగిరి వరప్రసాద్, కొల్లా ఆనంద్, తుల్లిమిల్లి జాన్సీ, బడుగు జాన్సీ, పడమట రంగారావు, కాట్రు విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యాటక పటంలో ఏపి ప్రత్యేకం

≫అందుబాటులో ఉండాలన్నారు. ఇప్పటికే మనం అనుకున్నట్లు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్న చోట సెవెన్ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్లు అభివృద్ధి చెందాలన్నారు. విజయవాడ, విశాఖ నగరాలను మరింత సుందరవంతంగా తీర్చిదిద్దాల్సి వుందన్నారు. ఎక్కడికక్కడ ఆ ప్రాంతంలో పర్యాటక రంగాభివృద్ధికి అవకాశాలున్నాయో తదనుగుణంగా కార్యాచరణను రూపొందించాలన్నారు. విజయవాడ భవానీ ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపాయాలు. అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు. మనం అనుకున్నట్లుగా రాజస్థాన్‌కు పోటీనిచ్చేదిశలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు అనుగుణంగా పొరుగు రాష్ట్రాల్లోని పర్యాటకాలను, విదేశాల్లోని అంశాలపై అధ్యయనం అవసరమన్నారు. మనకున్న అన్ని చారిత్రాత్మక ప్రాంతాలను ఖచ్చితంగా పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు. అందులో భాగంగా ఆ ప్రాంత చరిత్ర, ఇతర ప్రాధాన్యతలను తెలిపే రీతిలో ప్రదర్శనశాలలు ఆడియో, వీడియోల ద్వారా ప్రదర్శించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మనం అనేక కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామన్నారు. కంట్రోలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామన్నారు. విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సి వుందన్నారు. మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను మరింత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. శ్రీకాకుళం అక్కడ ఆకర్షణీయంకాలతో పాటు పరిశుభ్రత, స్వచ్ఛత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక పాలసీని అమలులోకి తీసుకుని వచ్చింది. నది, సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్యలంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది. టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ, అంతర్జాతీయ అతిథే య్య సంస్థలను ఆహ్వానిస్తోంది. ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకుపైగా పెట్టుబడులకు ముందుకు వచ్చాయని సీఎం జగన్ తెలిపారు. లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజ సిద్ధ ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో ఒబరాయ్ వంటి హోటల్, రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. విశాఖలో జరిగిన జీఐసీలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఎంవోయిలను చేసుకున్నాయి. తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.1700కోట్లుపైగా పెట్టుబడులను కేటాయించింది. ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలని సీఎం జగన్ వివరించారు. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మనం ఇంకా మెరుగైన రీతిలో వ్యవహరించాలంటూ సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విశాఖ నగరాన్ని పర్యాటకులను ఆకర్షించే దిశలో తీర్చిదిద్దాలన్నది సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను సంస్కరిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 20కిపైగా ట్రాఫిక్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేసారన్నారు. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా సదుపాయాలు సహా భద్రత కల్పించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 20లోకేషన్లు గుర్తించి అక్కడ కియోస్కలను స్థాపించామన్నారు. బీచ్‌లున్న చోట బీచ్‌పోలీసింగ్‌ను తీర్చిదిద్దేందుకు వీలుగా ఏర్పాటు చేసిన వ్యవస్థకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విశాఖపట్టణం. విజయవాడ తదితర నగరాల్లో ఏర్పాటు చేసిన పోలీసు బూత్‌లను, ద్విచక్రవాహనాలు. పెట్రోలింగ్ వాహనాలను సీఎం జగన్ ఇదే సందర్భంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో ఆయా జిల్లాల్లో ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్లు, జిల్లా కలెక్టర్లు. ఎస్పీలతో సీఎం సమీక్షను నిర్వహించారు. సీఎం జగన్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇతర రాష్ట్రాల దృష్టిని ఆకర్షిస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో మరో మంచి సంస్కరణగా తెస్తున్న మంచి కార్యక్రమంగా పర్యాటక పోలీసు వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు. 20లోకేషనుల్లో ఈ కియోస్కలన్ని పోలీసు స్టేషన్ అనుసంధానమై ఉంటాయన్నారు. ప్రతి కియోస్క్‌లోను దాదాపు ఆరుగురు సిబ్బంది రెండు షిఫ్ట్‌ల్లో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ తెలిపారు. దాదాపు ఆరుగురు సిబ్బంది ప్రతి రెండు షిఫ్ట్‌లలో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం జగన్ వివరించారు. కియోస్కలను ఎస్ఐ, ఎఎస్ఐ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారన్నారు. పోలీసుశాఖలో చేస్తున్న వాటిలో పర్యాటక పోలీసు స్టేషన్ కుడా గొప్ప సంస్కరణగా నిలబడుతుందన్నారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. హోంమంత్రి తానేటి వనిత, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, ఉన్నతాధికారులు, పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు హయత్ హోటల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సీఎం జగన్‌తో శాసన మండలి నూతన సభ్యులు కర్రి పద్మశ్రీ, కుంభా రవిబాబు

## సీఎం జగన్‌ను కలిసిన శాసన మండలి కొత్త సభ్యులు

**విజయవాడ, ఆగస్టు 18, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాప్రతినిధులు పార్టీ ప్రయోజనాలకే అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సిన కీలక బాధ్యతను గుర్తుంచుకోవాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులుగా అందరికి మంచి చేస్తునే, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నూతనంగా గవర్నర్ కోటాల్లో శాసనమండలికి ఎన్నికైన కర్రి పద మ్మశ్రీ, డాక్టర్ కుంభారవిబాబులు సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కలుసుకున్నారు. తమపై నమ్మకంగా శాసనమండలి సభ్యులుగా ఎంపిక చేసినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ వారితో మాట్లాడుతూ పార్టీ పట్ల బాధ్యత ఉండటం మన ప్రజాప్రతినిధులు కీలకంశంగా గుర్తించాల న్నారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలు అర్హులైన లబ్దిదారులందరికి చేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ విషయంలో రాజకీయాలకతీతంగా ప్రజలందరికి సంక్షేమ సేవలు అందే విధంగా కృషి చేయాలన్నారు.

# రాజిరెడ్డి కన్నుమూత

≫పోస్టుచేయటంతో మావో అగ్రనేత రాజిరెడ్డి కన్నుమూసిన విషయం శుక్రవారం బాహ్య ప్రపంచానికి తెలిసింది. మావో యిస్టు అగ్రనేత స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని శాస్త్రుల్లపల్లె రాజిరెడ్డి ఇంటర్ పూర్తి చేసిన తరువాత 1982- 83లో పీపుల్స్ వార్ పార్టీలో చేరాడు అనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా ఆయన పీపుల్స్ వార్ నక్సల్స్ లో చేరి భూసామ్య వ్యవస్థపైన పోరా టం చేశారు. రాజిరెడ్డి క్రమక్రమంగా పీపుల్స్ వార్ నక్సల్స్ ఉద్యమంలో కీలకభూమిక పోషించటంతో పాటు అనేక అగ్రనాయకులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడు. 74 సంవత్సరాల వయసులో కూడా మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిస్తూ అనారోగ్యంబారిన పడటంతో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. కాగా రాజిరెడ్డిపైన దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలో పోలీసులు కేసులు నమోదు చేశారు. అదేవిధంగా రాజిరెడ్డిపై ప్రభుత్వం కోటిరూపాయల రివార్డు కూడ ప్రకటించింది. రాజిరెడ్డిమావోయిస్టు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా 2008లో కేరళలో పోలీసులు అరెస్టు చేశారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు హత్య కేసులో రాజిరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు అన ంతరం మరో కేసులో మెట్‌పల్లి కోర్టులో ఖమ్మం జిల్లా పోలీసులు మరో కేసులో పీటి వారెంట్‌పైన హాజరుపర్చారు. రాజిరెడ్డి మృతి మావోయిస్టులకు తీరనిలోటుగా చెప్పవచ్చురాజిరెడ్డి మృతేహం వద్ద మావోయిస్టులు నివాళులు ఆర్పిస్తున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. మావోయిస్టు అగ్రనేత మల్ల రాజిరెడ్డి సోదరుడు మల్ల భూంరెడ్డి ప్రస్తుతం శాస్త్రుల్లపల్లిలోని ఆయన స్వంత ఇంటిలోనే ఉంటున్నాడు. రాజిరెడ్డి కుమార్తె స్నేహలత హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిలో కొనసాగుతుంది. రాజిరెడ్డి మరణం మంథని ప్రాం తంలో విషాదంనింపింది. కాగా తన సోదరుని మృతదేహం తమకు అప్పగిస్తే స్వగ్రామంలో అం త్యక్రియలు చేసుకుంటామని దీనికిప్రభుత్వం సహకరించాలనిరాజిరెడ్డి సోదరుడు భూంరెడ్డి కోరుతున్నాడు.

## అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచం

≫ఇంతకాలం కాలక్షేపం చేయడం సిఎం జగన్ బుద్ధి, జ్ఞానం, లెక్కలేనితనాన్ని చాటుతోం దన్నారు. అధికారం ద్వారా ప్రజలకు సేవ చేయడానికని, వ్యవస్థలను నాశనం చేశాడని, అందరి జీవితాలు నష్టాలు పాలు చేశాడని దుమ్మెత్తి పోశారు. పరిపాలనంటే దోచుకోవడం కాదు సేవ చేయడం అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రెండో పంట ఇచ్చింది తమ తెలుగుదేశం పార్టీ హాయాంలోనని ఆ ఘనత ఎన్టీఆర్కి దక్కుతుందన్నారు. 200 పెన్షన్ 2వేలు మేమే చేశామని 3వేలు చేస్తామని హామీ ఇచ్చిన సీఎం ఎప్పటికీ చేస్తారోనని ప్రశ్నించారు. కొత్త కొత్త డ్రామాలు ఆడుతున్న ముఖ్యమంత్రి జగన్ తల్లిని కూర్చీలోంచి లాగేసి, చెల్లిని ఉపయోగించుకుని వదిలేసి, రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. మీ పిల్లల భవిష్యత్తు బాధ్యత తాను తీసుకుంటున్నానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సీట ్లను అమ్ముకున్న దురా ర్మగుడు జగన్ అని, ఎన్నో హామీలు ఇచ్చి లోక్‌సభలో కనీసం నోరు మెదపలేదని ఆరోపించారు. అడగందే అమ్మ అయినా పెట్టదని అందర్ని పిడుగుద్దులు గుద్దుతున్నాడని, తనపై కూడా మర్డర్ కేసులు పెట్టి ంచాడని చంద్రబాబు వాపోయారు. హత్యా రాజకీ యాలు తమకు చేతకాదని అన్నారు. కొబ్బరి పరిశ్రమను రైతులను ఆదుకుంటానని, వెంటిలేటర్ పైన ఉన్న ఆక్వా కల్చర్కు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. రైతే రాజును చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. వెనుకబడిన వర్గాలతో పాటు కాపులు, పేదలు అన్ని వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేస్తానని వారి జీవితాలను బాగు చేయాల్సిన బాధ్యత తనదని తన జీవిత ఆశయంగా ఆయన పేర్కొన్నారు. ప్రతీ ఇంట్లోనూ తెలుగుదేశం జెండా ఎగరాలని ప్రతీ యువత సైకిల్ ఎక్కాలని సైకో జగన్ పోవాలి అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ హారీష్ మధుర్, అసెంబ్లీల ఇంచార్జ్ అయితా బత్తుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.


## బ్రిక్స్ సదస్సులో కలవనున్న మోడీ, జిన్‌పింగ్!

≫ గతంగా పాల్గొనడం లేదని దక్షిణాఫ్రికా ఇటీవలే వెల్లడించింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంటు ఉండటం, దక్షిణాఫ్రికా వెళితే అరెస్టు తప్పదనే భయంతో పుతిన్ ఇందుకు దూరంగా ఉన్నారు. దీంతో రష్యా అధ్యక్షుడు మినహా బ్రిక్స్ సభ్యదేశాధినేతలు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్న ఈ కూటమి 2019 తర్వాత తొలిసారి ముఖాముఖిగా భేటీ అవుతోంది. సభ్యదేశాల్లో ఒకటైన రష్యా ఉక్రెయిన్‌పై ఏడాదిన్నరగా యుద్ధం చేయడం, దక్షిణాఫ్రికా ఆర్థిక పరిస్థితి దిగజారుతుండటం, భారత్, చైనాల మధ్య పలు అంశాల్లో ఘర్షణ వాతావరణం నెలకొన్న సమయంలో ఈ సభ్యదేశాలన్నీ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అజయ్ కల్లం పిటిషన్ స్వీకరణ

≫ వివేకా హత్య కేసులో వాంగ్మూలం తీసుకునేందుకు సిబిఐ తనకు సిఆర్‌పిసి 161 ప్రకారం సిబిఐ ఎలాంటి నోటీసు ఇవ్వ లేదని, కేవలం సెల్‌ఫోన్‌కు మెసేజ్ చేసి విచారణకు పిలిచారని, ఇదే సమయంలో తన స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయలేదని, తనను విచారించిన అధికారి వికాస్ సింగ్ కాగా సంతకం మాత్రం ముఖేష్ శర్మ పేరిట వుదని అజయ్ కల్లం తన పిటిషన్‌లో హైకోర్టుకు వివరించారు. సీనియర్ ఐపిఎస్ అధికారులయి వుండి, ఎక్కడా ని బంధనలను పాటించలేదని, తాను చెప్పిన విషయాలను యధాతథంగా రికార్డు చేయలేదని ఆయన తన పిటిషన్‌లో వెల్లడించారు. సిబిఐ హైకోర్టుకు సమర్పించిన ఛార్జిషీట్‌లో తన వాంగ్మూలం పేరిట వున్న వాటిని తొలగించాలని, తిరిగి కొత్త వాంగ్మూలం తీసుకోవాలని ఆయన కోరారు.

## ఎలుగుబంటిని బంధించిన అధికారులు



≫నిర్వర్తించడం జరు గుతుందని అన్నారు. ఎక్కడైన వన్యప్రాణుల సంచారం తమకు తెలిసిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వివరిం చారు. ఇందుకు అటవిమార్గం రహదారి గుండా ప్రయాణం చేసే వాహనదారులు అటవిశాఖకు కూడా సహకరించాలని వారు కోరారు. వన్య ప్రాణుల సంరక్షణకు అందరం కలసి పనిచేయాలని సూచించారు. ఈ వన్యప్రాణి సంరక్షణలో శ్రీశైలం ఎఫ్.ఎస్.ఓ మధన్‌కుమార్, ఎఫ్.బి.ఓ ఠాగూర్, ఎన్ఎస్‌టిఆర్ డాక్టర్ వెస్లి మరియు వైల్డ్‌లైఫ్‌రెస్క్యూటీం, రేంజ్ సిబ్బంది పాల్గొన్నారన్నారు.

## బిలియనీర్లలో మనోళ్లే అధికం

≫ ఒకరు, మధ్యప్రదేశ్‌లోని 11మంది ఎంపిల్లో ఇద్దరు తమ ఆస్తులను ప్రకటించారు. వారి ఆస్తులు 100 కోట్లకుపైబడి ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణ లోని ఏడుగురుఎంపిల ఆస్తులు సమిష్టిగాచూస్తే 5596కోట్లుగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని 11 మంది ఎంపిల ఆస్తులు 3823 కోట్లుగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని 30మంది ఎంపిల ఆస్తులు 1941 కోట్లుగా ఉన్నట్లు ఏడిఆర్ ఎలక్షన్‌వాచ్‌లు ప్రకటించాయి. మొత్తం 225 మంది సిట్టింగ్ రాజ్యసభ ఎంపిల్లో 75 మంది ఎంపిలు తమపై క్రిమినల్‌కేసులున్నట్లు తెలిపారు. వీరిలో 41 మందిపై తీవ్రస్థాయి క్రిమినల్ కేసులున్నాయి. ఇద్దరుసభ్యులపై ఐపిసి 302 సెక్షన్ కేసులు కూడా ఉన్నాయి. వీరిలో నలుగురు రాజ్యసభ ఎంపిలు మహిళలపై నేరాల కేసులున్నట్లు తెలిపారు. నలుగురు ఎంపిల్లో ఒక సిట్టింగ్ ఎంపి కాంగ్రెస్‌నుంచి కెసి వేణుగోపాల్ రాజస్థాన్‌నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనపై ఐపిసి సెక్షన్ 376 ఉన్నట్లు ప్రకటించారు. బిజెపినుంచి ఉన్న 85 మంది రాజ్యసభ ఎంపిల్లో 23 మంది, కాంగ్రెస్‌నుంచి 30 మంది ఎంపిల్లో 12 మంది, ఎఐటిసినుంచి ఉన్న 13 మందిలో నలుగురు, ఆర్జేడినుంచి ఉనన ఆరుగురు ఎంపిల్లో ఐదుగురు, సిపిఎం నుంచి ఉన్న ఐదుగురిలో నలుగురు, ఆప్‌నుంచి ఉన్న పదిమంది ఎంపిల్లో ముగ్గురు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌నుంచి ఉన్న తొమ్మిదిమందిలో ముగ్గురు, ఎన్సీపినుంచి ఉన్న ముఏగ్గురుఇలో ఇద్దరుపైనా తమపై క్రిమినల్‌కేసులున్నట్లు తమతమ ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచినట్లు ఏడిఆర్, ఎలక్షన్ వాచ్‌లు ప్రకటించాయి.

### వారం - వర్జ్యం

19-8-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
తదియ రా.07-06; ఉత్తర రా.11-56
శేష వర్జ్యం ఉ.07-16
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృషభం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. గురువులను సందర్శిస్తారు.

**మిథునం:** పనుల్లో ఆటంకాలుంటాయి. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆలోచనలు అస్థిరం.

**కన్య:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**తుల:** అకారణంగా ఆందోళన చెందుతారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. స్వల్ప ధన నష్టం.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించండి.

**మకరం:** ధన ప్రాప్తి. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** చోర భయం పొంచి వుంది కనుక జాగ్రత్తలు పాటించండి.

**మీనం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:18/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 375325
2nd Prize Rs.7000/- 41053
3rd Prize Rs.3500/-
01615 11424 11551 18755 20246
20539 56551 60676 65781 86153
4th Prize Rs.200/-
0437 0555 0858 1360 2065 2673 2876
2921 4580 7086
5th Prize Rs.100/-
0317 1190 2898 3407 3927 5831 6023
8363 8427 8972
6th Prize Rs.50/-
0103 2421 4093 5810 6702 8184 9100
0163 2472 4397 5958 6767 8303 9129
0273 2587 4413 5966 6781 8356 9150
0446 2725 4460 5989 7081 8385 9177
0609 2742 4631 6020 7276 8404 9349
0917 2780 4750 6116 7500 8497 9408
1178 2995 4752 6145 7515 8500 9489
1245 3068 4961 6166 7539 8698 9511
1702 3303 5059 6298 7582 8815 9729
1849 3312 5139 6328 7590 8946 9910
2204 3313 5247 6400 7624 8995
2238 3575 5503 6591 7783 9001
2271 3673 5718 6607 7826 9034
2322 3752 5793 6633 7983 9043
2414 4076 5801 6695 8167 9085

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 369949
2nd Prize Rs.7000/- 39915
3rd Prize Rs.3500/-
12807 29959 38980 43529 44412
65838 66838 71003 86535 91018
4th Prize Rs.200/-
1717 3032 5178 5728 5957 6128 6349
8193 8209 9032
5th Prize Rs.100/-
3614 4552 4784 4992 6942 8240 9211
9741 9822 9913
6th Prize Rs.50/-
0102 2201 3295 4691 5795 7861 8869
0452 2204 3311 4956 5823 7883 8870
0484 2233 3320 5055 5878 7903 8871
0528 2311 3403 5102 6146 8116 8881
0552 2312 3416 5140 6403 8157 9060
0608 2381 3444 5238 6526 8212 9397
0629 2600 3639 5302 6787 8274 9402
0920 2666 3672 5305 6802 8280 9444
1050 2799 3837 5406 6835 8310 9598
1412 2820 4104 5441 7278 8371 9932
1700 2837 4116 5583 7324 8620
1741 2981 4280 5615 7334 8687
1923 3028 4296 5763 7485 8831
2013 3243 4510 5772 7594 8835
2017 3284 4657 5784 7829 8837

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:18/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 582541
2nd Prize Rs.7000/- 02026
3rd Prize Rs.3500/-
01696 05347 08010 25244 52338
65190 67412 73642 87505 89329
4th Prize Rs.200/-
0404 1000 1281 2967 3995 4475 5541
6254 7262 9267
5th Prize Rs.100/-
0227 1517 2274 2396 2761 4477 5621
5887 7320 7541
6th Prize Rs.50/-
0031 1774 2920 3879 6123 7902 9199
0468 1825 2940 3891 6179 7905 9204
0845 1938 2965 4014 6243 7948 9228
0925 2027 2983 4130 6347 8048 9237
1038 2149 3006 4353 6348 8128 9671
1061 2154 3265 4606 6454 8163 9688
1208 2271 3496 4693 6624 8248 9699
1239 2331 3575 4713 6719 8253 9718
1244 2340 3624 5058 6825 8303 9873
1419 2367 3655 5316 6910 8334 9921
1511 2391 3674 5379 6954 8486
1555 2530 3692 5663 6987 8859
1584 2671 3693 5679 7133 8891
1606 2718 3701 5902 7415 8923
1766 2891 3815 5911 7653 9121

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 823286
2nd Prize Rs.7000/- 47270
3rd Prize Rs.3500/-
08226 09306 21028 25623 26805
37261 39120 58716 79352 86132
4th Prize Rs.200/-
0320 0808 0842 2543 4069 4740 6101
6545 8368 8420
5th Prize Rs.100/-
1490 2793 3533 3799 4390 5240 5651
6257 7231 7836
6th Prize Rs.50/-
0025 1966 3324 5156 6030 7064 8499
0237 2044 3454 5337 6161 7082 8517
0279 2171 3469 5366 6214 7182 8594
0586 2178 3474 5427 6251 7191 8728
0652 2406 3575 5435 6269 7360 9164
1023 2459 3834 5488 6281 7368 9258
1026 2522 3840 5492 6306 7487 9490
1077 2558 3955 5655 6338 7541 9674
1230 2590 4176 5745 6342 7840 9862
1318 2789 4605 5761 6401 7861 9898
1433 3016 4664 5796 6558 7909
1569 3024 4751 5810 6613 8040
1737 3030 4910 5822 6739 8055
1738 3080 5007 5977 6918 8260
1907 3100 5081 6018 7048 8454

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 393339
2nd Prize Rs.7000/- 79192
3rd Prize Rs.3500/-
02758 05585 13230 30560 37466
40891 53708 71959 74099 98660
4th Prize Rs.200/-
2248 2725 2786 4644 4774 5432 6422
7264 8764 9667
5th Prize Rs.100/-
0393 2061 2829 3078 3215 3858 3875
4433 6572 7754
6th Prize Rs.50/-
0251 1970 3932 5500 7068 7769 8769
0375 2194 4006 5603 7104 7872 8835
0479 2348 4015 5680 7115 7904 8992
0496 2402 4082 5749 7174 7914 9044
0537 2759 4275 5801 7197 7959 9089
0719 2762 4340 5903 7216 8037 9219
0767 2799 4490 6227 7257 8083 9292
0834 2853 4645 6240 7260 8142 9355
1134 2858 4675 6360 7299 8235 9587
1211 3138 4685 6443 7358 8250 9994
1299 3227 5091 6520 7559 8308
1352 3417 5148 6754 7563 8465
1426 3592 5197 6804 7661 8649
1544 3631 5232 6905 7675 8686
1669 3842 5255 7026 7765 8712

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 672973
2nd Prize Rs.7000/- 71639
3rd Prize Rs.3500/-
09170 18665 43277 44597 50394
61374 63122 67987 69892 82537
4th Prize Rs.200/-
2333 3693 4248 5457 5698 6987 7311
7862 8789 8909
5th Prize Rs.100/-
3255 4350 5541 5642 6053 6104 7518
8905 9054 9264
6th Prize Rs.50/-
0093 0993 2522 3904 5705 7286 8497
0194 1057 2595 3942 5926 7335 8872
0324 1309 2685 3949 5980 7338 8894
0510 1324 2716 4015 6196 7622 8993
0559 1344 2856 4021 6299 7674 9204
0570 1388 2924 4204 6334 7681 9226
0625 1464 2965 4326 6359 7750 9324
0683 1512 3458 4362 6484 7889 9394
0733 1553 3669 4579 6545 7950 9649
0769 1761 3731 4678 6570 8159 9738
0801 1811 3782 5094 6710 8226
0872 2109 3791 5153 6924 8261
0917 2362 3824 5234 7016 8399
0943 2454 3843 5558 7116 8402
0951 2497 3869 5580 7271 8421

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 612114
2nd Prize Rs.7000/- 39883
3rd Prize Rs.3500/-
22326 27287 42222 53920 57823
65347 88918 90243 91514 92829
4th Prize Rs.200/-
2163 3303 4161 5921 6802 7106 7253
7477 7895 8761
5th Prize Rs.100/-
0756 1001 1876 4911 5385 5692 5910
6607 8886 9140
6th Prize Rs.50/-
0134 1128 2616 4230 6206 7309 9169
0164 1211 2755 4288 6209 7335 9182
0197 1262 2775 4329 6333 7498 9193
0390 1339 2808 4355 6480 7683 9411
0463 1397 2823 4496 6526 7709 9439
0555 1433 2845 4656 6696 7773 9559
0561 1474 3057 4882 6703 7812 9564
0693 1482 3189 4980 6798 8013 9913
0707 1822 3485 5114 6963 8173 9927
0795 1850 3488 5392 6972 8316 9939
0816 2066 3586 5588 7020 8568
0878 2247 3628 5777 7082 8591
0971 2367 3806 5834 7193 8884
0999 2425 3813 5876 7240 8976
1074 2573 4021 6163 7259 9121

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 126403
2nd Prize Rs.7000/- 56352
3rd Prize Rs.3500/-
00588 04733 25117 27919 60640
60826 87332 92059 93741 93885
4th Prize Rs.200/-
0072 1012 1120 1174 1764 1794 3246
3738 4253 5176
5th Prize Rs.100/-
0364 1471 1781 3416 4017 6573 7776
7785 8428 9635
6th Prize Rs.50/-
0055 1704 3242 4596 5794 6727 8901
0370 1870 3659 4605 5945 6783 9443
0652 1886 3799 4719 5956 6800 9452
0787 1894 4012 4891 6054 6814 9523
1004 1941 4016 5002 6070 7011 9586
1161 2020 4233 5041 6193 7277 9603
1240 2293 4266 5277 6285 7378 9676
1303 2294 4269 5338 6355 7406 9729
1317 2303 4276 5400 6367 7504 9743
1333 2470 4293 5455 6410 7556 9785
1448 2571 4302 5485 6440 7637
1528 2681 4344 5539 6575 7857
1567 2727 4417 5554 6644 8186
1696 2739 4468 5657 6672 8468
1700 3008 4493 5718 6687 8474

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 768913
2nd Prize Rs.7000/- 55326
3rd Prize Rs.3500/-
02139 02567 10300 41107 42200
55740 59794 89200 92416 92577
4th Prize Rs.200/-
1097 3608 4185 4595 4915 5380 5917
6086 8069 8082
5th Prize Rs.100/-
0800 2226 2326 2755 2760 5393 5701
5924 6847 8680
6th Prize Rs.50/-
0019 1575 3613 5246 6636 7776 9424
0074 1857 3616 5264 6680 7879 9500
0119 1990 3697 5309 6691 7975 9501
0347 2000 3716 5517 6772 8006 9527
0486 2052 3827 5899 6794 8157 9584
0514 2295 3907 6053 6801 8236 9589
0528 2639 4051 6098 6975 8472 9680
0673 2737 4275 6157 7005 8616 9798
0716 2827 4439 6164 7011 8623 9891
0748 2904 4467 6202 7364 8631 9963
0788 2944 4520 6211 7376 8683
0844 2955 4790 6336 7455 8952
1012 2965 4825 6477 7498 9076
1490 3009 5032 6582 7586 9356
1529 3324 5095 6594 7695 9406

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 748707
2nd Prize Rs.7000/- 64823
3rd Prize Rs.3500/-
07055 09674 22039 40503 63500
65944 71807 74124 75229 94233
4th Prize Rs.200/-
0426 1756 1958 2652 3957 4487 7051
8366 9521 9934
5th Prize Rs.100/-
1539 2710 4587 5015 6243 6403 7291
8557 8774 9301
6th Prize Rs.50/-
0431 2184 3689 4966 6095 7577 9153
0548 2255 4005 5151 6141 7666 9184
0628 2268 4065 5265 6201 7696 9189
0753 2352 4080 5325 6441 7728 9267
0764 2385 4114 5331 6719 7874 9279
0791 2830 4579 5333 6816 7894 9464
0884 2884 4622 5417 6871 7935 9474
0977 3005 4678 5475 6961 8253 9608
1136 3155 4732 5692 6966 8547 9680
1549 3170 4753 5725 7040 8819 9857
1778 3174 4785 5733 7126 8861
1896 3280 4795 5749 7144 8914
1988 3420 4825 5900 7234 8984
2009 3474 4850 5969 7465 9043
2092 3625 4933 5977 7557 9077

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:18/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 638833
2nd Prize Rs.7000/- 62604
3rd Prize Rs.3500/-
16547 27536 38141 49214 51235
51909 62305 73624 84714 95337
4th Prize Rs.200/-
0036 0639 3263 3383 4771 5116 6701
7143 7739 9522
5th Prize Rs.100/-
0359 3834 4116 4182 5404 5746 6047
6123 7984 9953
6th Prize Rs.50/-
0037 1482 2705 4648 5869 7385 9143
0056 1484 2805 4728 5925 7803 9149
0115 1537 3037 4743 5928 7932 9172
0260 1548 3145 5020 6273 7936 9212
0364 1601 3602 5226 6337 7963 9268
0420 1838 3717 5273 6494 7964 9396
0477 1850 3805 5321 6528 8160 9647
0720 1852 3867 5348 6551 8209 9652
0840 1974 3903 5440 6606 8402 9859
0891 2004 4122 5474 6663 8416 9879
1013 2092 4361 5578 6742 8491
1185 2230 4419 5630 6841 8567
1252 2502 4449 5718 6989 8643
1287 2675 4567 5823 7136 8713
1379 2684 4588 5865 7238 8989

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 315900
2nd Prize Rs.7000/- 72999
3rd Prize Rs.3500/-
15266 26881 37419 48660 59399
61318 61833 72154 83452 94875
4th Prize Rs.200/-
1925 4134 4932 5714 5837 6000 6537
8441 8574 9890
5th Prize Rs.100/-
0085 2375 4906 6533 7769 8207 9255
9741 9876 9902
6th Prize Rs.50/-
0161 1659 3122 4215 6089 7408 8990
0370 1681 3171 4493 6263 7443 9083
0586 1950 3188 4581 6313 7523 9239
0615 1990 3209 4671 6340 7982 9300
0626 2150 3311 4711 6376 7986 9340
0684 2228 3397 4897 6622 8039 9405
0772 2239 3575 4921 6725 8100 9592
0868 2307 3604 4955 6855 8219 9607
0971 2424 3692 5048 6943 8325 9780
0986 2461 3731 5172 7048 8479 9784
1035 2518 3859 5255 7074 8591
1370 2532 3957 5590 7152 8641
1498 2561 4032 5600 7167 8823
1527 2569 4109 5748 7279 8913
1609 3032 4126 5797 7367 8948



# పట్టు వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి

-ఘనంగా ప్రారంభమైన శ్రావణమాస ఉత్సవాలు

-108 ప్రత్యేక ద్రవ్యాలతో అమ్మవారికి ప్రత్యేక క్షీరాభిషేకం

9లో

# ఏపీకి భారీ వర్షసూచన

**- 20 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ -మత్స్యకారులకు వేటకు వెళ్లోద్దంటూ హెచ్చరిక**

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఈ ఏడాది ఆగస్టు వచ్చినా ఎండలు తీవ్రత, ఉక్కపోత తగ్గలేదు, ఈ తరుణంలో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీంతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడంతో జనం ఊరట చెందుతున్నారు. అల్పపీడన ప్రాంతంలోనే ఒక ఉపరితల ఆవర్తనం కూడా తోడైంది. ఇది సముద్ర పట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో కోస్తా జిల్లాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో ఉత్తర కోస్తా దక్షిణ కోస్తాలో ఓమోస్తారు నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తాయి, ఉత్తర కోస్తాలో ఒకటి, రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల మిగతా 11లో


విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

26

వార్త

శనివారం, 19 ఆగస్టు 2023






# వైఎస్సార్‌సీపీకి విశేషంగా పెరిగిన ప్రజాదరణ

**- చంద్రబాబును దింపుడు కల్లం ఆశలు**
**: ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

నాలుగేళ్లగా జాతీయ మీడియా సంస్థలు పలు దఫాలుగా నిర్వహించిన సర్వేల్లో వైఎస్సార్సీపీకి 51శాతం మించి ప్రజాదరణ ఉందని స్పష్టం చేశాయని రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి తెలిపారు. పలు అంశాలపై సోషల్ మీడియాలో శుక్రవారం ఒక ప్రకటన చేశారు. ప్రజాదరణలో ప్రతిపక్ష పార్టీలన్నింటిని కలిపినా 40శాతం దాటలేదని చెప్పారు. పంచాయితీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు తేదేపాకు గుణపాఠం అని గుర్తు చేశారు. వచ్చే మిగతా 11లో

# కన్వీనర్ల విస్తృత క్షేత్రస్థాయి సేవలు



**పార్టీని మరింత బలోపేతం చేస్తాయి**
**: డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు**

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలంలోని తారువ గ్రామం వైఎస్సార్ ఆడిటోరియంలో మాడుగుల నియోజకవర్గం స్థాయి వైఎస్సార్సీపీ జేసియస్ నమోదు శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి చేశాం కాబట్టే ఇప్పుడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజల వద్దకు వెళ్తున్నామని వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్న వాలంటీర్లకు తోడగా కన్వీనర్లును నియమించిందని ఎన్నికల సమీపించే కొద్ది గృహ సారధులు మరింత బాధ్యతగా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసమే అనేక ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపథ్యంలో గృహ సారథులు కన్వీనరుల వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి సూచన చేశారు. పార్టీకి సేవలు అందించిన ప్రతి ఒక్కరికి పార్టీ మిగతా 11లో

# ఆరిలోవలో రోడ్ల విస్తరణపై నగర మేయర్, కమిషనర్ ఆరా



11లో



# జగన్ రాజకీయ నాయకుడు కాదు... ఆయన బిజినెస్ మేన్

**-నేరాలకు నిలయంగా మారిన ఆంధ్రప్రదేశ్ -విశాఖలో అదుపుతప్పుతున్న లా అండ్ ఆర్డర్ : జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్**

**-ప్రముఖ పాత్ర పోషిస్తున్న మీడియా**

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయ నాయకుడు కాదు....ఆయన ఒక వ్యాపారి అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆరోపించారు. శుక్రవారం నగరంలోని ఒక ప్రముఖ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ నేరాలకు నిలయంగా మారిందని ముఖ్యంగా విశాఖలో అవినీతి భూదందాలు జాస్తిగా పెరిగిపోయాయని వివరించారు. అదేవిధంగా తాడేపల్లిలో కూడా నేరాల తీవ్రత పెరిగిందన్నారు. ఉత్తరాంధ్రలో పెద్దఎత్తున భూదోపిడీ జరుగుతుందన్నారు. నేటి ప్రభుత్వం రియల్ ఎస్టేట్, మైనింగ్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. లెటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వుతున్నారని ఈ నేపథ్యంలో ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులకు వేల కోట్లు రూపాయలు అక్రమంగా మిగతా 11లో

# గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023




విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

కేంద్ర పోర్టులు నౌకాయానం జలరవాణా మంత్రిత్వ శాఖ ఫిక్కి సంయుక్తంగా గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023 థర్డ్ ఎడిషన్‌ను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది అక్టోబర్ 17, 18, 19న ఢిల్లీలో భారీఎత్తున సమ్మిట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ రీజనల్ భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడం ద్వారా భారత నౌకాయానం వాణిజ్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడమే ఈ సమ్మిట్ ముఖ్య ఉద్దేశ్యం గ్లోబల్ మారీటైం సమ్మిట్ 2023 భారత, అంతర్జాతీయ నౌకాయాన వ్యాపారులకు ఈ రంగంలో ఉన్న ఇబ్బందులు గురించి చర్చించడం నూతన అవకాశాలను ఆవిష్కరించడం అంతర్జాతీయ పెట్టుబడులను ఆకట్టుకోవడం వంటి అంశాలను చర్చించేందుకు ఒక ఫ్లోట్ ఫాంగా ఉపయోగపడుతుంది. అక్టోబర్‌లో జరిగే మిగతా 11లో

# విశాఖలో ఏపీఈ ఆర్సీ క్యాంప్ కార్యాలయం ప్రారంభం

**- ఉత్తరాంధ్ర ఉభయ గోదావరి జిల్లాల వినియోగదారులకు అందుబాటులో ఏపీఈఆర్సీ : ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి**






11లో

# డాక్‌యార్డ్ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

**గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**



11లో

# జనవాణిలో పవన్ కళ్యాణ్‌ను కలిసిన ముదపాక దళిత రైతులు



విశాఖపట్నం ఆగస్టు 18, ప్రభాతవార్త

జిల్లాలోని పెందుర్తి మండలం ముదపాక దళిత రైతులు తమ సమస్యలపై జనవాణిలో పవన్‌కళ్యాణ్‌ను దసపల్లా హోటల్లో శుక్రవారం సాయంత్రం కలిసి ప్రభుత్వ మిగతా 11లో

# రికవరీ షురూ..!

**- పలు కేసుల్లో చోరీ సొత్తు స్వాధీనం**
**- ఈస్ట్ క్రైమ్ సబ్ డివిజన్ పోలీసులకు ప్రశంసలు**



11లో

**12 వార్డు సభ్యుల స్థానాలకు ఉప ఎన్నికలో సత్తాదాటి**

# 12 స్థానాలు తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవం



11లో

# పశ్చిమ నియోజకవర్గం రైల్వే శాఖతో ముడిపడి వున్న సమస్యలపై జాయింట్ కలెక్టర్‌ను కలిసిన ఆడారి



విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

56,57,52,90,89,91, 92న వార్డులకు సంబంధించి రైల్వే శాఖతో ముడిపడి ఉన్న సమస్యలకు సంబంధించి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరావు 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీనులతో కలిసి జాయింట్ కలెక్టర్ మిగతా 11లో

# సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట

**- వచ్చే నెల నుంచి సిబ్బంది సంక్షేమ దివాస్ - సమస్యలుంటే నిర్భయంతరంగా తెలియజేయండి : పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ**



11లో



11లో

# ఏపీఎల్‌లో గోదావరి టైటాన్స్ విక్టరీ

**- రెండోసారి విజయం**
**- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన బ్యాట్స్మెన్ హేమంత్ రెడ్డి**

## భూసారంతో బాటు పంటల అభివృద్ధికి కషాయాలు పిచికారీ ఉపయోగం



### ఐసిఆర్పీ హేమలత

రాజవొమ్మంగి, ఆగష్టు 18, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలు సాగు చేయడం వలన భూసార పరిరక్షణ, పంట ఎదుగుదల, అధిక దిగుబడి కషాయాలు పిచికారీ ఉపయోగకరమని వంచంగి యూనిట్ ఏ.పి.సి.యన్.ఎఫ్. ఐసిఆర్పీ ముర్ల హేమలత అన్నారు. శుక్రవారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీ వంచంగి విఓ పరిధిలో మీనామృతం, ఘన జీవామృతాలను ఐసిఆర్పీ తయారుచేసి చూపి రైతులకు శిక్షణ ఇచ్చారు. 6కిలోలు చేప పేస్ట్, 6కిలోలు బెల్లం, 6లీటర్ల నీటిలో కలిపి తయారు చేసిన మీనామృతం మిశ్రమాన్ని ఐదు రోజులు పాటు నిల్వ ఉంచి పిచికారీ చేయాలన్నారు. వంచంగి యూనిట్ విఓ రైతు జర్తా లోవమ్మ పొలంలో ఈకార్యక్రమం జరిగింది. వరి, మినుము పంటలు ఎదుగుదల, అధిక దిగుబడికి మీనామృతం ఉపయోగకరమని హేమలత అన్నారు. వంచంగి యూనిట్ కొచ్చా వరలక్ష్మి పొలంలో ఘన జీవామృతం తయారీని హేమలతనచేసి రైతులకు చూపించి శిక్షణ ఇచ్చారు. 500 కిలోలు పొడిపెంట (పశువుల గెత్తం), 10 లీటర్ల లోపు ఆవుమూత్రం, రెండు కిలోలు శనగపిండి, రెండు కిలోల బెల్లం, గుప్పెడు పుట్టమట్టి కలిపిన ఈమిశ్రమాన్ని నాలుగు రోజులు పాటు నిల్వ ఉంచి పిచికారీ చేయాలన్నారు. ఘన జీవామృతం పిచికారీ వలన భూమి సారవంతంగా ఉండుట, పంట బలంగా ఎదిగి అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జర్తా లోవమ్మ, జర్తా వీరభద్రరావు, కొచ్చా వరలక్ష్మి, ఎన్.సత్యనారాయణ యం.జె,జి.వై.రెడ్డి (ఐసిఆర్పీ), కె.శిరోమణి (ఐబి) పాల్గొన్నారు.

## చోడవరం కోటవీధిలో నీళ్ల కోసం మహిళల అష్టకష్టాలు



చోడవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త

చోడవరం కోటవీధిలో నీళ్ల కోసం మహిళలు అష్టకష్టాలు పడుతున్నారు. మహిళలు ఇబ్బందిని సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వరలక్ష్మి పంచాయతీ ఈవో దృష్టికి తీసుకువెళ్లారు. ఈవో కోటవీధి రావడంతో మహిళలతో మాట్లాడుతూ మంచి నీటి సమస్య వుందని పది రోజుల్లో తప్పనిసరిగా పరిష్కారం చేస్తామని చెప్పారు. మహిళలు మాట్లాడుతూ మంచినీరు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఈ సమస్యను త్వరలో పరిష్కరించాల్సిందిగా కోరారు. ఈవోతో పాటు పంచాయతీ సిబ్బంది ముత్యాలనాయుడు, మహిళలు లక్ష్మి, రమణమ్మ, నాగరత్నం, సత్యవతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇక్రాప్ నమోదును ప్రతీ రైతు చేయించుకోవాలి

### మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు



రాజవొమ్మంగి, ఆగష్టు 18, ప్రభాతవార్త

ప్రతీ రైతు తమ సాగు చేస్తున్న పంటల వివరాలను ఇక్రాప్ నమోదుని తప్పనిసరిగా చేయించుకోవాలని రాజవొమ్మంగి మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు అన్నారు. మండలంలో 5,600 ఎకరాల్లో వరి నాట్లు సాగాల్సి ఉండగా, ఇప్పటికి 3 వేల ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. సచివాలయ వ్యవసాయ సహాయకుల సూచనలతో ప్రతీ రైతు పంట పొలంలో ఫొటో దిగి, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్సు కాఫీలను సంబంధిత సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఫోటో తీసిన పిదప ఇవ్వాలన్నారు. ఈక్రాప్ నమోదు వలన పంటల భీమా, సబ్సిడీ, పండిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి ఉపయోగకరమని ఏఓ రమేష్‌నాయుడు తెలిపారు. మండలంలో ఇక్రాప్ నమోదు మొదలయ్యిందని అన్నారు. లోదొడ్డి, వంచంగి, లబ్బర్తి సచివాలయాలకు అగ్రికల్చర్ అసిస్టెంట్లు లేరన్నారు. లోదొడ్డి, వంచంగి, మారేడుబాక, లబ్బర్తి, లాగరాయి పంచాయతీలకు వ్యవసాయ సహాయకులు లేరు.

## ఉత్సాహంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం



నక్కపల్లి, ఆగష్టు 18 ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలో పీఆర్‌టియు సభ్యత్వనమోదుకార్యక్రమం రెండవరోజు ఉత్సాహంగా కొనసాగింది. అధ్యక్ష కార్యదర్శులు టివిరమణ, ప్రగడశివాజీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈక్యాంపెయిన్‌లో భాగంగా పెదబోదిగళ్ళం హైస్కూలు, రాజయ్యపేట, నక్కపల్లి తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులచే సభ్యత్వనమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలుసమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు చలపతిరావు, సన్యాశిరావు, ఎస్‌వీఎస్ ఆచార్యులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రకాష్‌లో 47వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 18 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థ 47వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈవేడుకలలో భాగంగా శ్రీప్రకాష్ విద్యాసంస్థలకు చెందిన పాయకరావుపేట, తుని, అన్నవరం, పెద్దాపురం, కాకినాడ, రాజమహేంద్రవరంలకు చెందిన పాఠశాలల విద్యార్థులకు జూనియర్ విభాగంలోనూ శ్రీప్రకాషియన్ కళాశాల, డిగ్రీ విద్యార్థులకు సీనియర్ విభాగంలోనూ గాతా రహే మేరా దిల్ పేరిట పాటలపోటీలు నిర్వహించారు. ఈపోటీల ప్రిలిమ్స్‌నందు విద్యార్థులు ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. ఈకార్యక్రమానికి న్యాయనిర్ణేతలుగా హాజరైన ప్రముఖగాయకులు సుప్రీమ్ శేఖర్, విశాఖపట్నం అలాగే కోరస్‌సింగర్ జీలామరావు కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి పోటీప్రపంచంలో కేవలం చదువులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని విద్యార్థులు అన్నిరంగాలలోనూ రాణించాలని వారిసర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీప్రకాష్ విద్యాసంస్థల కృషి అభినందనీయమని 47సంవత్సరాల ఈవిద్యాసంస్థల పయనంలో అనేకమంది మేధావులను ఉన్నతఅధికారులను ఈసమాజానికి అందించిన విద్యాసంస్థ యాజమాన్యం సిహెచ్‌విబి నరసింహారావు కృషి ప్రశంసనీయంగా చెప్పారు. పాటలపోటీల ఫైనల్స్ కార్యక్రమానికి వెంగళేశంకాయలు ప్రముఖ విద్యాసంస్థల బలజ్‌ఫిరాల్ హాజరుకానున్నట్లు అలాగే అంతర్జాతీయ యోగాగురువు వబ్బులరెడ్డి దుర్గాప్రసాద్‌ను సన్మానించనున్నట్లు తెలియచేసారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ సిహెచ్.విజయ్, ఏపిపిఎస్ మెంబర్ సోసివర్డ్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి పిహెచ్‌సిలో పనిచేయని స్కానింగ్ మిషన్

రాజవొమ్మంగి, ఆగష్టు 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ మిషను పనిచేయడం లేదు. ఈవిషయంపై రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.లిఖితను ప్రభాతవార్త శుక్రవారం ఫోన్‌లో వివరణ కోరగా మూడు నెలలుగా స్కానింగ్ మిషను పనిచేయడం లేదని అధికారులకు ఈవిషయాన్ని తెలిపామన్నారు. కొత్త మిషను కూడా ఉందని ఇన్‌స్టాల్ చేయలేదని అన్నారు. ప్రతీ నెల సుమారు 80 మంది గర్భిణీలు వైద్యపరీక్షలకు వస్తుంటారన్నారు. వీరిలో 5 నెల, 9నెలల్లో స్కానింగ్ పరీక్షలను చేయాల్సి ఉంటుంది. ఈవిషయంపై రంపచోడవరం డివిజన్ అడిషనల్ డియంఅండ్ హెచ్ఓ డా.బాస్కర్ ప్రభాతవార్త తెలుపగా సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## గొబ్బిలమడుగు సెల్‌టవర్‌కు విద్యుత్ సౌకర్యం

### ఇన్‌చార్జి ఏఇ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, ఆగష్టు 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం గడుకుర్తి పంచాయతీ గొబ్బిలమడుగు గ్రామంలో నిర్మించిన ఎయిర్‌టెల్ సెల్‌టవర్ నిర్మించిన విషయం తెలిసిందే. ఈ సెల్‌టవరుకి విద్యుత్ సౌకర్యంలో భాగంగా 16 కె.వి.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరుని ఏర్పాటు చేసినట్లు రాజవొమ్మంగి ఇన్‌చార్జి ఏఇ సురేష్‌కుమార్ తెలిపారు.

## కొండపల్లి పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి



రాజవొమ్మంగి, ఆగష్టు 18, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామ యంపిపి పాఠశాలలో శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు తాడే లక్ష్మీప్రసన్న నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1897 సం. జనవరి 23 తేదీన కటక్‌లో జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర వివరాలను విద్యార్థులకు హెచ్ఎం లక్ష్మీప్రసన్న వివరించారు. 1945 సం.లో ఆగష్టు 18 తేదీన సుభాష్ చంద్రబోస్ మరణించారని ఆమె తెలిపారు. కలకత్తాలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేరు పెట్టారని హెచ్.ఎం.అన్నారు. అనంతరం నేతాజీ రాజీపడకుండా అతి పెద్ద సేనాని సుభాష్ చంద్రబోస్ సూక్తి అని హెచ్.ఎం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నభోజన వర్కర్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు ఐదు శాతం రాయితీపై రుణాలపై విశ్వకర్మ యోజన జిల్లా పాడేరు కన్వీనర్ కొమ్మోజి వెంకటరమణ హర్షం



పాడేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

కులవృత్తులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే వారిని ప్రోత్సాయించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం, భారత ప్రధాని నరేంద్రమోడీ విశ్వకర్మయోజనకు ఆమోదం తెలపడంతో విశ్వకర్మయోజన జిల్లా పాడేరు కన్వీనర్ కొమ్మోజి వెంకటరమరణ, కో-కన్వీనర్ అప్పలబత్తుల సురేష్ హర్షం వ్యక్తం చేసారు. శుక్రవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చేతి వృత్తులకు సంబందించిన వారిని ప్రోత్సాయించాలనే ఉద్దేశ్యంతో చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పద్దెనిమిది జాతులకు సంబందించిన విశ్వకర్త యోజనలో ఐదు శాతం రాయితీపై రూ/- 3లక్షల రూపాయలు వరకూ రుణాలు ఇస్వామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఎంతో చేయూత నిస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వానికి విశ్వ కర్మ యోజన జిల్లా పాడేరు కన్వీనర్ కొమ్మోజి వెంకటరమణ, కో కన్వీనర్ సురేష్ హర్షం వ్యక్తం చేసారు. అలాగే విశ్వకర్మ యోజనులను గుర్తించిన ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర మంత్రులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## తెలుగు యువత ఆధ్వర్యంలో ముస్లిం విద్యార్థులకు నిత్యావసర సరుకుల పంపిణీ

కశింకోట ఆగష్టు 17 ప్రభాతవార్త



అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన వారోత్సవాలు లో భాగంగా మండల తెలుగు యువత ఆధ్వర్యంలో ఆరవ రోజు మండలంలోని బయ్యవరం హాజరత్ ఆన్సర్ మదిని జౌలియా దర్గాలో తెలుగుదేశం నాయకులు వేలా గోవింద సత్యనారాయణ వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని ప్రత్యేక ప్రర్థనలు చేశారు. అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆయరారోగ్యాలతో ఉండాలని అల్లాను ప్రార్థించారు అనంతరం సమీపంలో గల మదిని దారుల్ ఊలుమ్ సాబ్రియా ఆసియా మదర్సాలో టీడిపి జిల్లా మైనిరిటీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్ ఆధ్వర్యంలో ముస్లిం విద్యార్థులు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు



తెలుగుదేశం నాయకులు పార్టీ అధ్యక్షులు కాయల మురళి మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపీకృష్ణ రా ష్ట్ర తెలుగుదేశం నాయకులు పెంటకోట రామ నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రామమూర్తి, బీసీసీబీ మాజీ డైరెక్టర్ సిద్ది రెడ్డి శ్రీనివాసరావు మండల తెలుగు యువత అధ్యక్షులు సిద్దిరెడ్డి సూర్యనారాయణ, మాజీ సర్పంచులు బుదిరెడ్డి గంగయ్య, కర్రి దుర్గ నాయుడు, కలగా సోమేశ్వరరావు, మండల మహిళా అధ్యక్షురాలు సీరా వెంకటలక్ష్మి, మండల నాయకులు సిహెచ్ ప్రసాద్, గుమ్మాల మణిక్యం, చేట్లుపల్లి అప్పలనాయుడు, మేడిశెడ్డి నాగరాజు, చోడే సూరప్పారావు, గడసాల శ్రీను, గూడెపు ఈశ్వరరావు, సుంకర గోవిందా, కలగా సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో మూడు గ్రామ పంచాయితీ

### సర్పంచ్ పదవులకు, 14వార్డు మెంబర్ల పదవులకు ఎన్నికలు

### ఏకగ్రీవంగా ఆకూరు సర్పంచ్ గా కత్తులసరస్వతి

### సిలేరు, శోభకోట, పెదకోడాపల్లి సర్పంచుల పదవులకు నేడు ఎన్నికలు

### 43 వార్డులు ఏకగ్రీవం:పాడేరు డిఎల్‌పిఒ పిఎస్ కుమార్

పాడేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ఉత్తర్వులు ఆదేశాలు మేరకు అల్లూరి జిల్లాలో నాలుగు గ్రామ పంచాయితీ సర్పంచు పదవులకు, 66 వార్డు మెంబర్ల పదవులకు ఎన్నికలు ఈనెల 19వ తేదీ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు పాడేరు డివిజనల్ పంచాయితీ అధికారి పిఎస్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లాలో 4 గ్రామ పంచాయితీ సర్పంచు పదవులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా రంపచోడవరం మండలం ఆకూరు పంచాయితీ సర్పంచ్‌గా కత్తుల సరస్వతీ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని దీంతో మిగిలిన జికెవీధి మండలం సిలేరు పంచాయితీ సర్పంచ్ పదవికి, హుకుంపేట మండలం శోభకోట గ్రామపంచాయితీ సర్పంచ్ పదవికి, పెదబయిలు పెదకోడాపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవులకు అలాగే 14 పంచాయితీ వార్డు మెంబర్ల పదవులకు ఈనెల 19వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మరో 9 వార్డులకు నామినేషన్లు పడలేదన్నారు. అల్లూరి జిల్లాలో మొత్తం 43 పంచాయితీ వార్డు మెండర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని డిఎల్‌పిఒ పిఎస్ కుమార్ తెలిపారు. జి.మాడుగుల మండలం బొయితిలి 1వ వార్డుకు, ఎటపాక వెంకట రెడ్డిపేట 1వ వార్డుకు, అలాగే వెంకటరెడ్డిపాలెం 2వ వార్డుకు, వెంకటరెడ్డి పాలెం 6వ వార్డుకు, కూనవరం పంచాయితీ టేకుబాక 2వ, 3వ వార్డులకు, మర్రిగూడెం4వ, 6వ, 8వ వార్డులకు నిమినేషన్లు ఎవరూ దాఖలు చేయలేనదని డిఎల్‌పిఒ పిఎస్ కుమార్ తెలిపారు. దీంతో అక్కడ ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. దీంతో వార్డులు ఏకగ్రీవం కాగా ఈ నెల 19వ తేదీన అల్లూరి జిల్లాలో మూడు పంచాయితీ సర్పంచు పదవులకు 14 వార్డు మెంబర్లు పదవులకు ఎన్నికల పోలింగ్ నిర్వహించడానికి ఆయా పంచాయితీల పరిధిలో పోలింగ్ బూత్ కేంద్రాలను ఎన్నికల సిబ్బందిని నియమించి పోలింగ్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆయన తెలిపారు. అలాగే ఎన్నికల పోలింగ్ శనివారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకూ నిర్వహించి అనంతరం ఓట్ల లెక్కింపు కార్యక్రమం 2 గంటల నుంచి ప్రారంభించనున్నామని ఈ ఎన్నికల్లో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసామని డిఎల్‌పిఒ పిఎస్ కుమార్ తెలిపారు.

## తిప్పల గురుమూర్తిరెడ్డికి శాలువాతో సత్కారం



పాయకరావుపేట రూరల్, ఆగష్టు 18 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తిప్పల గురుమూర్తిరెడ్డిని శుక్రవారం పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు, జిల్లా పబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా మర్యాద పూర్వకంగా కలిసారు. తిప్పన గురుమూర్తిరెడ్డిని దగ్గుపల్లిసాయిబాబా శాలువాతో సత్కరించారు.

## రిపోర్టర్‌పై చాకుతో దాడి

### ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలింపు

పాయకరావుపేట, ఆగష్టు 18 ప్రభాతవార్త

రిపోర్టర్‌పై చాకుతో దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను యలమంచిలి రిమాండుకు తరలించినట్లు పాయకరావుపేట పోలీసులు శుక్రవారం తెలియచేసారు. గతరోజు 17వతేదీ రాత్రి మండలంలో నామవరం గ్రామప్రాంతంలో ఉన్న దశరద్ దాబా దగ్గరలో పిఎల్‌పురం గ్రామానికి చెందిన రిపోర్టర్ అడపాతమ్మారావుతో పాయకరావుపేటకు చెందిన అనిల్‌కుమార్, శ్రీను అనే ఇద్దరు వ్యక్తులు గొడవపడ్డారని దీంతో అనిల్‌కుమార్ అడపాతమ్మారావును చాకుతో పొడిచి గాయపరచినట్లు ఈరోజు ఇచ్చిన పిర్యాదుమేరకు కేసునమోదుచేసి అనిల్‌కుమార్‌ను, శ్రీను ఈఇద్దరు వ్యక్తులను రిమాండు నిమిత్తం యలమంచిలికి తరలించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## మేడ్ ఇన్ ఇండియా గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5, జెడ్ ఫోల్డ్ 5 విక్రయాలు ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

శామ్‌సంగ్ మేడ్ ఇన్ ఇండియా ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5, జెడ్ ఫోల్డ్ 5, నేటి నుంచి విక్రయాలు ప్రారంభం అయ్యాయి. గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 5 తన సరికొత్త ఫ్లెక్స్ విండోతో అల్టిమేట్ పాకెట్ చేయదగిన సెల్ఫ్‌ఎక్స్‌ప్రెషన్ పరికరం కాగా గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 5 అనేది పెద్ద స్క్రీన్‌తో అల్టిమేట్ పవర్‌హౌస్‌గా వినియోగదారులకు సాటిలేని ఫోల్డబుల్ అనుభవాలను అందిస్తుంది. ఇది చాలా పల్చగా తేలికైన గెలాక్సీ ఫోల్డ్‌ను కలిగి ఉంటుంది. గ్యాలెక్స్ జెడ్ ఫ్లిప్ 5, గ్యాలెక్స్ జెడ్ ఫోల్డ్ 5, రెండూ ఐపిఎక్8 సపోర్టు ఎయిర్‌క్రాఫ్ట్ గ్రేడ్ ఆర్మర్ అల్యూమినియం ఫ్రేమ్‌లు ఫ్లెక్స్ విండో, బ్యాక్ కవర్ రెండింటికి వర్తించే కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్ 2తో అమర్చబడి ఉంటాయి సరికొత్త గ్యాలెక్స్ జెడ్ ఫ్లిప్ 5 కొత్త ఇంటిగ్రేటెడ్ కీలు మాడ్యూల్‌తో వస్తుండగా ఇవి బాహ్య ప్రభావాలను విస్తరించేందుకు డ్యూయల్ రైల్ నిర్మాణాన్ని కలిగి ఉంటాయి శుక్రవారం నుంచి గ్యాలెక్స్ జెడ్ ఫ్లిప్ 5 జెడ్ ఫోల్డ్ 5 మీకు సమీపంలోని రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటాయి వినియోగదారుల అమెజాన్ ఫ్లిప్‌కార్డులో కూడా ఫోన్‌లను కొనుగోలు చేయవచ్చు.

## వాళ్ళు వస్తానంటే- నేను వద్దంటానా

### చేయూతలబ్ధిదారులను ఆఫీసుకు రప్పించుకుంటున్న వెల్ఫేర్ అసిస్టెంట్

### ఇంటింటికీ వెళ్ళి వెరిఫికేషన్ చేయకుండా వెల్ఫేర్ ఆఫీసులోనే లబ్ధిదారుల వెరిఫికేషన్

### లబ్ధిదారులను ఆఫీసుకు రమ్మని తమతో పిలుపిస్తున్నారని వాలంటీర్ ఆరోపణ

### అనారోగ్యంతో ఆఫీసుకు రాలేక ఇబ్బంది పడుతున్న కొంతమంది లబ్ధిదారులు



పాయకరావుపేట, ఆగష్టు 18 ప్రభాతవార్త

ప్రజలవద్దకే పాలన వెళ్ళాలని రాష్ట్రప్రభుత్వం ఎంతగానో గొంతుచించుకుని అరుస్తున్నా కొందరు ఉద్యోగుల్లోమార్పు రాకపోవడంవల్ల ప్రజలకు ఇంకా ఇబ్బందులు తప్పడం లేదు. రాష్ట్రప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్ధేశ్యంతో గతప్రభుత్వాలకు భిన్నంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రతి 50 ఇళ్ళకు వాలంటీర్‌ను నియమించింది. ఇటు రాష్ట్రప్రభుత్వానికి ఖచ్చితో కూడుకున్న పనిఅయినప్పటికీ ప్రజలకోసం ప్రభుత్వం ప్రతిపధకం ఇంటికిచేర వేయాలనే ఉద్దేశ్యంతో ఈనిర్ణయం తీసుకుంది. అయితే ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మొదట్లో సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు మంచి యాక్టివ్‌గా పనిచేసేవారు. అయితే సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంటు చేసిన తరువాత వారిలో ప్రజల్లోనికి వెళ్ళి పనిచేయాలన్న తపన కాలక్రమేణా తగ్గిందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. కొంతమంది ప్రభుత్వం అప్పగించిన పని తూచాతప్పకుండా పాటిస్తుండగా మరికొంతమంది ఉద్యోగుల్లో నిర్లక్ష్యం పేరుకుపోయి ప్రజలను ఇబ్బందిపెడుతున్నారు. పాయకరావుపేట సచివాలయం-2లో ఇటీవల చేయూత ధరఖాస్తులు రిజిష్ట్రేషన్ చేసారు. ఈరిజిష్ట్రేషన్లు చేసేసమయంలో లబ్ధిదారులు ఒకటికి రెండుసార్లు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదేమిటని అడిగితే సంభందిత ఉద్యోగి ఆన్లైన్ సరిగా పనిచేయడం లేదని అన్నారు. ఇదిలా ఉంటే రిజిష్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రభుత్వ నిభందనల ప్రకారం వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంటింటికీ వెళ్ళి లబ్ధిదారుల వెరిఫికేషన్ చేయాలి. అయితే సచివాలయం-2లో వెల్ఫేర్ అసిస్టెంట్ కొంతమంది వాలంటీర్‌లతో కబురుపెట్టి లబ్ధిదారులను ఆఫీసుకు వచ్చేయమని చెపుతున్నారని వాలంటీర్లు ఆరోపిస్తున్నారు. ఈ నేపధ్యంలో ప్రభాతవార్త సచివాలయం-2కి వెళ్ళగా సుమారు 15మంది లబ్ధిదారులు సచివాలయం వద్ద వేచి ఉన్నారు. ఉదయం 10గంటల20నిమిషాల ప్రాంతంలో వెల్ఫేర్ అసిస్టెంట్ లోపలకు వచ్చి లబ్ధిదారులతో మాట్లాడుతుండగా ప్రభాతవార్త ఈ విషయంపై ఇంటికి వెళ్ళి వెరిఫికేషన్ చేయాల్సి ఉండగా ఇక్కడకు రప్పించుకుని వెరిఫికేషన్ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించగా ఇంటికి వెళ్ళి వెరిఫికేషన్ చేసే లోపు లబ్ధిదారులు ఆఫీసుకు వచ్చేస్తున్నారని మమ్మల్ని ఏంచేయమంటారని ప్రశ్నించారు. వాస్తవానికిఒక వాలంట్రీ ప్రభాతవార్తతో చేయూత లబ్ధిదారులనందరినీ ఆఫీసుకు రమ్మని లబ్ధిదారులతో చెప్పమని వెల్ఫేర్ అసిస్టెంట్ చెప్పారని అన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ఒ కసారి లబ్ధిదారుని ఇంటికి వెళ్ళిన తర్వాత ఆలబ్ధిదారుడు ఇంటిదగ్గర లేకపోతే ఆఫీసుకు రమ్మని చెప్పడంలో తప్పులేదు. కానీ వెల్ఫేర్ అసిస్టెంట్ కనీసం లబ్ధిదారుని ఇంటికి వెళ్ళకుండా ఇలా చేయడం ఎంతవరకూ కరెక్టు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం మంచి సంకల్పంతో ప్రజల బాగోగులకోసం కోట్లాది రుపాయలు ఖర్చుపెట్టి సచివాలయవ్యవస్థను ప్రవేశపెడితే కొంతమంది ఉద్యోగులు నిర్లక్ష్యం కారణంగా ఈసచివాలయ వ్యవస్థకు చెడ్డపేరు వస్తుంది. తక్షణం ఉన్నతస్థాయి అధికారులు సచివాలయంలో ఉంటున్న కొంతమంది నిర్లక్ష్య ఉద్యోగుల పట్ల కఠినంగా వ్యవహరించి ప్రభుత్వం అనుకున్న లక్ష్యాలను సాధించాలని పలువురు కోరుతున్నారు. నిర్లక్ష్యం చేసే ఉద్యోగులను పట్టించుకోకపోతే సచివాలయ వ్యవస్థ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉంది.

## అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్‌గా దోమాడ సుందరరావు ప్రమాణస్వీకారం



పాయకరావుపేట, ఆగష్టు 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో అతిపెద్దపుణ్యక్షేత్రాల్లో ఒకటైన అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డుమెంబర్‌గా అనకాపల్లి జిల్లా పాయకరావుపేటకు చెందిన దోమాడసుందరరావు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసారు. అన్నవరంలో ఆలయఅధికారులు సమక్షంలో దోమాడ ప్రమాణ స్వీకారం చేసారు. అంతకుముందు సుందరరావు వైఎస్సార్సీపీ నేతలు కుటుంభసభ్యులతో కలిసి బైక్‌ర్యాలీగా అన్నవరం దేవస్థానం చేరుకున్నారు. ప్రమాణస్వీకారం అనంతరం వైసిపినాయకులు ధనిశెట్టిబాబూరావు, లంకసూరిబాబు, గూటూరుశ్రీనివాస్, గారాప్రసాద్, కేశనకుర్తిసత్తిబాబు వీరంతా దోమాడసుందరరావు దంపతులకు శాలువాకప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. అనంతరం సుందరరావు మాట్లాడుతూ తనకు ట్రస్టుబోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు, మంత్రిదాడిశెట్టిరాజా అలాగే కొంతమంది నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలియచేసారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు మంచిగుర్తింపు ఇస్తుందని ఇందుకు తనకు ఇచ్చిన పదవే ఒక ఉదాహరణగా దోమాడ అన్నారు. నాయిబ్రాహ్మణులకు గుర్తింపు ఇచ్చిన జగన్‌కు తామె ఎప్పుడూ రుణపడిఉంటామని అన్నారు. అన్నవరందేవస్థానం అభివృద్ధికి తనశక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. అన్నవరం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం అధికారులతో మాట్లాడి ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ తేలికరకాల వరివిత్తనాలను అందుబాటులో ఉంచుతాం

### జిల్లావ్యవసాయశాఖాధికారి బి.మోహనరావు



నక్కపల్లి, ఆగష్టు 18 ప్రభాఇతవార్త

నక్కపల్లిమండలంలో శుకృవారం దేవవరం, చినరామ భద్రపురం, గొడ్డిచెర్ల, ఉద్దండపురం గ్రామాల్లో వరినారుమడులను క్షేత్రపర్యటన చేసారు. మండలంలో 5125 ఎకరాలు సాధారణ వరిసాగు ఉండగా ఇప్పటివరకూ 500ఎకరాలు ఊడ్పులు జరిగాయి. వర్షపాతం 40శాతం తక్కువ అలాగే నీటివసతిలేక నారుమడులు బెట్టుపరిస్థితులను ఎదుర్కొని ఎండిపోతున్నాయి. దీంతో రైతులకు కావలసిన మద్యస్థరకాలు ఎంటియు 1156, ఎంటియు 1121, ఎన్ఎల్ఆర్ 34449 రకాలు అందుబాటులోనికి తేవడం జరగనుందని వ్యవసాయశాఖాదికారి. బిమోహనరావు తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వేసిన ప్రతి పంటను ఈపంటలో నమోదుచేసుకోవాలన్నారు. మండలంలో సుమారు 653పిఎం కిసాన్ రైతులకు పట్టాదారులకు ఆధార్అనుసంధానం కాలేదని వెంటనే అనుసంధానం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్, ఏఈఓ సత్యనారాయణ, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఘన సత్కారం



చోడవరం, ఆగష్టు 18, ప్రభాతవార్త

బుచ్చియ్యపేట మండల కేంద్రం నూతన సర్పంచ్‌ను చోడవరం టీడీపీ మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లునాయుడు, పాల్గొని ఘనంగా సత్కరించి సర్పంచ్ కుర్చీలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేసిన సేవలే ప్రనజల హృదయాలలో నిలిచిపోతారు మాజీ సర్పంచ్ సుంకర సూరిబాబు ఆ ప్రజలకు చేసిన మేలు శాశ్వతమై వుండాలి. చరిత్రలో చాలా మంది నాయకులు వస్తుంటారు. పోతుంటారు, కానీ కేవలం కొద్దిమంది నాయకులు మాత్రమే చరిత్ర పుటల్లో ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతారు. అటువంటి మహనీయులు టీడీపీ మాజీ సర్పంచ్ సుంకర సూరిబాబు వారి భార్య సుంకర లక్ష్మీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కోటేశ్వరరావు, డొంకిన అప్పలనాయుడు, మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో ప్రత్యేక పూజలు



చోడవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త

కోఆపరేటివ్ కాలనీ ఆపదహార శ్రీనివాస క్షత్రంలో శ్రావణమాసంలో దేవాదాద ధర్మాదాయ శాఖ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసంలో నాలుగు శనివారాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శాంతాచార్యులు, వాసు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జయదేవ్ ఉత్సవ కమిటీ చైర్మన్ కందర్భ మాధురి శంకర్ ఆధ్వర్యంలో నేడు మొదటి శనివారం తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాలాభిషేకం పంచామృతాభిషేకం జరిపి ప్రత్యేక పుష్పాలంకరణ జరుగునని అలాగే స్వామివారికి సాయంత్రం పల్లకి సేవ అనంతరం సాయంత్రం ఏడు గంటలకు సహస్ర దీపాలంకరణ అతి వైభవంగా జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీవారి సేవకులు భక్తులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ప్రధాన అర్చకులు కోరారు.

## నేడే శ్రీరాంపురం వార్డు సభ్యుని ఉపఎన్నిక

పాయకరావుపేట రూరల్, ఆగష్టు 18 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరాంపురంగ్రామపంచాయితీ 8వవార్డుసభ్యుని ఉపఎన్నిక ప్రక్రియ 19వతేదీ శనివారం గ్రామసచివాలయం వద్ద జరగనున్నట్లు ఎంపీడీఓ సాంభశివరావు తెలియచేసారు. గత2021 పిభ్రవరిలో జరిగిన అప్పటి గ్రామపంచాయితీ ఎన్నికలలో 8వవార్డుసభ్యునిగా శేషారావు గెలుపొందారు. అయితే శేషారావు మరోపదవిలో ప్రెసిడెంటుగా ఉన్నారని ఒకేసారి రెండుపదవులు నిర్వహించడం నిభందనలకు విరుద్దంగా పిర్యాదు చేయడంతో అప్పట్లో శేషారావు వార్డుసభ్యుని పదవికి రాజీనామా చేసారు. ఈ నేఫధ్యంలో ఉపఎన్నిక ప్రక్రియ జరుగుతోంది. 8వవార్డుసభ్యుని ఎన్నికకు సంభందించిజరగనున్న ఎన్నికలో గ్రామానికి చెందిన బత్తిన నాగేశ్వరరావు, మేడిశెట్టినూకరాజు ఈఇద్దరు వ్యక్తులు పోటీచేస్తున్నారు. మేడిశెట్టినూకరాజుకు ప్రెషర్‌కుక్కర్, బత్తిననాగేశ్వరరావుకు గౌను గుర్తులుగా కేటాయించారు. మొత్తం 266 ఓట్లు ఉన్న వార్డుసభ్యుని ఎన్నిక 19వ తేదీ ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకూ జరగనుందని అనంతరం ఓట్లలెక్కింపు కార్యక్రమం జరగనున్నట్లు తెలియచేసారు.

## నాణ్యతతో కూడిన సేవలు అందించడమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లక్ష్యం

**55, 43 వార్డుల్లో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు**





**విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త**

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 55 అండ్ 43 వార్డు అబీద్ నగర్-2 సచివాలయం రెడ్డి తాటిచెట్లపాలెం రైల్వే న్యూకాలనీ వెంకటేశ్వర కాలనీ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 55వ వార్డు కార్పొరేటర్ కె వి ఎన్ శశికళ 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకులను చూసాము కేవలం రాజకీయాల చేస్తే ఈయన పూర్తిగా సంపూర్ణ మనసుతో ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో ఆయనకు ఉన్న సమయాన్ని మొత్తం కూడా ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్ దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్లు రాయుడు శ్రీనివాసరావు, కాయిత వెంటలక్ష్మీ, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి 55, 43 వార్డుల నాయకులు గంగామహేష్ ఆళ్ల గోపి యడ్ల శ్రీనివాసరెడ్డి, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు బైర వెంకట్ తిరుపతి రావు, మహాదాస్య గోపి కరుణ వెంకటేశ్ పరదేశీ, జామి దాసు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యదేవుని ఆవిర్భావ దినోత్సవం వేడుక

**తెల్లవారుజాము నుండే స్వామికి ప్రత్యేక పూజలు**





**విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త**

కాకినాడ జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకటసత్యనారాయణ స్వామి వారి ఆవిర్భావ దినోత్సవం అలాగే శుక్రవారం సత్యవిదియ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీస్వామి వారి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేద పండితుల ఆలయ ప్రధాన అర్చకులు వేకువ జామున మూడు గంటలకు శ్రీస్వామి వారి అమ్మవారి సు ప్రభాత సేవతో మేల్కొలిపి పంచామృతాలతో అభిషేకించి శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు మంగళ వాయిద్యాలు నడుమ తోడుకొని వచ్చి అనివేటి మండపంలో ఉన్న సింహాసనంపై ఆసీనులు గావించి వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పములతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ సత్యదేవుడు జ్ఞాన స్వరూపుడైన భాగ్యప్రదాతలై యున్నందున శ్రీస్వామివారి పాదాల చెంత కలములకు పూజా కార్యక్రమం నిర్వహించారు సదరు కలములను విద్యార్థినీ విద్యార్థులు పరీక్షల్లో విజయం సాధిస్తారని తెలిపారు. తదనంతరం రుత్వికులు విగ్నేశ్వర పూజ , పుణ్యాహావాచనం మహాలింగర్చన సూర్య నమస్కారములు చండీ సప్తశతి పారాయణ మహా వైకుంట నారాయణ ఉపనిషత్తు బాల మూల యంత్ర జపం పంచ సూక్తాలు పారాయణ నవగ్రహా జపములు ఆయ సూక్త పారాయణ, మృత్యుంజయ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి 11గంటలకు పూర్ణాహుతి నిర్వహించారు. తదనంతరం పండితులకు దేవస్థానం చైర్మన్ ఐ వి రోహిత్, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ పండిత సత్కారం చేశారు. అనంతరం స్వామి అమ్మవారిని వెండి రథంపై ఆలయ ప్రాంగణ ం చుట్టూ వాయిద్యాల నడుమ ప్రదక్షణ గావించారు. పలు సంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు.

## సెప్టెంబర్ 11, 12వ తేదీల్లో జాతీయ సదస్సు

**హాజరు కారున్న వివిధ రాష్ట్రాలకు చెందిన 100 మంది జైళ్ల శాఖ అధికారులు**

**మీడియా సమావేశంలో రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ డాక్టర్ ఇండ్ల శ్రీనివాస్**

**ఆరిలోవ, ఆగస్టు 18, ప్రభాతవార్త**



కేంద్ర కారాగారాల పనితీరు మెరుగు పర్చుకునేందుకు విశాఖలో సెప్టెంబర్ 11, 12వ తేదీల్లో ఆజాదీ కా అమృత్ కాల్ పేరిట విశాఖ సాయిప్రియా రిసార్ట్స్‌లో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ డాక్టర్ ఇండ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విశాఖ కేంద్ర కారాగారంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ సదస్సు ఆవశ్యకత గురించి వివరించారు. సదస్సుకు దేశంలోని అన్ని రాష్ట్రా జైళ్ల శాఖ డీజీలు, ఐజీలు హాజరై జైళ్ల పనితీరు, పాటించాల్సిన మార్గదర్శకాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చిస్తారన్నారు. ప్రస్తుతం అందుబాట్లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం, నైపుణాలతో జైళ్లలోని పనితీరును మెరుగు పర్చుకోవాలనే లక్ష్యంగా పలు అంశాలపై అధికారులు చర్చ జరుపుతారన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి కనీసం 100 మంది అధికారులు ఈ సదస్సులో పాల్గొనే అవకాశం ఉందని, ఏపీ జైళ్లశాఖ డీజీ హారీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ఈ సదస్సుకు నోడల్ అధికారిగా రాజమండ్రి జైల్ సూపరింటెండెంట్ ఎస్. రాహుల్ వ్యవహారిస్తారని ఐజీ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలోని జైళ్ల శాఖ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జైలర్ నుంచి ఉన్నతాధికారి వరకు ప్రతిభ కనబర్చిన వారికి డీజీ కమాండేషన్ అవార్డులు కూడా బహూకరిస్తారన్నారు. ఈ సమావేశంలో విశాఖ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ కిషోర్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన శస్త్రచికిత్సతో ప్రాణాలను కాపాడిన మెడికవర్ వైద్యులు

**జగదాంబ, ఆగస్టు18, ప్రభాతవార్త**



విశాఖపట్నంకు చెందిన జివిన్ వయస్సు 36 సంవత్సరాలు, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడటంతో ఎంవిపి కాలనీలో గల మెడికవర్ హాస్పిట్స్ ఎమర్జెన్సీ విభాగానికి రావడం జరిగింది. అతనిని పరీక్షించిన పల్మనాలజిస్ట్ డాక్టర్ సుధీర్ తాలే రోగిని చూసి క్షయవాధి కారణంగా ఊపిరితిత్తుల చుట్టు (ప్లురల్ ఎఫ్యూషన్) నీరు ఉన్నదని గుర్తించారు. దానిని శస్త్రచికిత్స చేసి తీసివేయాలని వివరించారు. శస్త్రచికిత్స కోసం రోబోటిక్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కార్తీక్ చంద్రకు రిఫర్‌చేయడం జరిగింది. రోగి వాట్స్ (థోరాస్కోపిక్) డెకార్టికేషన్ సర్జరీ చేసి ద్రవాన్ని బైటికి తీసారు. ఊపిరితిత్తుల విస్తరణను నిరోధించే కణజాల పొరతోపాటు ఊపిరితిత్తుల చుట్టూ ఉన్నద్రవం మొత్తం తొలగించారు. ఇది చిన్న రంధ్రాలు మరియు ఒకచిన్న ఒపెనింగ్ (5.6 సెంమీ)తో జరిగింది. సాధారణంగా పెద్ద ఒపెనింగ్ (థోరాకోటోమి) అవసరం, కానీ చిన్న కోతతో ద్రవాన్ని తొలగించారు. దీనివల్ల రోగి చాలా త్వరగా కోలుకున్నాడు. నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యాడు. ఇప్పుడు అతను తన సాధారణ పనులను కొనసాగిస్తున్నాడు. అనంతరం రోగి మందులతో టిబి చికిత్స పొందుతున్నారు. తొలిసారిగా విశాఖపట్నంలో వాట్స్ (తొరాకోస్కోపిక్) డెకార్టికేషన్ సర్జరీని నిర్వహించనున్నట్టు మెడికవర్ హిస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు. రోగి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ కార్తీక్‌చంద్ర, డాక్టర్ సుధీర్‌తాలే మాట్లాడుతూ ఈ కోహోల్ (చిన్న రంధ్రాలు) వాట్స్ (తొరాకోస్కోపిక్) డెకార్టికేషన్ సర్జరీ వల్ల తక్కువ నొప్పి కలిగి ఉండటం, ఊపిరితిత్తులు బాగా పనిచేయ్యడం, త్వరగా కోలుకోవడం, తొందరగానే డిశ్చార్జ్ అయ్యే విధంగా ఉపయోగాలున్నాయని వివరించారు.

## కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించిన అమేజాన్

**విశాఖపట్నం ఆగస్టు 18, ప్రభాతవార్త**

విలక్షణ బాలీవుడ్ స్టార్ ఆయుష్మాన్ ఖురానా అమెజాన్ వారి బ్రాండ అమెజాన్ పే కొసవ కొత్త కాంపైన్ బిల్ పేమెంట్స్ కా స్మార్టర్ వే కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఆలస్యపు జరిమానాలున నివారించడంలో సహాయపడే తమ బిల్లుల కోసం సకాలంలో చేసే రిమైండర్లతో కస్టమర్‌లు తమ బిల్స్ అన్నింటిని ఒకే చోట నిర్వహించే ఆధునిక కాలానికి చెందిన పద్ధతిని ఏ విధంగా ఆనందించాలని ఆలోచనను ప్రధానంగా ఈ క్యాపెంయిన్ ప్రచారం చేస్తుంది. బ్యాలెన్స్ అమేజాన్ పే లేటర్ ను వినియోగించి సౌకర్యవంతమైన అత్యంత వేగవంతమైన ఒన్ క్లిక్ బిల్లు చెల్లింపు అనుభవాన్ని కూడా ఆనందించవచ్చునన్నారు. 5సెకండ్స్ లోపు చెల్లించవచ్చుఅని యూపీఐ క్రిడిట్ కార్డ్‌ల వంటి తమకు నచ్చిన చెల్లింపు సాధనాన్ని ఉపయోగించి కస్టమర్‌లు తమ రీజార్జెస్ బిల్లుల కోసం చెల్లించే అవకాశం కూడా ఉందన్నారు. ఈ ప్రచారంతో కస్టమర్స్ తమ రోజూవారీ లావాదేవీలు కోసం అమేజాన్ పే బిల్లు చెల్లింపులు రీఛార్జిలతోపాటు ఆఫర్‌లు రివార్డ్స్ తో తక్షణం నిరంతం అనుభవాన్ని తెలియజేసే లక్ష్యాన్ని కలిగి ఉందని చెప్పారు.

## భళా విశాఖ పోలీస్

**- పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ**

**- రూ. 50 లక్షల విలువైన 200 మొబైల్స్‌ను స్వాధీనం**

**(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)**



మొబైల్ ఫోన్స్ పొరపాటున పోగొట్టుకున్నా.. లేక దొంగతనానికి గురైన చేతులు ముడుచుకుని ఉండటం తప్ప చేసేది లేమీ లేదని చాలామంది సైలెంట్‌గా ఉండిపోతారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. దొంగతనానికి గురైనా, పోగొట్టుకున్నా సులభంగా విశాఖ పోలీసులు రికవరీ చేస్తున్నారు. చాట్ బాట్ వెబ్ పోర్టల్ ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగిస్తున్నారు. చాట్ బాట్ వెబ్ పోర్టల్ ద్వారా నమోదైన కేసులను పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ ఆదేశాల మేరకు సీసీఎస్ బృందం టెక్ సెల్ డేటా సహాయంతో అన్ని సాంకేతిక కోణాల్లో విశ్లేషించారు. వివిధ ప్రదేశాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్‌లను కనిపెట్టారు. ఢిల్లీ రాజస్థాన్, కేరళ, తమిళనాడు, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లోని తిరుపతి, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లోని ప్రజలు పోయిన మొబైల్‌లను ఉపయోగిస్తున్నట్టు గుర్తించారు. ఈమేరకు సీసీఎస్ పోలీసులు దొంగతనం చేసిన మొబైల్ వినియోగదారులతో మాట్లాడి వారి నుంచి మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు రూ. 50 లక్షల విలువైన 200 మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు శుక్రవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ తెలిపారు.

## "స్ఫూర్తిదాయకమైన వీడియో 'జయహే'ను ఆవిష్కరించిన కేంద్రమంత్రి హార్దీప్‌సింగ్ పూరి

**జగదాంబ, ఆగస్టు18, ప్రభాతవార్త**

కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హార్దీప్‌సింగ్ పూరి వివిధ క్రీడా విభాగాల్లో భారతదేశానికి కీర్తిని తెచ్చిపెట్టిన క్రీడాకారులతో భారత జాతీయ గీతం 'జయహే'ను విడుదల చేసారు. ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్ లిమిటెడ్ దీనికి మద్దతుగా నిలిచింది. నేషన్ ఫస్ట్ అండ్ ఫస్ట్‌ఆల్వేస్' అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ఆచరించే యుగంలోకి మన దేశం ప్రవేశించడాన్ని సూచించే సృజనాత్మక వ్యక్తికరణ 'జయహే' పేరుతో స్ఫూర్తిదాయకమైన మ్యూజిక్ వీడియోను కూడా కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హార్దీప్‌సింగ్ పూరి మాట్లాడుతూ భారతదేశంలో క్రీడలు ఒక భావోద్వేగం అన్నారు. భారతదేశం క్రీడాప్రతిభను పెంపొందించడం అంటే..దేశాన్ని ప్రపంచ వేదికపై ముందుకు తీసుకువెళ్ళడమేనన్నారు. క్రీడారంగంలో గెలుపు ఓటము కాదు, క్రీడాస్ఫూర్తి దేశానికి ఉల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. ఇండియన్ ఆయిల్ ప్రారంభించినక్రీడా గీతం క్రీడలపట్ల దేశం అభిరుచిని తిరిగి ఉత్తేజపరిచిందన్నారు. పారా-అథ్లెటిక్స్‌తో సహా అనేక రకాల క్రీడలకు ఇండియన్ ఆయిల్ అందించిన మద్దతు ప్రశంసనీయమన్నారు. 'నేషన్ ఫస్ట్; ఆల్వేస్ ఫస్ట్‌ని' ఉంచడానికి అనుగుణంగా ఉందన్నారు. జాతీయ గీతాలాపన, ఇండియన్ ఆయిల్ స్పోర్ట్స్ థీమ్‌సాంగ్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య మాట్లాడుతూ ఈ రోజు గౌరవనీయులైన భారతప్రధాని మహిళా సాధికారత, పారా అథ్లెట్ల శిక్షణ, ప్రాముఖ్యతను నొక్కిచెప్పారన్నారు. కనుక దేశ క్రీడారంగానికి ఇండియన్ ఆయిల్ అందించిన విశేషమైన సహకారాన్ని హైలైట్ చేయడానికినేను సంతోషిస్తున్నానన్నారు.

## ఆకట్టుకుంటున్న ప్లాస్టిక్ నిరోధకంపై వీధి నాటికలు



**జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త**

పర్యావరణ సమతుల్యతకు హానికలిగించే సింగిల్‌యూజ్డ్ ప్లాస్టిక్‌ని వాడొద్దని నగరంలో జరుగుతున్న వీధి నాటికలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గ్రేటర్‌విశాఖ మున్సిపల్‌కార్పొరేషన్‌ఆధ్వర్యంలో నగరానికిచెందిన భద్రం ఫౌండేషన్ కళాకారులు నగరంలో ప్రదర్శిస్తున్న వీధి నాటికలు నగరవాసులను ఎంతగానో అవగాహన కల్గిస్తున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం నాడు నగరంలోని వన్‌టౌన్ పోస్టాఫీస్, ఘోషా ఆసుపత్రి, టౌన్‌హాల్ బీచ్‌రోడ్డు ప్రాంతాల్లో ప్రదర్శనలు జరిగాయి. ప్లాస్టిక్ నీటిలో కరగదు, అలాగే లక్షల సంవత్సరాలు గడిచినా భూమిలోకలవదు, ఒకవేళ ప్లాస్టిక్‌ని తగలబెడితే దాని ద్వారా వచ్చే కలుషితమైన పొగ పర్యావరణాన్ని విషమయంచేస్తుందన్నారు. ఆ పొగను పీల్చడం వల్ల మానవాళికి క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయని కళాకారులు నాటికలో కళ్ళకుకట్టినట్టుగా నటించి ప్రదర్శించారు. అధేశిధంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్తా, చెదారాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నగరాన్ని ఎకోనగరంగా తీర్చిదిద్దాలని కళాకారులు చెప్పారు. తడిచెత్త, పొడిచెత్త వేరువేరు చేసి జివిఎంసి సిబ్బందికి అందచేయాలన్నారు. మారుతున్న వాతావరణ మార్పులు రీత్యా ప్రభలే విషజ్వరాలపట్ల జాగ్రత్తగా ఉండాలనిసూచించారు. చెత్తాచెదారాలు నిల్వ ఉండడం వల్ల ఈగలు, దోమలు వృద్ధి చెంది దాని వల్ల ప్రాణాంతక విష జ్వరాలువ్యాపిస్తున్నాయని నాటికలో చూపించారు. జివిఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని జరుగుతున్న ఈ ప్లాస్టిక్ అవేర్‌నెస్ కార్యక్రమాలల్లో భాగంగా జరుగుతున్న వీధినాటికల్లో భద్రం ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీకి చెందిన కళాకారులు దేవిడ్‌రాజ్, సలాదిభవానిరాజు, ఎన్.రంగబాబు, కె.చందు, కె.కుమారి, రోజారాణి తదితరులు ఈ నాటికలో నటిస్తున్నారు. శ్రీదండు నాగేశ్వరరావు స్క్రిప్ట్ అందించగా, డేవిడ్‌రాజ్ దర్శకత్వం వహించారు.

## 20న 'ఇతిహాస్‌కే పన్నోంసే' సంగీత, నృత్య, కథాకార్యక్రమం

**-సంగీత, నృత్య, కళాత్మక కథనాలతో 77వ స్వాతంత్ర్య వేడుక**


**-అతిధులుగా స్వాతంత్ర్య సమరయోధులు, వారసుల రాక**

**జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త**



'ఇతిహాస్‌కే పన్నోంసే' (చరిత్ర పుటల్లోంచి) శీర్షికన భారత స్వతంత్ర సంగ్రామంలో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన యోధాను యోధుల్నికళ్ళకు కట్టినట్టు చూపెట్టే కార్యక్రమం 20వతేదీ ఆదివారం సాయంత్రం ఐదున్నరకు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరగనుంది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ముంబాయికి చెందిన హెరిటేజ్ స్టోరీస్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (హెచ్ఎస్‌పిఎ) సంస్థ అరుదైన ఈ సంగీత, నృత్య, కథా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ముంబై, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం, కాకినాడ తదితర ప్రాంతాలకు చెందిన విశేష నైపుణ్యాలున్న కళాకారుల అరుదైన ప్రదర్శన ఇది. భారత దేశం నలుచెరగుల నుంచి పేరెన్నికగన్న స్వాతంత్ర్య సమరయోధుల, వారి వారసులు ఈ కార్యక్రమాన్ని స్వయంగా తిలకించి తమ అనుభవాలు పంచుకోవడానికి నగరానికి రానున్నారు. తాము ఎన్నో వ్యప్రయాసలకోర్చి తెలుగు, ఇంగ్లీషు భాషలలో నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఆస్వాదించాలనే ఆసక్తిఉన్నవారు 250 రూపాయల రుసుము చెల్లించి టికెట్‌ను బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది. సిరిపురం కూడలిలోని స్వీట్‌ఇండియా, లాసన్స్‌బే కాలనీలోని బుకింగ్ మ్యాజిక్‌లో టికెట్లు విక్రయిస్తారని, మరిన్నివివరాలకు హెచ్ఎస్‌పిఎ ప్రతినిధి 916400670 నంబర్‌లో సంప్రదించాల్సిందిగా నిర్వాహకులు కోరారు.

## అలరించిన రాగమాలిక సినీసంగీత విభావరి



**జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త**


రాగమాలిక సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో రాగమాలిక 157వ మాసపు సినీ సంగీత విభావరి కార్యక్రమం అందరిని అలరించింది. ముందుగా రాగమాలిక సంస్థ అధ్యక్షులు సత్యనారాయణ, నగర ప్రముఖులు మాజీ డిసిపి, గాయకుడు మహమ్మద్ ఖాన్, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, పాత్రికేయుడు చింతాప్రభాకర్, ప్రముఖ నాటక దర్శకుడు శివప్రసాద్, వెంకటేష్‌మాస్టార్, భయ్యాశ్రీనివాస్‌లు జ్యోతివెలిగించి కార్యక్రమాని్న ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ గాయనీ, గాయకులు పలు సినీ గీతాలను మధురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

## పట్టు వస్త్రాలంకరణలో కన్యకాపరమేశ్వరి

**-ఘనంగా ప్రారంభమైన శ్రావణమాస ఉత్సవాలు**

**-108 ప్రత్యేక ద్రవ్యాలతో అమ్మవారికి ప్రత్యేక క్షీరాభిషేకం**

**జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త**



విశాఖ వన్‌టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో గల కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రావణమాసం మొదటి శుక్రవారం అమ్మవారు పట్టువస్త్రాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో అమ్మవారి మూలవిరాట్‌కు తెల్లవారుజామున 5 గంటలకు శుద్ధజలం, పాలు, పెరుగు, తేనె, గంధం, పసుపు, కుంకుమ వంటి 108 ద్రవ్యాలు, వివిధ రకాల పండ్లరసాలతో ప్రత్యేక క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేకంగా నివేదించారు. అమ్మవారిని పట్టువస్త్రాలంకరణలో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించినట్టు దేవాలయ సంఘం అధ్యక్షులు ఆరిశెట్టిదినకర్, గ్రంధి రామకృష్ణారావు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేసిన పదిదప దేవస్థాన ఆస్తాన పురోహితులు ఆర్‌బిబి కుమారశర్మ నేతృత్వంలో సుమారు 250 మంది మహిళలచే సామూహికంగా 108 గోత్ర రుషిపూజ నిర్వహించినట్టు దేవాలయ సంఘం ప్రతినిధులు తెలిపారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు సామూహిక పూజలు చేసిన మహిళలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్టు దేవస్థాన సంఘ కోశాధికారి సుగ్గుశివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్యకాపరమేశ్వరి దేవస్థానం శ్రావణమాస ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్‌లు వేదాకవిత, కొత్తాసాహిత్య, మరియు సంఘం మహిళా విభాగం సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**అనకాపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే ఏలా గోవింద సత యనారాయణ జన్మదిన వేడుకలు పెంటకోట కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విజయోత్సవాల మధ్య పీలా జన్మదిన ఘనంగా నిర్వహించాలని అన్నారు. కాయల మురళి అధ్యక్షత న జరిగిన ఈకార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జన్మదిన సభలో మాట్లాడడం సబబు కాకపోయినా తప్పక మాట్లాడుతున్నానని సైకో సీఎం జగన్ వలన రాష్ట్రం నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలల్లో వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. ఒకప్పుడు శ్రీవారి ని దూషించిన వ్యక్తికి నడు టీటీడీ చైర్మన్ చేయడం దురదృష్టం అన్నారు తిరుమల శ్రీహరి దర్శనం వెళ్లే భక్తులు హుండీలో ఈ జగన్మోకొద్దని చీటీలు రాసి వేయాలని కోరారు. హిందువుల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలని కోరారు. బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ 20ఏళ్ల రాజకీయం చేస్తున్న కా కన్నా పీలా గోవింద్‌కు మంచి గుర్తింపు ఉందని ఆయన కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో పీలా ను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లి ప్రజల రుణాలను తీర్చుకోలేనని వారు రాజకీయ బిక్ష పెట్టారని వారి ఆదరణ ఎప్పటికి మరవనని అన్నారు. ప్రజలు ఆశయాల అనుగుణంగా పనిచేస్తోనని తెలిపారు. ముందుగా శ్రీ నూకంబిక అమ్మవారి దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్ రామారావు, మాజీ ఎమ్మెల్యేలు కె ఎస్ ఎన్ రాజు, గండి బాబ్జి, పివిజిఆర్ కుమారు, స్థానిక నాయకులు మాదంశెట్టి నిలబాబు కోటిని బాలాజీ పైలా శ్రీనివాసరావు, దాడి జగన్ కరణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మేధాశక్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**జగదాంబ, ఆగస్టు 18, ప్రభాతవార్త**

విదా ్యర్థులు మేధోశక్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రామ్మూర్తిపంతులుపేట జివిఎంసి హైస్కూల్లో భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం నగర శాఖ, ఝాన్సీలోఈ్మబాయి శాకసంయుక్త ఆధ్వర్యంలో వికాస్ సస్తాహ్లో భాగంగా 8,9,10 తరగతుల్లోప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలతో కూడిన విద్యాసామగ్రిని అందచేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యతోనే ఏదైనా సాధ్యమవుతుంది , కనుక విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకుని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఆధ్యాత్మికవేత్త, బివిపి రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఎం.వి.రాజశేఖర్ మాటాల్డఉతూ విద్యార్థులు దైవభక్తిని , దేశభక్తిని అలవరుచుకుని సంస్కారవంతులుగా ఎదగాలన్నారు. గౌరవ అతిధిగాపాల్గొన్న బివిపి ప్రాంతీయ స్థాయి కార్యదర్శి ఎంవివి సత యనారాయణ బారత్‌వికాస్ చేపడుతున్న కార్యక్రమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్‌వికాస్ పరిషత్ విశాఖ నగరశాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.వి.రాజశేఖర్, సీనియర్ సభ్యులు సిహెచ్వఇ సత్యనారాయణ, రఘువీర్, నాగేశ్వరరావు, నారాయణస్వామి, పాఠశాల అధ్యాపకులు జివి రమణ విద్యార్థిని , విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ సెప్టెంబర్ నెల ఆఖరి వరకు పొడిగించాలి

**బుద్ధ నాగ జగదీష్**




**అనకాపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**

అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పాయకరావుపేట నర్సీపట్నం, చోడవరం, మాడుగుల పాయకరావుపేట, యలమంచిలి, అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గంలలో సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో 50శాతం మించి వెరిఫికేషన్ జరగనుందున సెప్టెంబర్ నెలాఖరి వరకు వెరిఫికేషన్ సమయం పొడిగించాలని జిల్లా ఎన్నికల ఆధికారి జిల్లా కలెక్టర్ ను తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ విజ్ఞాప్తి చేశారు. ఈనెల 21తో సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ చివరి తేదీగా ఎన్నికల కమిషనర్ ఎన్నికల అధికారులు ప్రకటించినందున పూర్తిస్థాయిలో ఏ నియోజకవర్గంలో కూడా పూర్తి కాలేదని చోడవరం నియోజకవర్గంలో 46, 49 శాతం మాడుగుల నియోజకవర్గం లో 68.88 శాతం అనకాపల్లి నియోజకవర్గంలో 69.11 శాతం, యలమంచిలి 56.46శాతం నర్సీపట్నం నియోజకవర్గం 65.69 శాతం అతి తక్కువగా వెరిఫికేషన్ పాయకరావుపేట 24.93 శాతం జరిగిందని ఈ విధంగా వివిధ నియోజకవర్గాల్లో మందకోడిగా వెరిఫికేషన్ జరుగుచున్నందున ఈ కార్యక్రమం ఇంకా పూర్తిస్థాయిలో జరగడానికి సమయపాలన అవసరం కాబట్టి సెప్టెంబర్ నెల అఖరి వరకు పొడిగించవలసిన అవసరం ఉందని అన్నారు. నూతన ఓటర్‌గా పార్లమెంట్ పరిధిలో 10,893 గుర్తించడం జరిగిందని అలాగే పేర్లు సరిదిద్దవలసిన సంఖ్య 23,376 మంది ఉన్నారని వివిధ కోణాలతో వలస వెళ్లిన వారు రెండు మూడు చోట్ల నమోదు చేయబడిన వారు ఉన్న కారణంగా పూర్తిస్థాయిలో సమగ్ర ఓటర వెరిఫికేషన్ జరగవలసి ఉన్నందున బిఎల్‌వోల పనితీరుపై రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ నిరంతరం ఉండే విధంగా ఉన్నట్లయితే త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తవుతుందని అన్ని విషయాలు పరిశీలించి సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ పూర్తవుతుందని అన్ని విషయాలు పరిశీలించి సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ సమయాన్ని పొడిగించవలసిందిగా ఎన్నికల అధికారాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కోణతాల వెంకటరావు, పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ బీసీ సెల్ నాయకులు బొడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధిపరిచిన పాఠశాల ప్రారంభించిన కలెక్టర్

**అనకాపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా పరవాడ తానం గ్రామంలో సంక్షేమ బాలికల బాలుర, వసతి గృహాల ఆ సి స్సార్ నిధులతో యూజీయా ఫార్మా లిమిటెడ ఆధుని కంచిన భావనలను జిల్లా కలెక్టర్ రవిపటాన్‌శెట్టి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్లో అభివృద్ధికి తోడుపపడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మా కంపెనీ ప్రతినిధులు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు ఫోర్ ఇన్ ఒన్ ఫ్లూ వాక్సిన్ వేయించాలి

**విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త**

వర్షాకాలం చలికాలంలో ఉష్ణోగ్రత హెచ్చుతగ్గుల కారణంగా వేగంగా నాలుగు వైరస్ లు వ్యాప్తి చెందుతాయిని పిల్లలు ఈ వైరస్‌లలో వేటి నుంచి అఇనా ఫ్లూ బారిన పడవచ్చనని మెడికవర్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు డా. ఎం ఎస్ సునీల్‌కిషోర్ చెప్పారు. చిన్న పిల్లలు వృద్ధులు కి ఫోర్ ఇన్ ఒన్ ఫ్లూ వాక్సిన్ వేయించాలన్నారు. సాధారణంగా ఫ్లూ అని పిలువబడే ఇన్‌ఫ్లు యెంజాకు నాలుగు రకాల వైరస్ లు కారణమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రపంచ ఆరోగ్య సంస్థ 6నెలల నుంచి 5సంవత్సరాలు మధ్య వయస్సు ఉన్న పిల్లలకు 50సంవత్సరాలు మధ్యవయస్సు ఉన్న పిల్లలకు అందించాలని సిఫార్సు చేస్తున్నాయన్నారు. ఏడాదికి రెండుసార్లు అంటే వర్షాకాలంలో ఒకసారి చలికాలంలో ఒకసారి అత్యధికంగా ఫ్లూ కేసులు చూస్తుంటామని ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు సంవత్సరానికి ఒకసారి ఫ్లూ టీకాలు వేయించటం ద్వారా నిరంతర రక్షణను నిర్ధారించవచ్చునన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఫ్లూ నుంచి టీకా గురించి వైద్య సలహా కోసం తమ డాక్టర్ ని సంప్రదించాలని సూచించారు.

## వరి పంట సాగుపై అవగాహన



యలమంచిలి, ఆగస్టు 18, ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో రామారాయుడుపాలెం గ్రామంలో యంత్రం ద్వారా వరి పంట సాగు చెయ్యించడం కోసం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు రోణంకి రవి ప్రకాష్ సూచనలు మేరకు రైతులకు అవగాహన కల్పించారు. ముందుగా రైతు ఏన్నుకున్న విత్తనాలు ట్రేలో బురదపోసి బురదలో విత్తనాలు వేయ్యాలి. వేసిన విత్తనాలు 25 రోజుల నుండి 30 రోజులలో నాట్లు వేసే యంత్రం మీద షీట్‌లు పెట్టి దయ్యు చేసి పట్టి కొట్టిన ప్రధాన క్షేత్రంలో తూర్పు పడమరగా యంత్రం ద్వారా నాట్లు వేయ్యాలి. ఇలా రైతు సోదరులు చెయ్యడం వలన నారుమడి ఖర్చు ఆదా అవుతుంది. మ్మొక్కలు అన్ని లైనులో సమాన దూరంలో పడడం వలన మ్మొక్కలు పిలకలు సంఖ్య సాధారణ పద్ధతిలో కంటే ఎక్కువగా వస్తుంది. దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతుంది. ఈ పద్ధతిలో సాగు చేయాలనుకుంటే మా వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని ఏడిఏ కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, చిరంజీవి మంగమ్మ ఏఈఓ దేవుడు, నూక రాజు, స్వాతి, అరుణా పాల్గొన్నారు. రైతు అంకిరెడ్డి నరసింహారావు పొలంలో నాట్లు పెట్టడం జరిగింది.

## సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా

మాధవధార, ఆగస్టు 18, ప్రభాతవార్త



సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 18న ప్రాంగణ నియామకాలు నిర్వహించబడ్డాయి. ఇందులో పలు కంపెనీలు ప్రాంగణ నియామకాలలో పాల్గొన్నారు. ఇందులో సినెర్జిస్ క్యాస్టింగ్ వారు బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులను, అపోలో రిటైల్ సంస్థ వారు డిగ్రీ విద్యార్థులను,డబ్ల్యూఎన్ఎస్ వారు బిఎస్‌సి (బిజెడ్‌సి, బైపిసి) వారిని మెడికల్ కోడింగ్‌కి గాను, డెక్కన్ కెమికల్స్ వారు బిఎస్‌సి (కెమిస్ట్రీ) వారిని వివిధ స్థానాలకి వారి వారి ప్రతిభని బట్టి ఎంపిక ఎంపిక చేసుకున్నారు. ఇందులో అన్ని కంపెనీల వారు 250 మందిని ఎంపిక చేసుకున్నారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ సీతంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించినందుకు అన్ని కంపెనీల వారికీ అభినందనలు తెలియజేశారు. మరిన్ని ప్రాంగణ నియామకాలు నిర్వహిస్తామని ఉత్తరాంధ్ర జిల్లా వాసులకు తెలిపారు. సీతం ప్రిన్సిపాల్ డా.డివి రామమూర్తి మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలు నిర్వించడం వల్ల ఎంతో మందికి ఉపాధి దొరుకుతుందని ఇంకా ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్స్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ పర్యవేక్షణలో నిర్వహించారు.

## నేడు సర్పంచు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



హుకుంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త

శోభకోటలో సర్పంచు ఉప ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్‌వి. బాబుప్రసాద్, జోనల్ అధికారి ఎస్.సంజీవరావులు పేర్కొన్నారు. శుక్రవారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శోభకోట పంచాయితీలో సర్పంచు పదవి కోసం 4వ్యక్తులు పోటీలో ఉన్నారని తెలిపారు. పంచాయితీ కేంద్రంలో పాఠశాల వద్ద మొత్తం 8 పోలింగ్ కేంద్రాలకు 24 మంది సిబ్బందితో 19 తేది శనివారం ఉదయం 7గం.ల నుంచి 1గంట వరకు ఓటింగ్ నిర్వహిస్తామని రెండు గంటల నుంచి లెక్కింపు నిర్వహించి విజేతలను ప్రకటిస్తామని తెలిపారు. శోభకోటలో మొత్తం 1319 ఓటర్లు తమ ఓటును వినియోగించుకుంటారని తెలిపారు. ఓల్డా, మఠం పంచాయితీలలో రెండు వార్డు మెంబర్లుకు ఏకగ్రీవం కాగా అలాగే బారామోసి గ్రామంలో 3వార్డు ఎన్నిక నిర్వహిస్తామని 124 మంది ఓటర్లు తమఓటునీ వినియోగించుకుంటారని వారు తెలిపారు. రూట్ ఆఫీసర్ ప్రదీప్ చంద్ర పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్వాడీ టీచర్ మృతి



హుకుంపేట, ఆగస్టు 18, ప్రభాతవార్త

మండలంలో మారేల గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ అనారోగ్యంతో మృతి చెందారు. దీనిని సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో మారేల అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న పొట్టంగి బుల్లమ్మ(50) అనారోగ్యంకి గురి కావటంతో కుటుంబ సభ్యులు విశాఖపట్నం సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సేవలు అందిస్తుండగా గురువారం సాయంత్రం మృతి చెందటంతో కుటుంబ సభ్యులు శుక్రవారం స్వగ్రామమైన మారేలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ సిబ్బంది, తోటి అంగన్వాడీ టీచర్లు గ్రామానికి చెరుకొని కన్నీటి వీడ్కోలు తెలిపారు.

## శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి, బిటి రోడ్డుకు శంకుస్థాపన

పీఎం పాలెం, ఆగస్టు 18, ప్రభాతవార్త



పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి, బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. జివిఎంసిలోని 93వ వార్డులోని నాయుడుతోట సాయిమాధవనగర్‌లోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి నుండి సాయిబాబా దేవాలయం వరకు తారురోడ్డు వేయుటకు (సుమారు రూ.20 లక్షలు) పెందుర్తి ఎమ్మెల్యే ఎ.అదీప్ రాజ్ శంకుస్థాపన చేశారు. శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ కృష్ణ కుమార్ ఆత్మకూరి, కె.రాధాకృష్ణన్, (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్), కె.బంగార్ రాజు, ఎమ్మెల్యే అదీప్ రాజ్‌కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి 93వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి త్రివేణి వరప్రసాదరావు (కన్నా) పాల్గొన్నారు. సమాజానికి శంకర్ ఫౌండేషన్ సేవలను కొనియాడుతూ కంటి సంరక్షణ నిర్వహణలో శ్రేష్ఠ దిశగా సాగుతున్న ఆసుపత్రికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని అదీప్‌రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీ వేణుగోపాల్, శాస్త్రి, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

పీఎం పాలెం, ఆగస్టు 18, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, భీమునిపట్నం మండలం ఆరోగ్యశాఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల తాటితుర్రు గ్రామాన్ని సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా పరిషత్ స్కూల్ సందర్శించి అక్కడ హెడ్ మాస్టర్‌తో సంభాషించి నులిపురుగుల దినోత్సవం మాప్ అప్ రౌండ్ లో భాగంగా మాత్రలు వేసుకోకుండాఉంటే పిల్లలకే మాత్రలు వేయించారు. తదుపరి ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ఫీవర్ సర్వే, ఈహెచ్ఆర్, ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి)లను, ఆర్ ఫ్లాగింగ్ గురించి టి.బి. ఆండోళిపించారు, హైరిస్క్ గర్భిణులను గురించి డాక్టర్ల సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎఎన్ఎంలు ఎన్‌సిడి సిడి సర్వే శతశాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు ఆభా ఐడిస్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సందర్శనకి వెళ్లినప్పుడు మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో వివరాలు నమోదు చేసి వెళ్లవలెనని ఆదేశించారు. ఈ సందర్శనలో జాతీయ ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## సీలేరు పంచాయితీ ఉప ఎన్నికలలో టిడిపి అభ్యర్థి గెలుపు తథ్యం

### నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు -గ్రామపంచాయితీల అభివృద్ధిపై కనీస దృష్టి సారించని వైసిపి ప్రభుత్వం -రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి గెలుపు వైపే ప్రజలున్నారు : పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

నూకొత్తపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త



సీలేరు గ్రామపంచాయితీలో జరిగే ఉప ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి పాంగి దశరదు గెలుపు తథ్యమని పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి అన్నారు. సీలేరు పంచాయితీ లో ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి సందర్శించి ప్రజలకు విశేష స్పందన లభించిందని గుర్తు చేశారు. నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో గ్రామ పంచాయితీల అభివృద్ధికి కనీస కృషి వైసిపి ప్రభుత్వానికి చేపట్టలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అరాచక పాలనతో దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు తీవ్రస్థాయిలో జరుగుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మంత్రులు మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా ప్రచారం చేయటం హాస్యాస్పదమన్నారు. అరాచక పాలనపై కనీస దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరుతో ప్రజల కు నిలువు దోపిడీ చేస్తున్న వైసిపి ప్రభుత్వం పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఏ చర్యలు చేపట్టిందో చెప్పాలని ప్రశ్నించారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో క్యాలెండర్‌లో ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దబ్బు పేరుతో ప్రజలను మభ్య పెడుతున్న వైసిపి ప్రభుత్వానికి 2024 సార్వత్రిక ఎన్నికలలో ఓట్ల రూపంలో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని అత్యంత మెజారిటీతో తమ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో టిడిపి కార్యకర్తలు మండల నాయకులు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



ముంచంగిపుట్టు, ఆగస్టు 18, ప్రభాతవార్త

2014 జూన్ 2కు ముందు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న అందరిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెగ్యులర్ చేస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా శుక్రవారం సాయంత్రం సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు క్షీరాభిషేకం చేశారు. గత 23 సం.గా బానిస బతుకులుగా ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను సీఎం జగన్మోహన్ రెడ్డి రెగ్యులర్ చేస్తూ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని, ఆయనకు జీవితాంతం కాంట్రాక్ట్ అధ్యాపకులు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకులు అన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తమ గుండెల్లో జీవితాంతం నిలుపుకుంటామని ఆయన చిత్రపటాన్ని ప్రతి ఇంట్లో దేవుడి తర్వాత దేవుడులా కొలుచు కుంటామని ఈ సందర్భంగా కాంట్రాక్టు అధ్యాపకులు అన్నారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాప కులు ఎన్.లక్ష్మణ కుమార్, దామోదరం, నూకరాజు కే.కోటిబాబు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో 8 మినీ, మెయిన్, ఆయా అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం : సీడీ పీవో ఎం.వరహాలమ్మ

ముంచంగిపుట్టు, ఆగస్టు 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజక వర్గ పరిధిలో ముంచింగిపుట్టు మండలంలో ఖాళీగా ఉన్న 8 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి అర్హులనుండి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు ముంచంగిపుట్టు మండల ప్రాజెక్ట్ అధికారిని ఎం.వరహాలమ్మ తెలిపారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2023 ఆగస్టు 18 నుండి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సం బంధిత ముంచంగిపుట్టు శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని సీడీ పీవో తెలిపారు. ముంచంగిపుట్టు మండలంలో జోడిగుమ్మ గ్రామంలో ఒక అంగ న్వాడీ కార్యకర్త, పాత సిందిపుట్టు గ్రామంలో ఒక కార్యకర్త, హెల్పర్, తాంగుళ గ్రామంలో మినీ కార్యకర్త, సరియా పల్లి గ్రామంలో మినీ కార్యకర్త, బాబుసాల గ్రామంలో ఆయా, చంపాపుట్టు గ్రామంలో ఆయా, మత్స్యపురం గ్రామంలో ఆయా ఇలా ముంచంగిపుట్టు మండలంలో పైన తెలిపిన గ్రామాల్లో అంగన్వాడి పోస్టు భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని సిడిపిఓ ఎం.వరహాలమ్మ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని సిడిపిఓ తెలిపారు. 2023 జూలై 1 నాటికి అభ్యర్థులు 21సం.లు పూర్తి చేసి 35సం.ల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21సం.ల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18సం.లు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారని ఆమె తెలి పారు. ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణత 50 మార్కులు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాథ, క్రెచ్, హోమ్, ప్రభుత్వ సంస్థలలో నివశించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు మౌఖిక పరీక్షకు 20 మార్కులు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుందని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారని ఆమె అన్నారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హ తలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని సిడిపిఓ ఎం.వరహాలమ్మ తెలిపారు.

## బడి విడిచిపెట్టిన పిల్లలను పాఠశాలల్లో తిరిగి చేర్పించే కార్యక్రమం ప్రారంభం

ముంచంగిపుట్టు, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాల బాలికల పాఠశాలలు 15 కలిగి ఉన్నాయని బడి విడిచిపెట్టిన పిల్లలకు డ్రా అవుట్ డ్రైవ్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏటీడబ్ల్యుఓ, మండల విద్యాశాఖ అధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో వారీగా బడి విడిచిపెట్టిన పిల్లలను గుర్తించి పాఠశాలల్లో తిరిగి చేర్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం 17న ప్రారంభం అయిందని, ఏడు నుండి పది రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల పాఠశాలలలో మండల ఎంపీడీవో తనిఖీ నిర్వహించి డ్రాప్ విద్యార్థులకు గుర్తించి కుటుంబ సభ్యులతో ఫోను ద్వారా సంప్రదించి పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. రేపటి నుండి లబ్బూరు, జోలపుట్టు లక్ష్మీపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రాంతాలలో కలిగి ఉన్న పాఠశాలలో తనికి నిర్వహిస్తున్నామని తెలిపారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర అమోఘం : ఎంఈఓ అప్పారావు

### ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



నక్కపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు శివారు తిమ్మాపురం గ్రామంలో ఉన్న కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీ యూడబ్ల్యూజే) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాయక రావుపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదర్శ విద్యాసంస్థలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ చేతుల మీదుగా జెండాను ఎగురవేశారు. ఏపీయూడబ్ల్యూజే జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఎంఈఓ అప్పారావు, ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ నల్లపురాజు రామరాజు, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరిల చేతుల మీదుగా విద్యాసంస్థల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఈ మేరకు సమాజంలో పాత్రికేయులు పాత్ర అనే అంశంపై నిర్వహించిన పోటీలో విద్యార్థులకు వారి చేతుల మీదుగా మెమొంటాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ అప్పారావు ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ రామరాజులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. నిజాయితీగా నిర్భయంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత జర్నలిస్టులకు ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా పాత్రికేయ వృత్తిలో 30సం.లు పైబడి పని చేసిన సీనియర్ల ఎన్‌వి సత్యనారాయణ, దవర సింగ్ రాంబాబు, డివి రమణ, జివిడి ప్రసాద్‌బాబు, వెలగా లోవరాజు, బివి సత్యనారాయణ, సాక్షి గణేష్ ఎం.రాజులను ఘనంగా సత్కరించారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కోరాడ చంద్రరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, కార్యద ర్శులు డి.శ్రీనివాస్ కుమార్, కుందేటి రానా, సేనాపతి లోవరాజు, ఏపీయూడబ్ల్యూజే సభ్యులు అర్జున్‌రావు, నర్సి హరిబాబు, పులిగి పెంటయ్య, వెలగ ప్రసాద్, పాము సత్యనారాయణ, ఎన్టీవీ నాగేశ్వరరావు, పిక్కి కోదండరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు రమేష్, కొవ్వూరి వెంకటేశ్వర్లు, తూము కామేశ్వరరావు, గొర్ల శ్రీను, ఐనంపూడి రామకృష్ణ రాజులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మనబాల శ్రీనును సత్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు...

నక్కపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఉపాధి హామీ పథకంలో ఉత్తమ సేవలు అందించిన కార్యక్రమంలో భాగంగా ఉప్మాక ఫీల్డ్ అసిస్టెంట్ మనబాల శీనుకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ వర్కర్‌గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్న నేపథ్యంలో శ్రీనును అధికారులు ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దేందుకూరు సీతారామరాజు, జేఈ నాగభూషణం, హౌసింగ్ ఏఈ రాజులతోపాటు మాజీ సర్పంచ్ మన బాల తాతారావులో ఉన్నారు.

## పంచాయితీ ఉప ఎన్నికపై సిబ్బందికి అవగాహనా కార్యక్రమం



ఎస్.రాయవరం, ఆగస్టు18, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు పంచాయితీ ఉప ఎన్నిక సందర్భంగా ఎన్నికల సిబ్బందికి అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జనవరిలో కొరుప్రోలు సర్పంచ్ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైన వేళ ఇరు వర్గాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికల వేళ ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టారు. కొరుప్రోలు రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో స్థానిక ఎంపిడివో రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రత్యేకాధికారి వెంకట నారాయణ మాట్లాడుతూ శనివారం ఉదయం 7గం.ల నుండి మధ్యాహ్నం 1గం వరకు ఎన్నికలు జరుగుతాయని 2గం.ల నుండి కౌంటింగ్ ప్రారంభిస్తామని, కాబట్టి అధికారులు ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని, మండలంలో కొరుప్రోలు పంచాయతీతో పాటుగా లింగరాజుపాలెం వార్డ్ మెంబరకు ఎన్నిక జరుగుతుందని, ఈ ఎన్నికలకై నక్కపల్లి, ఎస్.రాయవరం గ్రేడ్1 నుండి గ్రేడ్ 5రెవెన్యూ అధికారులను ఈ ఉప ఎన్నికలకు నియమించామని తెలిపారు. స్థానిక ఎస్ఐ ప్రసాదరావు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, 144 సెక్షన్ అమలులో ఉండడం వల్ల బైండోవర్ కేసులు నమోదు చేశామని, గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. లింగరాజుపాలెం ఆర్వో వర్మ, పంచాయితీ కార్యదర్శి రామలక్ష్మి, దార్లపూడి పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల వైద్యుడు తిరుమలరావు ఆకస్మిక మృతి



ఎస్.రాయవరం, ఆగస్టు18, ప్రభాతవార్త

పేదల వైద్యుడిగా పేరొందిన పాలిక తిరుమలరావు ఆకస్మిక మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శుక్రవారం కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అడ్డురోడ్డులో డా.తిరుమల రావు ప్రాథమిక వైద్యం చేస్తూ పేదలకు సేవలందిం చేవారు. గడచిన నలభై సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఆయన తన వైద్య సేవలను అందించారు. ఏ సమయంలోనైన ఆయన తలుపు తట్టితే ప్రాథమిక చికిత్సను అందించే వారు. తన కష్టానికి తగిన ఫలితం ఇచ్చిన ఇవ్వకపోయినా తనవంతు బాధ్యతను ఆయన నిర్వర్తించేవారు. ఆయన హస్తవాసితో ఎంతో మంది కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్ళకుండా నయం చేసుకుని వెళ్ళేవారంటే అతిశయోక్తి కాదు. ఈయన మండలస్థాయి ఆర్ఎంపిల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. గత ఆరు నెలలుగా ఆయన అనారోగ్యం పాలవడంతో విశాఖలో చికిత్స పొందుతున్నారు. గురువారం సాయంత్రం ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆయన భార్య రాణి తెలిపారు. ఆయన మృతి పట్ల ఆయన అభిమానులు, స్థానికులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## 144 సెక్షన్ అమలు : సిఐ జిఎన్ అప్పన్న

ఎస్.రాయవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలంలో జరుగుతున్న ఉపఎన్నికల వేళ 144 సెక్షన్ అమలులో ఉన్నదని,హద్దు మీరి ఎవరైనా ప్రవర్తిస్తే అరెస్టులు తప్పవని నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఎన్.అప్పన్న హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం సర్పంచ్ ఉపఎన్నిక జరుగుతున్న కొరుప్రోలులో పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు. పోలింగ్ బూత్‌నకు రెండు వందల మీటర్ల లోపు ఎవరూ ఉండరాదన్నారు. పోటీలో నిలబడిన అభ్యర్థి, ఓటరు తప్ప ఇతరులు పోలింగ్ బూత్‌లోకి అనుమతించరాదన్నారు. ఏజెంట్‌గా వెళ్ళే వారు ఐడెంటిటి చూసి పంపించాలని, పలుమార్లు మార్పిడి చేయరాదని సూచించారు.ఏజెంట్ల మధ్య ఏమైనా వాదులాటలు జరిగితే పోలింగ్ అధికారి చెప్పిన విధంగా చేయాలని సూచించారు. పోలింగ్ బూత్‌లోకి వాటర్ బాటిల్ డ్రింకు బాటిల్ తదితర ద్రవ పదార్థాలను అనుమతించరాదన్నారు. అధికారులెవరైన ఎన్నికల పాస్ ఉన్న వారినే లోనికి అనుమతించాలన్నారు. త్రాగుబోతులెవరైన గొడవ చేస్తే అరెస్టు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరగరాదని హెచ్చరించారు. ఈయన వెంట స్థానిక ఎస్ఐపి ప్రసాదరావు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన పేట వైకాపా నాయకులు



నక్కపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

టిటిడి మాజీ చైర్మన్ ఉత్తరాంధ్ర వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిని విశాఖపట్నం వైఎస్సా ర్సీపీ ప్రధాన కార్యాలయంలో పాయకరావు పేట నియోజక వర్గానికి చెందిన వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా గురువారం రాత్రి కలిశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డిని సత్కరించారు. నియో జకవర్గానికి సంబంధించిన పలు విషయాలు ఆయనతో చర్చించారు. ఆయన కలిసిన వారిలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర డైరెక్టర్ వీసం రామకృష్ణ, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, వైకాపా జిల్లా కోశాధికారి బోలిశెట్టి గోవిందు, వేంపాడు, గుడిచర్ల పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మణి), పొడగట్ల పాపారావులు ఉన్నారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తొలి శుక్రవారం ఘనంగా పూజలు

నక్కపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త



నిజ శ్రావణమాసం తొలి శుక్రవారం నక్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వున్న అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆలయాల్లో వున్న అమ్మవారిని మహిళా భక్తులు దర్శించుకున్నారు. నక్కపల్లి వారపు సంత, ఉపమాక, బంగారమ్మపేట, గొడిచెర్ల గ్రామాల్లో వున్న అమ్మవారి ఆలయాలు భక్తులతో రద్దీగా కన్పించాయి. ఆలయాల్లో అర్చకులు భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు.

## పాయకరావుపేట వైకాపా ఎన్నికల పరిశీలకులుగా తిప్పల గురుమూర్తి రెడ్డి : ఎమ్మెల్యే బాబురావుతో చర్చ



నక్కపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గానికి వైకాపా ఎన్నికల పరిశీలకులుగా పార్టీ అధిష్టానం గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డిని నియమించారు. నూతనంగా పరిశీలకులుగా ఎన్నికైన గురుమూర్తి రెడ్డి పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావును ఎస్.రాయవరం మండలం శ్రీపతి రాజు వ్యవసాయ క్షేత్రం వద్ద శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలను ఆయనతో చర్చించారు. అనంతరం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, నక్కపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సింహాచల దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, బీసీ సంఘం నాయకులు గొర్ల బాబురావు, యువ నాయకుడు సురకాసుల గోవిందు, లోడగల చంద్రరావుతోపాటు శ్రీపతి రాజు ఉన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పేదలను ఆదుకుంటాం : పెదపాడు అమ్మాజీ



నక్కపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఎస్‌సి నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టిలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకుంటామని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపాడు అమ్మాజీ అన్నారు. శుక్రవారం ఆమె నక్కపల్లి వైకాపా కార్యాలయం వద్ద రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఆదరిస్తాయని ఆస్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో విజయ కేతనం ఎగుర వేస్తామని అమ్మాజీ తెలిపారు. ఇందులో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం పర్యటించి కార్పొరేషన్ ద్వారా దళిత సోదరులకి ఏ ఏ అవకాశాలు ఉపాధి పనులు కల్పించాలనే దానిపై తెలుసుకోవడం జరుగుతోందని ఆమె అన్నారు. వీసం రామకృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు గంట తిరుపతిరావు, సాదిరెడ్డి శ్రీను, తల్లా భార్గవ్, మన బాల తాతారావు, దేవవరపు వెంకట సత్తయ్య ఆమె కలిశారు.

## పవన్ దృష్టికి పైపు లైన్లు సమస్య.. పవన్ కలిసిన మత్స్యకారులు

నక్కపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త



ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలను సముద్రంలోకి విడిచిపెట్టే ప్రక్రియలో భాగంగా నూతనంగా నెలకొల్పే పైపులైను ప్రక్రియను నిలుపుదల చేయాలని సుమారు 620 రోజులుగా మత్స్యకారు జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాట విషయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి మత్స్యకార నాయకులు తీసుకువెళ్లారు. జనవాని కార్యక్రమంలో భాగంగా కంపెనీ వేస్తున్న కొత్త పైపులైన్ తొలగించాలని వాటికి భవిష్యత్తులో అనుమతులు ఇవ్వకుడదని, అలాగే మా గ్రామానికి సంభందించిన 400 ఏకరాల ఉప్పుటేరులో వ్యర్థ జలాలను వదలకూడదని, 620 రోజుల నుంచి మత్స్యకారుల చేస్తున్న మహా శాంతియుత ధర్నా పరిస్థితులను వివరించారు. నియోజకవర్గానికి వచ్చేసరికి మత్స్యకారుల ఔషధ పరిశ్రమపై చేస్తున్న న్యాయ పోరాటానికి పవన్ కళ్యాణ్ వచ్చి చూడాలని కోరగా పాయకరావుపేట నియోజకవర్గం వారాహి యాత్రకు వచ్చేటప్పుడు తప్పకుండా వస్తానని మత్స్యకారులకు మాటిచ్చారు. ఆయనను కలిసిన వారిలో జనసేన పార్టీ విశాఖపట్నం (రూరల్) ప్రోగ్రాం కమిటీ మెంబర్ ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీక్కి స్వామి, గోశల సోమేశ్వరరావు, వాసపల్లి నూకరాజు, చింతకాయల శ్రీను ఉన్నారు.

## ప్రయారిటీ కేసుల్లో న్యాయస్థానంలో ముద్దాయిలకు శిక్ష పడేంతవరకూ అధికారుల మోనిటరింగ్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసులో న్యాయస్థానంలో ట్రయిల్‌కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ఉన్నతాధికారులు ప్రతీ కేసును పూర్తి మోనిటరింగ్ చేయడం జరుగుతుందని సీపీ త్రివిక్రమ వర్మ అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రయారిటీ కేసుల నందు ట్రయిల్ షెడ్యూల్ కోర్ట్ ఇచ్చిన తర్వాత విట్ నెట్, ముద్దాయిలను ప్రొడ్యూస్ చేసి విట్ నెస్‌కు బ్రీఫ్ చేయటంతో పాటూ వారి వైపు నిలబడి, ధైర్యం చెప్పి, సాక్ష్యం చెప్పించడం వల్ల కేసు త్వరగా ట్రయిల్ అవుతుందన్నారు. ఇటీవల నిందితుడు 14 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడటంతో, పోక్సో యాక్ట్ కింద వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా నేరం రుజువు కావడంతో ముద్దాయికు 3ఏళ్ల జైలు శిక్ష, రూ.6వేలు జరిమానా విధించారని అన్నారు. డి.జి.పి అదేశాలను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్‌కు వచ్చి కన్విక్షన్ పడితే ప్రజలలో నేరం చేయడానికి భయం వస్తుందని, ప్రతీ ఉన్నతాధికారికి 5 కేసులు మోనటరింగ్ చేసే విధంగా 630 కేసుల వరకు ప్రయారిటీ కేసులను తీసుకొని షెడ్యూల్ వేసుకొని వాయిదా వేయకుండా, నిర్లక్ష్యం చేయకుండా 13 కేసులు కన్విక్షన్ రావటం జరిగిందన్నారు. 5 కేసులు ప్రొడ్యూస్ చేయడం జరిగినదని, పోలీస్ సిబ్బంది కేసుల పట్ల చర్యలు తీసుకుంటున్నారనడానికి ఒక నిదర్శనమన్నారు. 304ఏ, 307, 354, 379, 380 సెక్షన్స్ ట్రయిల్, కన్విక్షన్ రావటం జరిగింద న్నారు. డి.జి.పి ప్రత్యేక చొరవతో గత మూడు సంవత్సరాల నుండి ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్‌కు వచ్చి కన్విక్షన్ పడేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ తెలియజేసారు.

## వైఎస్సార్‌సీపీకి విశేషంగా పెరిగిన ప్రజాదరణ

7వ పేజీ తరువాయి

ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసినా దింపుడు కల్లం ఆశలతో చంద్రబాబునాయుడు ప్రజలకు ఏవేవో మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై కుట్రలు చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లోనూ 2019కి మించి ఎక్కువ సీట్లు గెలిచి వైఎస్సార్సీపీ విజయదుందుభి మోగిస్తుందని అన్నారు. చంద్రబాబు ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా వైఎస్సార్సీపీ ఒంటరిగా పోటీ చేసి గత ఎన్నికల్లో గెల్చుకున్న సీట్లకంటే ఎక్కువ గెలిచి టిడిపికి గుణపాఠం చెబుతుమన్నారు. చంద్రబాబు విజన్ 2047 పేరుతో భవిష్యత్తు ప్రణాళిక ప్రకటించుకొన్నారని చెప్పారు. తానిచ్చే తాయోత్తును 45 రోజులపాటు పూజ గదిలో ఉంచి ఏ ఆపద వచ్చినా తనను తల్చుకోవాలని చెప్పడం వింతగా లేదా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రజలు తెలివిలేని వారని భ్రమిస్తున్నారా,, లేకా మానసిక సమస్యల వల్ల ఇలాంటి పరస్పర విరుద్ధ ఆలోచనలు వస్తున్నాయా అని చంద్రబాబుని ప్రశ్నించారు.... జన్‌ఔషధి కేంద్రాలను 10వేల నుంచి 25వేలకు పెంచడం ద్వారా దిగువ మరియు మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వారికి సరసమైన ధరలకే మందులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. దేశంలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో జన్‌ఔషధి కేంద్రాలను ప్రారంభించాలని కేంద్రాన్ని కోరుతున్నట్టు చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా కేంద్రాసుపత్రి వరకు జన్‌ఔషధి కేంద్రం ఉండాలని ఆయన అన్నారు.

## ఆరిలోవలో రోడ్ల విస్తరణపై నగర మేయర్, కమిషనర్ ఆరా

ఆరిలోవ, ఆగస్టు 18, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డులో రోడ్ల విస్తరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం వారిరువురూ రెండవ జోన్ 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవ పార్వతినగర్, బాలాజీ నగర్, తోటగరువు జంక్షన్, రవీంద్రనగర్ ఓల్డ్ డైరీ ఫారం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు, అంబేద్కర్ విగ్రహం నుంచి పెదగదిలి జంక్షన్ వరకు, తోటగరువు నుంచి రవీంద్రనగర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేయుటకు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఆరిలోవ ప్రధాన రహదారి, గ్రీన్ బెల్ట్ ఏరియాలో ఆక్రమణలు తొలగించాలని ఆరిలోవ ప్రధాన రహదారిలో గెడ్డలపై కల్వర్టులు, వంతెనలు విస్తరణ పనులు చేపట్టాలని, వివేకానంద పార్కు ఆధునికరణ కొరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరిలోవ ప్రాంతంలో రోడ్డు కిరువైపులా ఉన్న ఆక్రమణలు, భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారిని సునీతను ఆదేశించారు. పెదగదిలిలో ఫుట్ పాత్ పనులు, భూగర్భ డ్రైనేజీ పనులను సంబంధిత కాం ట్రాక్టర్‌తో మాట్లాడి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని పర్యవేక్షక శ్యాంసన్ రాజును ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాని ఇంజనీర్ రవిక్రిష్ణంరాజు, ప్రధాన వైద్యాధికారి డా॥ నరేష్‌కుమార్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఏఎంఓహెచ్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీరు మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రాజకీయ నాయకుడు కాదు.....ఆయన బిజినెస్ మేన్

7వ పేజీ తరువాయి

వెళ్తున్నాయన్నారు. బ్రిటీష్ హయాంలో కంటే తీవ్రంగా విభజించి పాలిస్తున్నారని ఉదాహరణగా మత్స్యకారుల మధ్య ఏ విధంగా గొడవలు జరుగుతున్నాయి అవి తన నోటీస్‌కి వచ్చాయని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందన్నారు. చిన్న ఉదాహరణ చెబుతాను అని ఒక బార్ వద్దే మూడు మర్డర్లు జరిగాయి అంటే విశాఖ పోలీస్ ఎలా ఉందో ఆలోచించండన్నారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఉంది యువత చాలా అన్యాయం అవుతుందన్నారు. ఆడపిల్లలు మిస్సింగ్ అవుతున్నారని చెబుతూనే వున్నాను దాని గురించి ప్రభుత్వం కానీ పోలీసు యంత్రాంగం కానీ సమీక్షించాలని కోరాను అని అన్నారు అయిన పోలీసులు మాత్రం ప్రభుత్వ ఆధీనంలో వుండి పనిచేస్తున్నారన్నారు. జగన్ దోపిడికి సామాన్యుడు ఎలా బతుకుతాడు అని ఆరోపించారు. అరుకు చుట్టుపక్కల ప్రాంతాలలో సహజ వనరులను అడ్డగోలుగా దోచుకుంటున్నారన్నారు. పర్యావరణ సంబంధించి వనరులను దోచేశారు. ఒక రాజధాని లేనప్పుడు మూడు రాజధానుల ఏమిటి అని ప్రశ్నించారు. 30వేల ఎకరాలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా వున్నప్పుడే కొనేసారు. ఈ నేపథ్యంలో 350 నుంచి 370 వరకు పిటీషన్లు వచ్చాయి. అందులో ఎక్కువగా భూములు దోచేశారు అని వివరించారు. రోడ్డు రేంజ్‌లు ఎక్కువగా వుందన్నారు. ఉదాహరణగా రోడ్డు మీద వెళుతున్న భార్యాభర్తల మీద జులం చేశారని అన్నారు. ఇటువంటి కేసులు బయటకు తీసుకురావడానికి మీడియ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు, యువత ఒక రకంగా ఆలోచిస్తున్నారు కానీ, ఉత్తరాంధ్ర నాయకులు మరొక రకంగా ఆలోచిస్తున్నారు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధికి బలమైన సహజవనరులు వున్నాయి లేట్రాయిట్ పేరుమీద బాక్ సైట్ తవ్విస్తున్నారు. గ్రీన్‌ట్రిబ్యునల్‌ని ఖాతార్ చేయరు. అడ్డగోలుగా దోచేస్తున్నారు. వైసీపీ నాయకులు తో పాటు వారి పిల్లలు కూడా భాగస్వాములవుతున్నారని తెలిపారు. నాతావరం మండలంలో గిరిజనుడు పేరుతో గనుల తవ్వకాలు చేశారు. ప్రభుత్వాలు మారిపోవడంతో మరల లక్ష్మణరావు పేరున మరల తవ్వకాలు మొదలుపెట్టారన్నారు. విశాఖ జిల్లాలో 6 లేట్రాయిట్ వుంటే అందులో 5 మూతపడిపోయాయి కానీ ఒకటే పనిచేస్తుందని దానిని ద్వారా మైనింగ్ జరుగుతుందన్నారు. రియల్‌ఎస్టేట్ దందా ఎక్కువ అయ్యిందని అన్నారు. ముఖ్యమంత్రి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు అని అన్నారు. క్రిమినాలిటీని పెంచుతున్నారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నామని చెబుతూ దోచేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని కిందకు దించే ప్రయత్నం చేస్తాం. భవిష్యత్తులో ఏ రూపం తీసుకున్నా ప్రతి వారిని ప్రజలకు జవాబుదారి చేస్తాము అని హెచ్చరించారు. ప్రతి పార్టీలలోని అవకతవకలు వుంటాయి కానీ నాకు పాలసీ నచ్చనప్పుడు ప్రధాని విషయమే మాట్లాడను. నేను ఎవరినైనా వ్యతిరేకిస్తాను.

## గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ 2023

7వ పేజీ తరువాయి

గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్‌కు సన్నాహకంగా విశాఖ పోర్టు ఆధారిటీ ఈనెల 23న విశాఖలోని నోవాటెల్‌లో రోడ్డు షోను నిర్వహించనుంది. ఇందులో షిప్పింగ్ ఏజెంట్లు వ్యాపారులు పోర్టు భాగస్వాములు పిపిపి ఆపరేటర్లు మారిటైం బోర్డు సభ్యులు పాల్గొంటారు రోడ్ షోలో భాగంగా మారీటైం సెక్టార్‌లో ఉన్న విస్తరమైన అవకాశాలను చర్చించనున్నారు. ఢిల్లీలో జరిగే గ్లోబల్ మారీటైం ఇండియా సమ్మిట్ ప్రధాని నరేంద్ర మోడీ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ సమ్మిట్‌లో విశాఖ పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్తు ప్రణాళికలు పోర్టు ప్రత్యేకతలు పెట్టుబడుల అవకాశాలు వ్యాపార అవకాశాలు వంటి అంశాలను వివరించేలా విశాఖపట్నం పోర్టు స్టాలను ఏర్పాటు చేయనుందన్నారు.

## పశ్చిమ నియోజకవర్గం రైల్వే శాఖతో ముడిపడి వున్న సమస్యలపై జాయింట్ కలెక్టర్‌ను కలిసిన ఆడారి

7వ పేజీ తరువాయి

విశ్వనాధన్‌ను పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ కలిశారు. రైల్వే శాఖతో ముడిపడి ఉండడంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఏళ్ల తరబడి ప్రజలు ఇబ్బందులు పడుతునానరని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌కు ఆయన వివరించారు. ప్రధానంగా మౌలిక సదుపాయాలు కల్పించుకోవడానికి అవకాశం లేకపోవడం వలన అవస్థలు పడుతున్నారని వివరించారు. ఈ సమస్యపై దృష్టి సారించి పరిస్థితిని మెరుగుపరచాలని ఆయన సందర్భంగా జాయింట్ కలెక్టర్‌ను కోరారు. అనంతరం పలు సమస్యలు విన్న ఆయన స్పందించి రైల్వే అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ రైల్వే శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్‌యార్డ్ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

### గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి శుక్రవారం 86వ వార్డు డాక్‌యార్డ్ సచివాలయం పరిధిలోని రాజీవ్ నగర్‌లో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అదనపు కార్యదర్శి 86వ వార్డు వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజువాక వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు జిల్లా కార్యదర్శి చేగొండి శ్రీనివాసరావు జెసిఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్ర రాజు సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, బాలకృష్ణ వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మల కన్వీనర్లు రాజ్యలక్ష్మీ, పత్తిపాటి శ్రీనివాసులు నజీర్, కాసిం, గణేష్ వరలక్ష్మీ, యోహాను హారీష్‌వర్మ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఏపీఈ ఆర్సీ క్యాంప్ కార్యాలయం ప్రారంభం

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి క్యాంపు కార్యాలయాన్ని విశాఖలోని ఏపీఈపీడీసీఎల్ ప్రధాన కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో ఏపీఈఆర్సీ సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్ పీ వెంకట్రామరెడ్డి ఏపీఈపీడీసీఎల్ సిఎండి పృధ్వీతేజ్ ఇమ్మడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉభయ గోదావరి జిల్లాల విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండేందుకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇకపైన కమిషనర్‌కు సంబంధించిన విచారణలతో పాటు వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకొనేందుకు అవసరమైన సమావేశాలు కూడా ఈ క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఏపీట్రాన్స్కో ఏపీ డిస్కమ్స్ సమర్పించిన రిసోర్స్ ఇన్వెస్ట్మెంట్ ప్లానుకు సంబంధించిన 5వ 6వ కంట్రోల్ పీరియడ్ పై ఈపీఈఆర్సీ శనివారం ఉదయం ఈ క్యాంపు కార్యాలయంలోనే విచారణ కార్యక్రమాన్ని నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ డైరెక్టర్ డి చంద్ర, బి.రమేష్‌ప్రసాద్, ఎవివి సూర్యప్రతాప్ సిజిఆర్ఎఫ్ చైర్‌పర్సన్ బి సత్యనారాయణ, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఏవి ఎల్ ప్రసన్నకుమార్ సీజీఎంలు వి విజయలలిత, డి సుమన్‌కళ్యాణ్ అచ్చిరవికుమార్, ఓ సింహాద్రి ఎస్ మసిలామని జె శ్రీనివాసరావు, బి రామచంద్రరావు, ఎం రవీంద్ర పి శ్రీనివాస్ కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కన్వీనర్ల విస్తృత క్షేత్రస్థాయి సేవలు

7వ పేజీ తరువాయి

అధినేత న్యాయం చేస్తారన్నారు. అందులో భాగంగానే 10 లక్షల బీమా సౌకర్యం కలగజేస్తున్నారని మంత్రి తెలిపారు. నాలుగు సంవత్సరాల కాలంలో జగన్ ప్రభుత్వ 2.5 కోట్ల మందికి సంక్షేమ పథకాలు అందించేందుకు 4.6 లక్షల రూపాయలు ఖర్చు చేసింది వ్యవసాయ రంగంలో గణనీయమైన వృద్ధిరేటు సాధించిందని నాడు-నేడు ద్వారా 37 వేల ప్రభుత్వ పాఠశాలకు సరికొత్త రూపనిస్తూ ఆధునాతనంగా తీర్చిదిద్దామని ఆరోగ్య రంగా సదుపాయాలలో భాగంగా 1500 పైచిలుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు క్లీనిక్ అధునాతనంగా తీర్చిదిద్దాబడ్డాయని 17 వైద్య కళాశాలలు నిర్మాణం అవుతున్నాయని దేశంలోని రెండో స్థానంలో కోవిడ్ డోసులు వేగంగా అందించామని మహిళకు 50 శాతం రిజర్వేషన్ కల్పించి గ్రామ వార్డు సచివాలయాలు స్థానిక సంస్థల్లో మహిళా ప్రాతినిధ్యం 55 శాతం నమోదు చేశామని గడిచిన నాలుగేళ్లలో 11500 కిలోమీటర్ల రహదారులను నిరి ్మంచి రికార్డు సృష్టించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు ఊరుకుటి అప్పారావు నాలుగు మండలాల కన్వీనర్లు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## జనవాణిలో పవన్ కళ్యాణ్‌ను కలిసిన ముదపాక దళిత రైతులు

7వ పేజీ తరువాయి

యంత్రాంగం సమక్షంలో జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ భూములలో సుమారు రూ.వెయ్యి కోట్ల కుంభకోణం జరిగినట్టు రైతులు చెప్పారు. ముదపాక ల్యాండ్ పూలింగ్ పేరుతో వైసీపీ ఎమ్మెల్యే అండదండలతో 137 ఎకరాల 61 సెంట్ల భూమికి రెవిన్యూ సిబ్బంది వైసీపీ బినామీ పేర్లమీద రెవెన్యూ సిబ్బంది ఎల్ ఓ పీసీ (ల్యాండ్ పూలింగ్ ఓనర్ సర్టిఫికేట్స్)తయారు చేసి ఇచ్చారని తెలిపారు. భూములలో నిజమైన రైతల పేర్లను తొలగించి వైసీపీ బినామీలకు ల్యాండ్ పూలింగ్ ఓనర్ సర్టిఫికేట్స్ ఇచ్చేస్తూ పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు ఫోటోలో దిగారని ఆ ఫోటోను రైతులు చూపించారు భూకబ్జాదారుడు భూ బకాసురుడు నడింపల్లి వెంకట రామరాజు సంతృప్తి పరిచే విధంగా అక్కడ జిల్లా యాంత్రాంగం స్థానిక ఎమా ్మర్వో ఎమ్మెల్యే పనులు చేస్తూ అనునిత్యం పేద రైతులమయిన తమ బతుకులతో ఆడుకుంటున్నారని వాపోయారు. వైసీపీ నేతల అరాచకాలు తట్టుకోలేక తామంతా హైకోర్టును ఆశ్రయించామని ఇరువురి వాదోపవాదాలు విన్న కోర్టు రైతులకు స్టేటస్ కో ఆర్డర్ ను ఇచ్చిందని తెలపారు. అయిన సరే ఎమ్మెల్యే అండదండలతో పోలీస్ యాంత్రాంగాన్ని వాడుకుని రెవిన్యూ అధికారులు కోర్ ్ట ఆర్డర్ ఆర్డర్‌ను దిక్కరించి భూములపై పనులు చేయిస్తున్నారని బోరుమన్నారు. తామంతా వెళ్లి అడిగితే విధులకు ఆటంకం కలిగిస్తున్నారని తప్పుడు కేసులు పెడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో హైకోర్డులో రెవిన్యూ యంత్రాంగంపై కంటెంప్ట్ వేశామని అయిన సరే జిల్లా కలెక్టర్ ఏమాత్రం భయపడకుండా పనులు చేయుస్తాన్నారని చెప్పారు. చేసేది లేక మరల కోర్టులో పిటిషన్ పెడితే కోర్టు అడ్వకేట్ కమిషన్‌ను నియమించిందన్నారు. అడ్వకేట్ కమిషన్ పరిశీలించిన తర్వాత మ్యాప్‌లు రికార్డులు మార్చేసి పనులు చేయిస్తున్నారని దీనిపై మరల కోర్టులో పిటిషన్ వేశామన్నారు. స్పందించిన పవన్ కళ్యాణ్ తప్పకుండా ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి సారిస్తామని బాధిత రైతులకు హామీ ఇచ్చారు.

## సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట

### - వచ్చే నెల నుంచి సిబ్బంది సంక్షేమ దివాస్ - సమస్యలుంటే నిరభ్యంతరంగా తెలియజేయండి : పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)



వచ్చే నెల నుంచి ప్రతి మూడవ శుక్రవారం సిబ్బంది సంక్షేమ దివాస్‌ను నిర ్వహిస్తున్నట్టు పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన నగర అర్మడ్ రిజర్వు గ్రౌండ్ సిబ్బంది కవాతును పరిశీలన చేసి, అనంతరం నగర పోలీస్ సిబ్బందికి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమ దివాస్‌కు డిసీపీలు, ఏడిసిపీలు, ఏసీపీలు, ట్రాఫిక్ అధికారులు హాజరవుతారని శాఖా పరమైనటువంటి అంశాలలో ఏదైనా



సమస్యలు ఉంటే గ్రీవెన్స్‌లో నిరభ్యంతరంగా తెలియ జేయవచ్చని అన్నారు. సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సదరు సమస్య పట్ల సత్వరమే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది ఎప్పుడూ శారీరకంగా మానసికంగా ధృడంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఇంత తీరిక లేని సమయంలో కూడా ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలీస్ మెన్ హోమ్‌ను పూర్తిగా కొత్త పరుపులు, బెడ్ షీట్స్, కొత్త ఫ్యాన్లు మొత్తం కొత్త పెయింటింగ్‌తో పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని పోలీస్ కో-ఆపరేటివ్ స్టోర్‌ను కూడా విస్తరిస్తున్నట్టు తెలిపారు. పోలీస్ కల్యాణ మండపం కూడా బాగా పాతగా ఉందని, ఏపీ వంటి సౌకర్యాలు కల్పించి కల్యాణమండపం ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఆధునీకరిస్తామని తెలిపారు. శుక్రవారం పోలీసుల కోసం నిర్వహించిన గ్రీవెన్స్‌లో 10 మంది నగర పోలీస్ సిబ్బంది తమ సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏడీసీపీ (అడ్మిన్) ఎం.ఆర్.కే.రాజు, ఏడీసీపీ (ఎస్‌బి) ఈ.నాగేంద్రుడు, ఏడీసీపీ (ఏఆర్) కే.సుబ్రహ్మణ్యం, ఏసీపీలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దరఖాస్తు చేసిన ఈ ప్యాక్ డ్యూరబుల్

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఈ ప్యాక్ డ్యూరబుల్స్ లిమిటెడ్ తమ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాసెక్టస్నఇ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా వద్ద దాఖలు చేసింది. రూమ్ ఎయిర్ కండీషనర్ ఒరిజినల్ డిజైన్ తయారీదారులు ఈక్విటీ షేర్లు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని 400 కోట్ల వరకు ఈక్విటీ షేర్‌ల తాజా ఇష్యూ 13,067,890 వరకు ఈక్విటీ షేర్‌లను ఆఫర్ ఫర్ సేల్ కు అందుబాటులో ఉంచింది. కంపెనీ తాజా ఇష్యూ నుంచి వచ్చే నికర ఆదాయాన్ని తయారీ సౌకర్యాల విస్తరణ, ఏర్పాటు కోసం మూలధన వ్యయం కోసం ఉపయోగించాలని ప్రతిపాదిస్తుంది. కంపెనీ నిర్దిష్ట బకాయి రుణాలు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల రీపేమెంట్ లేదా ముందస్తు చెల్లింపు కోసం వినియోగించనున్నారని ఈ ప్యాక్ డ్యూరబుల్ ప్రతినిధి వెల్లడించారు.

## ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట ్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరఎరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

## 12వవార్డు సభ్యుల స్థానాలకు ఉప ఎన్నికలో సత్తాచాటి 12స్థానాలు తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవం

ముంచంగిపుట్టు, ఆగస్టు 18, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం బూసుపుట్టు, కుమడ, లక్ష్మీపురం మూడు పంచాయితీలు 12వ వార్డు సభ్యుల ఉప ఎన్నికలో సత్తా చాటి 12 వార్డు సభ్యుల స్థానాలకు ఏకగ్రీవంగా తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది గత స్థానిక ఎన్నికల్లో ఎన్నికలు నిలిపివేసిన పంచాయితీ వార్డుల్లో బూసి పుట్టు పంచాయితీ 8 వార్డులు కుమ్మడ పంచాయితీ 3 వార్డులు లక్ష్మీపురం పంచాయితీ 1 వార్డు మొత్తం 12 వార్డులకు గాను తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఎన్నికయ్యారు. ఎన్నికైన డిక్లరేషన్ పత్రాలను ఎన్నికల అధికారి అయిన ఆర్ఓఈఓపిఆర్‌డి వారి చేతుల మీదగా అభ్యర్థులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఆదరించి గెలిపించిన పంచాయితీ వార్డు ప్రజలను రుణపడి ఉంటామని ఆయా పంచాయితీల్లో సమస్యలు పరిష్కారం కొరకు ప్రజల తరపున పోరాడు తామని ఇదే ఉత్సాహంతో రాబోయే 2024 ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలిపించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలనీ వైసీపీ ప్రభుత్వానికి ప్రజాదరణ తగ్గడానికి పంచాయితీ ఉప ఎన్నికలే నిదర్శమని అన్నారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరుకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు మండల అధ్యక్షులు కిల్లో బలరాం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆడి కటియ తిరుపతిరావు మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో మండల టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధులు పెనుమాల చిరంజీవి చిన్ని బాబు మండల సీనియర్ నాయకులు గంగాధరం సిబిఎన్ కూడా సుబ్రహ్మణ్యం, చెండ గోపాల్ గురుమూర్తి నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు కిముడు సూరిబాబు కంచం మిన్నారావు వంతల బొంజన్న కిముడు ముత్యాలమ్మ పాంగి పల్లాయి కిముడు లలిత కుమారి కిల్లో వంచు కిముడు లక్ష్మి గిర్లియ కొమ్ము లైచోణ్ వంతల దేవో మఠం రాజేశ్వరి కిల్లో చిన్నమ్మ నరేష్ రాము పాల్గొన్నారు.

## చట్టాలు హక్కులపై విద్యార్థులకు జడ్జి శివకిరణ్ అవగాహన



పాడేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ జిల్లా, పాడేరు మండల కేంద్రంలో గల శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్ర మోన్నతి పాఠశాలలో పాడేరు ప్రథమ శ్రేణి జుడిషియల్ కోర్ట్ మేజిస్ట్రేట్ ఎం.శివ కిరణ్ సందర్శించి విద్యార్థులు, చట్టాలు హక్కులపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాథమిక హక్కులు ప్రాథమిక విధులు గురించి జడ్జి వరించారు. ముందుగా పాఠశాల ప్రాంగణాన్ని సున్నితంగా పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. మండల న్యాయ సేవధికార సంస్థ సభ్యులు తమర్భ ప్రసాద్ నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోర్ట్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 1080 లీటర్ల నాటుసారా స్వాధీనం, ఆటో మూడు స్కూటీలు సీజ్, ఏడుగురు అరెస్ట్, మరో ఐదుగురిపై కేసు నమోదు

పాడేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

జిల్లా టాస్క్‌ఫోర్స్, ఎస్.ఈ.బి దాడుల్లో 1080 లీటర్ల నాటుసారా స్వాధీనం, ఆటో మూడు స్కూటీలు సీజ్, ఏడుగురు అరెస్ట్, మరో ఐదుగురిపై కేసు నమోదు చెందినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏ.ఈ.ఎస్ డి.వి. జి.రాజు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం వేరు వేరు ప్రాంతాల్లో జిల్లా టాస్ఫోర్స్, ఎస్.ఈ.బి జరిపిన దాడుల్లో వేయి ఎనభై లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. పాడేరు మండలం చింతలవీధి వద్ద ముందస్తు సమాచారం మేరకు మాటువేయగా పెదబయలు మార్గం నుండి వస్తున్న 1060 లీటర్లు సారా పట్టుబడింది, మరో ఘటనలో పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో స్కూటిపై 20 లీటర్లు సారాతో ఒకరిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. పట్టుబడ్డ ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏ.ఈ.ఎస్ డి.వి.జి.రాజు తెలిపారు. ఈ దాడుల్లో సిఐ కూర్మారావు, ఎస్సై వీర్రాజు, సిబ్బంది శ్రీనివాస్, భీమలింగేశ్వరరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎల్‌లో గోదావరి టైటాన్స్ విక్టరీ

### రెండో సారి విజయం -మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన బ్యాట్స్మెన్ హేమంత్ రెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డా.వైఎస్సార్ ఏసీఏ విడిసియే క్రికెట్ స్టేడియంలో ఏపీఎల్ సీజన్-2 మ్యాచ్‌లో భాగంగాలో శుక్రవారం సాయంత్రం బెజవాడ టైగర్స్, గోదావరి టైటాన్స్ జట్లు తలపడ్డాయి. 7వికెట్ల ఆధిక్యంతో గోదావరి టైటాన్స్ ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది. తొలత టాస్ గెలుచుకున్న గోదావరి టైటాన్స్ ఫీల్డింగ్ ఎంచుకుని బరిలోకి దిగారు. బ్యాటింగ్ తీసుకున్న బెజవాడ టైగర్స్ బ్యాట్స్ మ్యాన్లు 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 175 పరుగులు సాధించారు. ఓపెనర్‌గా దిగిన బ్యాట్స్ మ్యాన్‌లు సమిష్టిగా రాణించి 61 బంతుల్లో 96పరుగులు చేసి స్కోరును ముందుకి తీసుకొని వెళ్ళారు. ఓపెనర్లు ఔట్ అయ్యేసరికి మిగతా వారంతా అంతగా రాణించలేక పోయారు. దీంతో గడిచిన 20 ఓవర్లకు 8వికెట్ల నష్టానికి 175 పరుగులు టార్గెట్‌ను గోదావరి టైటాన్స్ ముందు నిలిపారు. గోదావరి టైటాన్స్ బౌలర్లు సమిష్టిగా రాణించి 8వికెట్లను తీసి స్కోరును అదుపు చేశారు. బ్యాటింగ్ బరిలోకి దిగిన గోదావరి టైటాన్స్ క్రీడాకారులు 175 పరుగులు టార్గెట్ ను గడిచిన 19 ఓవర్లలో 7వికెట్ల ఆధిక్యంతో టార్గెట్‌ను పూర్తి చేసి ఘనవిజయాన్ని సొంతం చేసుకున్నారు. ఓపెనేర్‌గా దిగిన కెప్టెన్ సిఆర్ జ్ఞానేశ్వర్ 36 బంతుల్లో 5సిక్కు, 4 ఫోర్లుతో 66పరుగులు చేసి ఈ మ్యాచ్లో కూడా అర్ధ సెంచరీ పూర్తి చేసి అవుటయ్యడు. ఓపెనర్లు ఇద్దరు అవుటవ్వడంతో మూడో స్థానంలో దిగిన ఎన్ హేమంత్ రెడ్డి మైదానంలో బాల్‌తో విరుచుకు పడ్డాడు. 47 బంతుల్లో 3సిక్స్‌లు, 4ఫోర్లుతో 61 పరుగులు సాధించి నాట్ అవుట్‌గా నిలిచి జట్టుకు విజయాన్ని అందించింది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. గోదావరి టైటాన్స్ జట్టు దీనితో గడిచిన 19 ఓవర్లలో 7వికెట్ల ఆధిక్యంతో టార్గెట్‌ను పూర్తి చేసి రెండో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

## ఏపీకి భారీ వర్షసూచన

7వ పేజీ తరువాయి

వేగంతో ఈదురుగాలులు వేస్తున్నందువల్ల సముద్రం అల్లకల్లోలంగా మారింది. కాగా ఏపీలోని వేర్వేరు జిల్లాలకు వాతావరణ శాఖ అరెంజ్ ఎల్లో అలర్ట్ జారీ చేసింది రాష్ట్రంలోని అల్లూరి పార్వతీపురం జిల్లాలకు అరెంజ్ అలర్ ్ట జారీ చేసింది. అనంతపురం కర్నూలు, నంద్యాల, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు బాపట్ల పల్నాడు, గుంటూరు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి కోనసీమ, కాకినాడ, అనకాపల్లి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు ఎల్లో అలర్ ్ట జారీ చేశారు. ఈనెల 21 వరకు ఏపీ తీరంలో వేటకు వెళ్ళవద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## రికవరీ షురూ..!

### - పలు కేసుల్లో చోరీ సొత్తు స్వాధీనం

### - ఈస్ట్ క్రైమ్ సబ్ డివిజన్ పోలీసులకు ప్రశంసలు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)




విశాఖనగరంలోని ఈస్ట్ క్రైమ్ సబ్ డివిజన్ పరిధిలో జరిగిన దొంగతనాల కేసుల్లో పోలీసులు రికవరీని సాధించారు. వీటికి సంబంధించిన వివరాలను శుక్రవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ త్రివిక్రమ వర్మ వెల్లడించారు.

**బియ్యం పాత్రలో బంగారు ఆభరణాలు :**

నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే తన సోదరికి చెందిన సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు కనిపించడం లేదని ఆమె సోదరుడు బాసర శ్రీను ఈనెల 2న డయల్ 112కు కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రదేశాన్ని సూక్ష్మంగా పరిశీలించారు. కాగా బంగారు నగలను బియ్యం పాత్రలో కనుగొన్నారు. నగలను స్వాధీనం చేసుకొని సమగ్రంగా కేసును దర్యాప్తు చేస్తున్నారు.

**ఇంటి పైకప్పులో బంగారు ఆభరణాలు :**

నగరంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి వెంకటేశ్వర మెట్టలో నివాసం ఉండే తెలుగు పద్మ అనే మహిళ తన ఇంట్లో ఉన్న సుమారు 11 తులాల బంగారు నగలు కనిపించడం లేదని ఈనెల 4వ తేదీన డయల్ 112కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రదేశాన్ని సూక్ష్మంగా పరిశీలించారు. కాగా బంగారు నగలను ఇంటి పైకప్పులో కనుగొన్నారు. నగలను స్వాధీనం చేసుకొని సమగ్రంగా కేసును దర్యాప్తు చేస్తున్నారు.

**ఆటోలో బంగారు నగలు మర్చిపోయి...**

నగరంలోని ఎమ్మార్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గతనెల 24వ తేదీన బి.లక్ష్మి అనే మహిళ డైమండ్ పార్క్ నుంచి కేజీహెచ్ వరకు ఆటోలో ప్రయాణించి సుమారు రెండున్నర తులాల బంగారు నగలను మర్చిపోయింది. దీంతో ఆమె అదేరోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా ఆటోను కనుగొని బంగారు నగలను గుర్తించి స్వాధీనం చేసుకొన్నారు.

**ఆటోలో పడిపోయిన గోల్డ్ వాచ్ :**

నగరంలోని ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 2వ తేదీన యు.వంశీ ప్రియ అనే మహిళ ఏపీ 31 టిడి 9418 నెంబర్ గల ఆటోలో నరసింహనగర్ నుంచి సీతమ్మధారకు ప్రయాణం చేసి అక్కడి నుంచి ఎస్‌బిఐ బ్యాంక్ పనికి హాజరయ్యారు. అయితే ఆమె ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో చేతికున్న సుమారు రూ. 1,50,000లు విలువైన బంగారు చేతి గడియారం కింద పడిపోయింది. అనంతరం ఆమె గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు వెంటనే స్పందించి సీసీ పుటేజ్‌ల ఆధారంగా ఆటోను కనుకొని బంగారం వాచ్‌ను గుర్తించి స్వాధీనం చేసుకొన్నారు.

**ఈస్ట్ క్రైమ్ సబ్ డివిజన్ పోలీసులకు ప్రశంసలు :**

పలు కేసుల్లో ప్రతిభ కనబర్చి బంగారు నగలను రికవరీ చేసిన ఈస్ట్ క్రైమ్ సబ్ డివిజన్ సిఐ, టూటౌన్, ఫోర్త్ టౌన్ ఎస్సైలు, 2 టౌన్ హెచ్‌సి హాఫీజుల్లా, ఎంఆర్ పేట్‌కు పిసి పి.శివ, ఫోర్త్ టౌన్ పిసి ఎ.జగదీష్, సీసీఎస్ బృందాన్ని సీపీ త్రివిక్రమ వర్మ ప్రశంసించారు.



## నేడు పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

నక్కపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డుగల్లు సచివాలయం పరిధిలో శనివారం జరిగే ఒకటో వార్డుకు సంబంధించి ఉప ఎన్నిక పోలింగ్ ఏర్పాట్లు ఎన్నికల అధికారి జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఈ మేరకు పోలింగ్ సిబ్బందికి ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజులు పలు సూచన చేశారు. ఒకటో వార్డు ఎన్నిక కు సంబంధించి దాడిశెట్టి ఈశ్వరరావు, నాయుడు నానాజీ పోటీ పడుతున్నారు. ఈ మేరకు 317 మంది ఓటర్లు ఓటరు హక్కును ఉపయోగించు కోనున్నారు. ఎటువంటి అవాంఛినమైన సంఘటన జరగకుండా ఎస్సై శిరీష బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఉన్నారు.

## గోదావరి వరద బాధితులకు టార్బాలిన్ కవర్లు పంపిణీ

వి.ఆర్.పురం, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని, ఒడ్డుగూడెం, పాతరానుపేట గ్రామాలకు చెందిన గోదావరి వరద బాదితులకు శుక్రవారం స్థానిక సర్పంచ్ సోడె నరసమ్మ చేతుల మీదుగా పరదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వినర్ బొడ్డు సత్యనారాయణ, సచివాలయాల కన్వీనర్లు శ్రీధర్, గౌతం, సుమన్, సచివాలయాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## పశువులను కట్టడిచేయకుంటే యజమానులకు జరిమానాలే..



వి.ఆర్.పురం, ఆగస్టు 18, ప్రభాతవార్త

రేఖపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో రైతులు నాట్లు వేస్తున్నారని, పశువులను కట్టడి చేయకుండా వదిలివేస్తే, పశుల యజమానులకు జరిమాన పడుతుం దని రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని వెల్లడించారు. శుక్రవారం ఈ మేరకు రేఖపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద సర్పంచ్ సరోజిని సమక్షంలో బందెల దొడ్డి వేలంపాట నిర్వహించారు. బందెల దొడ్డి పాటను చీమల వెంకన్న దక్కించు కున్నాడు. ఈ సందర్భంగా సర్పంచ్ సరోజిని మాట్లాడారు. రేఖపల్లి, రాజుపేట, వడ్డి గూడెం, వి.ఆర్.పురం, బి.సి కాలనీ పశువుల యాజమానులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని తమ తమ పశువులను వెంటనే కట్టడి చేయాలని ఆమె సూచించారు. ఇప్పటికే నాట్లు వేసిన రైతులు, తమ పొలాల్లో పశువులు వేసిన నాట్లను తొక్కి పాడుచేస్తున్నాయని రైతులు వాపుతున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యాదర్శి శివప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీవన, వెంకట సత్య కీర్తిలకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అభినందనలు

అరకులోయ, ఆగస్టు 18, ప్రభాతవార్త



గ్రూప్ వన్‌లో సత్తా చాటి డిఎస్పీగా ఎంపికైన అల్లూరి సీతారామరాజు జిల్లా, మంచంగిపుట్టు మండలం కిలగాడ గ్రామానికి చెందిన చిట్ట పులి జీవన, అలాగే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లే సెక్రెటరీగా నియమితులైన వెంకట సత్య కీర్తిలను అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అభినందించారు. ఉన్నత స్థానాలను సంపాదించిన ఇద్దరు యువతలను ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాడేరులో అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన యువత అన్ని రంగాల్లో రాణిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఇరువురి విజయంను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యువత విద్య, క్రీడా రంగాలపై ఆసక్తి కనబరుస్తూ ముందుకు రావాలన్నారు. జీవన, వెంకట సత్య కీర్తి విజయం గిరి ప్రాంతానికి గర్వకారణ మని తెలిపారు. కాగా ఇటీవల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు అవార్డు అందుకున్న పాడేరు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను కూడా ఎమ్మెల్యే అభినందించారు.

## వాంతులతో యువకుడు ఆకస్మిక మృతి

కూనవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త

వాంతులతో యువకుడు ఆకస్మికంగా మృతి చెందిన విషాద సంఘటన ఇది. మండల కేంద్రమైన కూనవరం ఉదయ భాస్కర్ కాలనీకి చెందిన ఇంటర్ చదువుతున్న యువకుడు యడ్ల మునీంద్ర (17) శుక్రవారం తెల్లవారుజామున వాంతులు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రెండు రోజుల క్రితం ఇదే గ్రామంలో చిలక శ్రీను(47) మృతి చెందడం జరిగింది. ఈ ఏడాది భారీ వర్షాలు, వరదలతో ఆ కాలనీ ముంపుకు గురి కావడం జరిగింది. దీంతో అక్కడ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. ఆకస్మికంగా మృతి చెందిన మునీంద్ర తల్లిదండ్రుల రోదన వర్ణనాతీతం. చేతికందిన కొడుకు మృతి చెందడంతో వారు తీవ్రవేదనకు గురవుతున్నారు. ఇది ఇలా ఉండగా ఈ సంఘటనలపై వైద్య బృందం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. మృతి చెందిన మునీంద్ర వాంతి చేసు కునే క్రమంలో ఆహార పదార్థాలు శ్వాసకోసంలోకి చేరటం వల్ల ఊపిరి ఆడక మృతిచెంది ఉండవచ్చు నని భావిస్తున్నారు. కాలనీవాసులు మాత్రం ఎప్పుడు ఏ అనారోగ్యం పాలవుతామోనని ఆందోళన చెందుతున్నారు.

## రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ రెడ్డి

### మాజీ మంత్రి అయ్యన్న సమక్షంలో ఏఎల్ పురంలో వైసిపి నుండి టిడిపిలోకి 120 కుటుంబాల చేరిక



గొలుగొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేత బుచ్చుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని పై మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్న పాత్రుడు విమర్శించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో కుదేలు చేసి తమ వ్యక్తిగత ప్రయోజనాలకు ఓటర్లు ను దోచుకున్నారని ఆరోపించారు. యువతకు ఉపాధి లేకుండా కనీసం ఉపాధి అవకాశాలు కల్పించే వనరులు గాని ఫ్యాక్టరీలు గాని రాష్ట్రం దరిదాపులకు రాకుండా చేశారని ముఖ్యమంత్రిపై విరుచుకు పడ్డారు. టిడిపి హయాంలో ఎంతో అభివృద్ధి చేశామని నేడు ఒక గుంత కూడా పూడ్చలేని స్థితి లో వైసిపి ప్రభుత్వం ఉందని ఇది జగన్ తీరా అంటూ విమర్శించారు. ఆలోచన చేయండి.. మార్పు కోరుకోండి అభివృద్ధికి కలిసి రండి అంటూ పిలుపునిచ్చారు. ఎన్నో కంపెనీలు రాష్ట్రం నుండి వెళ్లిపోయాని ఎంతో మంది యువత రాష్ట్రాన్ని వదిలి ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలు పట్టుకు పోయారని అన్నారు. మాట్లాడితే, ప్రశ్నిస్తే కేసులు పెట్టడం తప్ప ఏం తెలుసు నీకు అంటూ ప్రశ్నించారు. నువ్వు ఎన్ని కేసులు పెట్టినా నేను భయపడనని ఇప్పటికే ఉంటానని పనులు చెయ్... అభివృద్ధి ఎవరు చేసినా, జగన్ చెప్పుకుంటారని అన్నారు. ఏఎల్ పురంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి హాజరై ఏఎల్ పురం అల్లూరు పార్కులు సందర్శించి అల్లూరి సమాధులకు నివాళులర్పించారు. పార్టీ శ్రేణులు భారీ స్థాయిగా స్వాగతం పలికి ఖుషీ స్థలంకు అయ్యను తీసుకెళ్లారు. అనంతరం గ్రామం నుండి ప్రస్తుత వైసిపి ఎంపీటీసీ రుత్తల శివరామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ గొర్లె లక్ష్మణ్, ఆనంద్, మాజీ సర్పంచ్ కుందురు దొంగ బుల్లి దంపతులు, సర్పంచ్ అడప రెడ్డి గోపాలకృష్ణ పాత కృష్ణదేవిపేట ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ధారగెడ్డలో శవమై తేలిన వృద్ధుడు.. కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు

గొలుగొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త



మండలంలో జోగంపేట కోడలికి సమీపంలో ఉన్న దారగెడ్డలో ఓ వృద్ధుడి శవం కనిపించింది. గ్రామానికి ఆనుకొని ఉన్న గడ్డలో శవాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై నారాయణరావు ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. ఇటీవలే నర్సీపట్నం రూరల్ స్టేషన్లో కనిపించకుండా పోయిన ఒక వ్యక్తి వారి బంధువులకు సమాచారం అందించారు. దీంతో బంధువులు వచ్చి గుర్తించి తమ కుటుంబ సభ్యులే మరణించారని గుర్తించారు. ఎంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. నర్సీపట్నం మండలం సుబ్బారాయుడు పాలెం కాగా, నర్సీపట్నం శారదా నగర్లో ఉంటున్నారు. మృతుడు నందిత తాతాలు వయసు 85సం.గా బంధువులు అందించిన వివరాలతో కేసు నమోదు చేశామన్నారు. శవ పరీక్ష నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు.

## పిన కిల్తారి గ్రామంలో టోల్ ప్లాజాకు భూములు ఇచ్చిన కుటుంబాలకు నష్ట పరిహారం త్వరగా చెల్లించాలి

### -భూములు కోల్పోయిన కుటుంబానికి టోల్‌ప్లాజాలో ఉద్యోగావకాశాలు కల్పించాలి



పాడేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

పిన కిల్తారి గ్రామంలో టోల్‌ప్లాజాకు భూములు ఇచ్చిన కుటుంబాలకు నష్ట పరిహారం త్వరగా చెల్లించాలి. భూములు కోల్పోయిన కుటుంబానికి టోల్‌ప్లాజాలో ఉద్యోగావకాశాలు కల్పించాలని శుక్రవారం పాడేరు ఐటిడిఏ జరిగిన స్పందన కార్యక్రమం పాడేరులో కలెక్టర్, ఐటిడిఏ పిఓని కలిసి వినతిపత్రం పిన్నా కిల్తారి గ్రామ ప్రజలు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్, మాజీ సర్పంచ్ టి.గంగన్న దొర మాట్లాడుతూ జాతీయ రహదారి 516 ఈ రాజమండ్రి నుండి విజయనగరం వరకు మా ఊరు దగ్గరా వెళ్తుందన్నారు. రహదారికి చాలా భూములు ఇవ్వమన్నారు. అయితే టోల్ ప్లాజా మా ఊరు దగ్గర నిర్మించాలని సంబంధిత అధికారులు నిర్ణయించారు. ఈ అంశంపై జి.మాడుగుల తహశీల్దార్, సంబంధిత అధికారులు మా ఊరు వచ్చి నష్టపరిహారం, టోల్‌ప్లాజాలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. రహదారి పనులు వేగంగా జరుగుతున్నా కోల్పోతున్నా భూములకు నష్టపరిహారం ఎంత ఇస్తున్నారన్న విషయం ఇప్పటికి చెప్పలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టా భూమిలో నాటిన చెట్లకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, కలెక్టర్, సంబంధిత అధికారులు మా సమస్యలను గుర్తించి భూములు కోల్పోతున్న గిరిజనులకు త్వరగా న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ వాలంటీర్ వి.పూర్ణచందర్ రావు, గ్రామస్తులు బి.శేఖర్, వి.లక్ష్మినాయుడు, రాజనాయుడు, సన్యాసినాయుడు, ఈశ్వరరావు, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## సీలేరు సర్పంచి ఉప ఎన్నికకు సర్వం సిద్ధం

### ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా పోలింగ్ కేంద్రాలలో పరిశీలన చేపట్టిన సిఐ అశోక్ కుమార్



గూడెంకొత్తవీధి, ఆగస్టు 18, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా మూడు పంచాయితీల సర్పంచ్ ఎన్నికలు శనివారం జరగనుండగా సీలేరు గ్రామ పంచాయితీ ఉప పోరుకు సంబంధించి పోలీసు అధికారులు, మండల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సీలేరు పంచాయితీలో 12 వార్డులకు గాను 2460 మంది ఓటర్లు ఉండడంతో సీలేరు ఎంపీపి ఎలిమెంటరీ పాఠశాలలో పోలింగ్ కేంద్రంను అధికారులు ఏర్పట్లు చేశారు. ఇందులో భాగంగా ఎన్నికలు నిర్వహించడానికి గాను ఎన్నికలు రిటర్నింగ్ అధికారితో సహా 37 మంది ఎన్నికలు సిబ్బందిని నియమించారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులను రూట్ అధికారులు, అబ్జర్వర్లుగా నియమించారు. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతం కావడంతో సర్పంచి ఎన్నికలు కోసం భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా స్పెషల్ పార్టీ పోలీసులు, ఏపీఎస్పీ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ పోలీసులతో పోలింగ్ కేంద్రం పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారంతో ప్రచారం ముగిసినప్పటికీ, ఓటర్లుకు స్లిప్పులు పంచుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు యత్నిస్తున్నాయి. ముఖ్యనేతలు సీలేరులోనే బస చేసి గెలుపు గుర్రాలపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. త్రిముఖ పోటీ సీలేరు పంచాయితీలో నెలకొంది. టీడీపీ తరుపున పాంగి దశరథ్, వైసీపీ తరుపున పాంగి దుర్గో, బీజేపీ తరుపున పాంగి సుమిత్రలు పోటీచేస్తున్నారు. ఈ పోరులో విజయం సాధించడానికి రాజకీయ పార్టీలు విస్తృతంగా వ్యూహాలు రచిస్తున్నాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రకడ్బందీగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.

## గర్భిణీకి 108లో సుఖ ప్రసవం

మాడుగుల, ఆగస్టు 18, ప్రభాతవార్త



పురిటి నొప్పులుతో బాధపడుతున్న ఒక మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో 108 వాహనంలోనే సుఖ ప్రసవం జరిగి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. వివరాలు పరిశీలిస్తే మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం దెబ్బపాలెం గ్రామానికి చెందిన తుంపాల లక్ష్మి రెండవ కాన్పులో భాగంగా శుక్రవారం ఉదయం పూరిటి నొప్పులతో బాధపడుతుండగా 108 వాహ నానికి సమాచారం అందించారు. వారు గర్భిణిని చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పుల అధికమ వడంతో 108 వాహన టెక్నీషియన్ వై.అప్పలనాయుడు, సిబ్బంది మణికుమార సపర చర్యలు చేపట్టి ఆమెకు సుఖ ప్రసవం అయ్యే విధంగా కృషి చేయడంతో ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్టు సిబ్బంది తెలిపారు. 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

## ఇద్దరూ ఇద్దరే.. మాడుగుల మనమళ్లు.. గ్రూప్ వన్‌కు ఎంపికైన అన్నదమ్ములు



మాడుగుల, ఆగస్టు 18, ప్రభాతవార్త

మాడుగులలో స్థిరపడ్డ ఒక విశ్రాంత ఉపాధ్యాయుడు మనమళ్లు ఇద్దరూ ఒకేసారి గ్రూప్ వన్‌కు ఎంపిక కాబడ్డారు. బీటెక్ చదువుకొని ఢిల్లీలో సివిల్స్ శిక్షణ పొందిన వీరు గ్రూప్ వన్ ఫలితాల్లో ప్రతిభ కనపరిచారు. వీరి తల్లిదండ్రులు శ్రీకాకుళం జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. తండ్రి పోలుమహంతి ఉమా మహేశ్వరరావు ప్రభుత్వ ఉద్యోగిగా పదవి విరమణ చేయగా, తల్లి సాయి సుజాత స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఈమె తండ్రి ప్రతాపరావు నారాయణమూర్తి మాడుగుల హైస్కూల్లో గ్రేడ్ వన్ తెలుగు పండితునీగా పనిచేసే పదవి విరమణ చేసి ఇక్కడే స్థిరపడ్డారు. భగవాన్ సత్య సాయి బాబా భక్తులు కాబట్టి సత్య సాయి బాబా సేవ సమితి స్థాపించారు. ఆయన మృతి చెందిన తర్వాత ఆయన కుమారుడు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సాయి సేవా సమితి నిర్వహణ కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఈ కుటుంబానికి చెందిన ఇద్దరు యువకులు అది అన్నదమ్ములు ఒకేసారి గ్రూప్ వన్‌కు ఎంపిక కావడంతోపాటు ఈ ఇద్దరిలో పెద్దవాడైన పి.వెంకట సాయి రాజేష్ అగ్నిమాపక శాఖ అధికారిగా, రెండవ కుమారుడైన పి.వెంకట సాయి మనోజ్ వైద్య ఆరోగ్య శాఖలో పరిపాలన అధికారిగా నియమితులయ్యారు. వీరిని మాడుగుల సాయి సేవ సమితి సభ్యులు, పలువురు గ్రామస్తులు అభినందించారు.

## స్వయంభు హుండీ ఆదాయం లక్ష 32వేలు



చోడవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త

చోడవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం రెండు హుండీలను లెక్కించగా జూన్ 13వ తేదీ నుంచి ఆగస్టు 18 వరకు మొత్తం 66 రోజులకు గానువారి లక్ష 32 వేల 875 రూపాయలు ఆదాయం వచ్చినట్టు గుర్తించారు. అనకాపల్లి దేవదాయశాఖ తనిఖీ అధికారి పర్యవేక్షణలో కార్యనిర్వాహన అధికారి ఎస్వి సత్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో శ్రీహరి సేవకులు కమిటీ సభ్యులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాసవి మాత ఆలయంలో శ్రావణ లక్ష్మి పూజలు



మాడుగుల, ఆగస్టు 18, ప్రభాతవార్త

శ్రావణమాసం తొలివారం పురస్కరించుకొని మాడుగులలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం సామూహిక శ్రావణ లక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో అనేక మంది మహిళలు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు సేకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## అనకాపల్లి, అల్లూరి జిల్లాలో అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు విస్తృత పర్యటన


మాడుగుల, ఆగస్టు 18, ప్రభాతవార్త



అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షురాలు పాలకుర్తి గాయత్రి దేవి అనకాపల్లి అల్లూరు జిల్లాలో రెండు రోజులు పాటు విస్తృత పర్యటనకు శుక్రవారం చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఆమె అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి కసింకోట దువ్వాడ తదితర ప్రాంతాల్లో గల 11 వాసవి క్లబ్‌లో జరిగే వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ అధ్యక్షురాలుగా తొలిసారిగా పర్యటనకు వచ్చిన ఆమెకు జిల్లా గవర్నర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన వివిధ సేవా కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. శనివారం ఆమె అల్లూరి జిల్లా పాడేరులో జరిగే వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని అంతర్జాతీయ వాసవి క్లబ్ సభ్యులు ఎస్ శ్రీను చెప్పారు. అనంతరం అనకాపల్లి జిల్లా పరిధిలో గల కింతలి గాదిరాయి వాసవి క్లబ్ పరిధిలో జంపిన వాసవి మాత ఆలయంలో జరిగే వివిధ సేవా కార్యక్రమాల్లో గాయత్రి పాల్గొంటారని చెప్పారు. అనంతరం చోడవరం వాసవి క్లబ్ పరిధిలో జరిగే సేవా కార్యక్రమంలో ఆమె పాల్గొంటారని తెలిపారు. కాబట్టి అంతర్జాతీయ అధ్యక్షులు పర్యటనను విజయవంతం జరిగే విధంగా వాసవి క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్పందన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు ఆగస్టు18, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం.. స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్‌తో కలిసి శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందనలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 135 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదులను 24గం.ల్లో పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. స్పందన ఫిర్యాదులపై సంబంధిత శాఖాధికారులకు పదేపదే గుర్తు చేస్తున్నామని అన్నారు. పెదబయలు మండలం గ్రామ రైతులు చెక్ పెదకోడాపల్లి పంచాయతీ తులభరంగి డ్యాం మంజూరు చేసి సాగునీరందించాలని గ్రామ స్తులు ఎం.సుబ్బారావు, కె.సుందరరావు వినతిపత్రం సమర్పించారు. జి.కె.వీధి మండలంగ్రామానికి చెందిన దరఖాస్తు చేశారు. దేవరాపల్లి పంచాయితీ మంగళపాలెం మర్రి జమ్మి ఇల్లు మంజూరు చేయా లని హుకుంపేట మండలం చీకు మద్దుల పంచాయితీ ఉప సర్పంచ్ ఎం.ఉత్తరన్న, ఎం.సుబ్బారావు తదితరులు చీకుమద్దుల నుండి డల్లా పల్లి వరకు తారురోడ్డు నిర్మించాలని కోరారు. పాడేరు మండలం ఎగమోదా పుట్టు గ్రామానికి తాగునీటి సదుపాయం కల్పించాలని కె.లచ్చన్న వినతిపత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం సాలభం పంచాయితీ గడుతూరు నుండి ఎస్.కొత్తూరు వరకు గల రోడ్డు ఇటీవల వర్షాలకు పాడై పోయిందని రోడ్డు, రెండు కల్వర్టులు నిర్మించాలని కిల్లో సుబ్బారావు, కిల్లో జగ్గారావు వినతిపత్రం సమర్పించారు. పాడేరు మండలం వంజంగి పంచాయితీపై సంపాలు గ్రామానికి సిసి రోడ్లు మంజూరు చేయాలని సర్పంచ్ వి.బొంజుబాబు వినతిపత్రం అందజేశారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి పంచాయతీ దూరుపల్లి గ్రామానికి చెందిన బడ్నాయిని వరణ్ తేజ మూగ పింఛను మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ పి.అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, పంచాయితీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, పిఐయుఇఇ కె.లావణ్య కుమార్, జిల్లా వ్యవసా యాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, ఎల్.డి.ఎ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ - 1 ఉద్యోగాలు సాధించిన విజేతలకు సన్మానించిన కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రాజెక్ట్ అధికారి అభిషేక్



పాడేరు ఆగస్టు 18, ప్రభాతవార్త

సంయుక్తంగా ఐటిడిఏ-21వ సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అందించిన సివిల్స్ శిక్షణను గిరిజన అభ్యర్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. గ్రూప్-1, ఎస్ఎస్సీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. 12 మంది వివిధ పోటీ పరీక్షల్లో విజేతలుగా అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్కు అర్హత సాధించగా.. ఇంటర్వ్యూలకు ముగ్గురు అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గిరిపుత్రికలలో ఇద్దరు గ్రూప్ 1 ఉద్యోగాలు సాధించారు. ఐటిడిఏ, 21వ సాఫ్టవేర్ సొల్యూషన్స్ సంయుక్తంగా అందించిన సివిల్స్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ర్యాంకులు సాధించిన చిట్టపులి జీవన, జౌడు వెంకట సత్యకీర్తి గురువారం ఎపిపిఎస్సి విడుదల చేసిన ఫలితాల్లో గ్రూప్-1 ఉద్యోగాలు సాధించి విజేతలుగా నిలిచారు. చిట్టపులి జీవన, వెంకట సత్తకీర్తిలను శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఘనంగా సన్మానించారు. 21వ సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అధినేత ధరణి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, ఎటిడబ్ల్యూఓ ఎల్.రజని, అభ్యర్థుల తలిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ అచీవ్ మెంట్ అవార్డుకు దరఖాస్తు ఆహ్వానం

పాడేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాకార సంస్థ ఆదేశాల మేరకు 2023 సం.లో వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డులు ప్రకటించిందనీ అభివృద్ధి అధికారి అల్లూరి జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎ.జగన్ మోహనరావు శుక్రవారం పేర్కొన్నారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని విశిష్ట ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. దరఖాస్తుదారులు అర్హత కలిగిన క్రీడాకారులు వారి ఆధారాలతో దరఖాస్తును స్పోర్ట్స్ ఐమేప్.జిమెయిల్.కవమ్ ఈ మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులు ఈ నెల 20వ తేదీ సాయంత్రం 5గం.లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలు 9800274225 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు. తను సమాచారాన్ని ఈ మెయిల్ ద్వారా పంపించవలసినదిగా జిల్లా రంగా క్రీడా అభివృద్ధి అధికారి. ఎ.జగన్ మోహనరావు తెలిపారు.

## ఆదిమ తెగల పథకం రద్దు చేస్తారా?

### అటవీ సంరక్షణ చట్టం సవరణకు మద్దతు ఇవ్వడం వైసిపి ఎంపిలకు తగదు -అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలి -చలో ఐ.టి.డి.ఏలో గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనరస డిమాండ్

పాడేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



నవరత్నాలు పేరుతో ఆదిమ గిరిజనులకు గతంలో ఇచ్చిన వ్యక్తి గత రుణాల పథకాలను రద్దు చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగదని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స విమర్శించారు. పివిటిసి గిరిజన సమస్యలపై పాడేరు ఐటిడిఏ వద్ద ఆదివాసీ గిరిజన సంఘం నిర్వహించిన చలో ఐటీడీఏ కార్యక్రమం విజయవంతమైంది. గిరిజన సంఘం కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు మీదుగా పాడేరు ఐటిడి వరకు నిరసన ప్రదర్శన సాగింది. అనంతరం పాడేరు ఐటీడీఏ వద్ద ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు సాగిన ధర్మానపడాల్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పలనర్స మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులకు ప్రత్యేకంగా అభివృద్ధి కోసం రాజ్యాంగబద్ధంగా కల్పించిన ఆదివాసి సబ్ ప్లాన్ బడ్జెట్ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. రాష్ట్రంలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నవరత్నాల పేరుతో దారి మళ్లించి 2018 నుండి నేటి వరకు ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వం అందించే రుణాలు రద్దు చేసిందన్నారు. సిసిడిపి నిధులు, ట్రైకార్ నిధులు ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు, ఐకెపి నుండి ఆదివాసి గిరిజనులకు వ్యక్తిగత రుణాలు, సామాజిక రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధికి దోహదం చేసే విధంగా గతంలో ఉన్న పథకాలను 2018నుండి రద్దు చేయడం దారుణం అన్నారు. నేటికీ చదువుకున్న నిరుద్యోగులు పెరుగుతున్నా ప్రభుత్వ ఖాళీలను ఇతరులతో భర్తీ చేయడం దారుణం అన్నారు. జీవో నెం.3ను రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులలో స్థానిక ఆదివాసీలకు అవకాశం కల్పించడం లేదనీ, మరో పక్క స్వయం ఉపాధికి ప్రభుత్వం రుణాలు మంజూరు చేయకుండా గిరిజన అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. అడవులను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టడం కోసం మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ సంరక్షణ చట్టం అమలు అయితే మొట్టమొదట ఆదివాసి గిరిజనులైన పివిటిజిలపై తీవ్రమైన ప్రభావం ఉంటుందని, అడవి నుండి గెంటి వేస్తారని అన్నారు. అటవీ సంరక్షణ చట్ట సవరణకు పార్లమెంట్‌లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వైసీపీ పార్టీ ఎంపీలు మద్దతు ఇవ్వడం ఆదివాసి వ్యతిరేక విధానమే అన్నారు. అంత్యోదయ రేషన్ కార్డు లేక అర్ధాకలితో ఆదివాసీ గిరిజనులు తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న వైద్యం అందించే అవకాశం కుడా లేదనీ, డోలి మోతతో ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితి ఉందనీ, గడపగడపకు వెళ్లి సమస్య పరిష్కారం చేస్తున్నామనే ప్రభుత్వానికి రోడ్, త్రాగునీరు, ఇళ్లు, వంతెన సమస్యల కనిపించడం లేదనీ విమర్శించారు. గ్రామాల అభివద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతగిరి జెడ్పీటీసీ డి.గంగరాజు మాట్లాడుతూ పి.వి.టి.జి సమస్యలపై జిల్లా పరిషత్‌లో ప్రశ్నిస్తునని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బల్‌దేవ్ మాట్లాడుతూ పి.వి.టి.జి గిరిజనుల కోసం ప్రత్యే కంగా పాఠశాల, కళాశాల ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు పి.లక్కు మాట్లా డుతూ నవశకం సర్వేలో కోదు తెగకు గుర్తింపు కోలం లేదని దొంగ్రి కొందు అనే కొలంలో వివరాలు నమోదు చేయడంతో కొదు తెగ ఉనికికే ప్రమాదం వుందని అన్నారు. జిల్లా నాయకులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, బాలయ్య, సర్భునాయడు, రామన్న, సుందర్ రావు, సత్యనారాయణ, చిట్టిబాబు, కొర్ర బాలయ్య, భాష విద్య వాలంటరీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.శ్రీను, ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నారావు, చింతపల్లి మండల మాజీ ఎం.పి.పి బాబురావు, కాంగ్రెస్ నాయకులు సుబ్బా రావు, జనసేన నాయకుడు రాజన్, గిరిజనులు పాల్గొన్నారు. పి.ఓ అండ్ జె.సి హామీ ఐ.టి.డి.ఏ గెట్టు వద్ద చేరుకొని పి.ఓ అండ్ జె.సి మాట్లాడుతూ అంత్యోదయ రేషన్ కార్డుకు లబ్దిదారులు చేసుకున్న దరఖాస్తు ప్రకారం అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తానని జె.సి అన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు మంజూరు చేస్తానని పి.ఓ ప్రకటించారు. మిగిలిన సమస్యలు పరి ష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిపర్స్ చేస్తామని అన్నారు. సి.సి.డి.పి నిధులు మంజూరు అయితే గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. వాటి కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## శ్రామిక మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టాలి : సిఐటియు డిమాండ్


పాడేరు, ఆగస్టు 18, ప్రభాతవార్త



శ్రామిక మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధిం పులు ఎదుర్కొంటున్నారని తక్షణం 2013 లైంగిక వేధింపుల నిరోధిక చట్టాన్ని అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహే శ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం పాడేరులో శ్రామిక మహిళ జిల్లా సదస్సు సిఐటియు అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. మహిళలు పని ప్రదేశాల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పుకోలేని సమస్యలతో సతమతమవుతున్నారని అందుకు పని ప్రదేశాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయంలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళలు ఐక్యంగా హింసికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వామపక్షాలు తప్ప ఇతర ఏ పార్టీలు మద్దతు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. తెల్లవారితే మహిళల కోసమే పని చేస్తున్నట్లు ఓట్లు దండుకునే పాలక పార్టీలు వైఖరి మహిళలు అర్థం చేసుకోవాలని అన్నారు శ్రామిక మహిళలకు సిఐటియు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కే.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లందరూ ఐక్యంగా ఉండాలని తెలిపారు. పని ప్రదేశాల్లో వాష్ రూమ్‌లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మహిళ కేసులు పరిష్కారంకై జిల్లాలో మహిళా కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.హైమా, అంగన్వాడీ జిల్లా నాయకులు, వెంకటలక్ష్మి, వివోఏ జిల్లా అధ్యక్షులు భాను, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వై మంగమ్మ, మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మి, శ్రామిక్ మహిళలు జిల్లా నలుమూల నుండి పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో నాణ్యతలు ఆధారంగా బిల్లులు చెల్లింపు : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు, ఆగస్టు18, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ కింద చేసిన పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయం నుండి ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఓలు, ఉపాధి హామీ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెటీరియల్ కాంపోనెంట్ కింద చేసిన పనుల నాణ్యతలు తనిఖీ చేసి నివేదించాలని ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో చేసిన పనుల నాణ్యతలు ఆధారంగా బిల్లులు చెల్లిస్తామని చెప్పారు. రూ.5 లక్షల పైబడి చేసిన పనులను నాణ్యతలు పరిశీలించి నివేధిస్తే త్వరలోనే బిల్లులు చెల్లింపులకు అవసరమైన చర్యలు చేపడతామని అన్నారు. ఉపాధి పనులు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద జరుగుతున్న పనులు జాప్యం చేయకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివి ఆర్ఎం.రాజు, కె.వేణు గోపాల్, ఉపాధి హామీ ఎపిడి జె.గిరిబాబు, ఎంపిడిఓలు, ఎఇలు ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జిలతోనే కాలం గడిపేస్తున్నారు

శృంగవరపుకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త




మండలంలోని దారపర్తి గిరిజన సచివాలయంలో ఇన్‌చార్జిల పాలన నడుస్తున్నట్టు సమాచారం. దాపర్తి సచివాలయాన్ని మండలంలో మూలబొడ్డవర పంచాయతీ అమ్మపాలెం గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. అయితే సచివాలయంలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడతో ఇన్‌చార్జిలతో కాలం గడిపేస్తున్నట్లు తెలుస్తోంది. విఆర్ఒ, డిజిటల్, సర్వే అసిస్టెంట్, మహిళా పోలీసు విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇక మిగిలిన ఇంజనీరింగ్, వెటర్నరీ, హార్టికల్చర్, హెల్త్, వెల్ఫేర్ అసిస్టెంట్ తదితర సిబ్బంది ఉండాలి. అయితే మిగిలిన సిబ్బంది లేకపోవడంతో మండలంలో పలు సచివాలయాల్లో నుంచి పలువురు సిబ్బంది వచ్చి దారపర్తి సచివాలయానికి గత కొంతకాలంగా ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఇక అసలు విషయమేమిటంటే సచివాలయం ప్రదాన పరిపాలన అధికారి అయిన కార్యదర్శి కూడా ఇన్‌చార్జి కావడం మరో విశేషం. ఇలా దారపర్తి సచివాలయలో కేవలం నలుగురు రెగ్యులర్ సిబ్బంది తప్పా మిగతా వారందరూ ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. మరో విషయమేమిటంటే సచివాలయంలో ఉనన నలుగురు సిబ్బందిలో ఇద్దరు ఈ నెలాఖరులో బదిలీపై వెళుతున్నట్టు సమాచారం. ఇలా అయితే ఇక సచివాలయంలో ఆఖరుకు మిగిలేది ఇద్దరే ఉండే అవకాశం లేకపోలేదు. మరి దారపర్తి గిరిజన సచివాలయంలో ఒకపక్క రెగ్యులర్ సిబ్బంది లేకపోవడం మరోపక్క ఇన్‌చార్జి సిబ్బంది పాలనతో సచివాలయంలో గిరిజన ప్రజలకు సక్రమంగా సేవలు అందడం లేదని పలు ఆరోపణలు వినవస్తున్నాయి. ఇన్‌చార్జి సిబ్బంది ఏ సమయంలో వస్తారో ఏ సమయంలో ఎక్కడ ఉంటారో తెలియదని ఇలా అయితే మాకు ఇంకేమీ సేవలు అందిస్తారని దారపర్తి గిరిజన ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మేము కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులమని మమ్మల్ని ఇటు ప్రజాప్రతినిధులు అటు అధికారులు చిన్నచూపు చూస్తున్నారని పలువురు గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క సచివాలయం వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల వద్దకే పరిపాలన అందిస్తున్నామని వైసిపి ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్నా గిరిజన ప్రాంతం ప్రజలకు మాత్రం సచివాలయం నుంచి తగిన సేవలు అందించకపోవడం విశేషం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి దారపర్తి గిరిజన సచివాలయంకు రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని గిరిజనులు కోరుతున్నారు.

## ఉద్యోగుల సమస్యలపై 36 వినతులు

విజయనగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త



వివిధ ప్రభుత్వశాఖల్లో పని చేస్తున్న, రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సర్వీసు సంబంధిత సమస్యలపై అందజేసిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి వినతులను స్వీకరించారు. పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలపై వినతి పత్రాలు అందించగా, పలువురు ఉద్యోగులు వ్యక్తిగత సమస్యలకు సంబందించి వినతులు అందించారు. ఉద్యోగులు అందించిన వినతులపై నేరుగా ఆయ జిల్లా అధికారులతో మాట్లాడి నిబంధనల మేరకు వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్టీసీలో పనిచేస్తున్న పలువురు మహిళా ఉద్యోగులు రాత్రి వేళల్లో డ్యూటీలు వేయడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని విన్నవించగా వారికి సాధ్యమైనంత మేరకు ఉదయం వేళల్లో డ్యూటీలు వేసే రాత్రి వేళల్లో యువ ఉద్యోగులకు డ్యూటీలు వేసే అంశం పరిశీలించాలని జిల్లా ప్రజా రవాణా అధికారికి సూచించారు. నాలుగో తరగతి ఉద్యోగులకు నగదు రహిత వైద్యం, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సంఘం అధ్యక్షుడు ఎం.గంగాప్రసాదరావు, కార్యదర్శి చందక శ్రీనివాసరావు తదితరులు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి స్పందనకు 36 వినతులు అందాయి. వీటిలో అత్యధికంగా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమశాఖ, గ్రామ వార్డు సచివాలయశాఖ ట్రెజరీ శాఖలకు సంబంధించి ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఖజానా అధికారి ఆర్.ఎ.ఎస్ కుమార్, బి.సి సంక్షేమ అధికారి యశోధరావు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ అప్పలరాజు, జిల్లా ప్రజా రవాణా అధికారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఆలోచన్లు, ఉన్నత వ్యక్తిత్వాన్ని అలవరుచుకోవాలి

గరివిడి, ఆగస్టు 18 ప్రభాతవార్త



క్రమశిక్షణ అలవర్చుకుని ప్రతీ విద్యార్థి ఉన్నతంగా ముందుకు సాగాలని గరివిడి పశువైద్యకళాశాల అసోసియేషన్ ఢీన డాక్టర్ మక్కేన శ్రీను విద్యార్థిలోకానికి ఉద్బోదించారు. ఆశలు,ఆకాంక్షలు, ఆశయాలకి తగ్గట్టుగా విద్యార్జన చేసి కళాశాల కీర్తిని నిలెట్టి, ఉన్నత శిఖరాలు అదిరోహించే క్రమంలో ముందుకు సాగాలే తప్ప ర్యాగింగ్ వంటి చర్యలతో తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని ఆయన పేర్కొన్నారు.వారం రోజులు పాటు కళాశాలలో యాంటీ ర్యాగింగ్ లీక్‌ని నిర్వహించిన యాజమాన్యం ముగింపు కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యసించారు. ఉత్తమ ఆలోచన్లు, ఉన్నత వ్యక్తిత్వాన్ని అలవర్చుకుని ర్యాగింగ్ భూతాన్ని తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. తోటి విద్యార్థులను సోదరభావంతో స్వాగతించి వారితో స్నేహంగా మెలగాలని సూచించారు. వ్యాసరచన, ర్యాగింగ్‌పై అవగాహన పోస్టర్ల ఏర్పాటుకి సంబంధించి నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్.ఆర్.జ.కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాస్కరరావు, డాక్టర్ హేమంత్‌కుమార్, ర్యాగింగ్‌పై ప్రసంగించారు. బోదన,బోదనేతర సిబ్బంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వర్షాలు కోసం అన్నదాతలు ఎదురు చూపు

### ఎండిపోతున్న వరినారు

గుర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త



వర్షాలు సకాలం పడకపోవడంతో వరినారు మడులు ఎండిపోతున్నాయి. ఎండిపోతున్న వరినారుమడులు చూసి కన్నీరు పర్యంతమవుతున్నారు రైతులు. సుమారు నారుమడులు సమయం కూడా మించి పోతుంది. గుర్ల మండలంలో అడపా దడపాగా వర్షాలు కురవడంతో వర్షపాతం తక్కువ నమోదు అయ్యిందని చెప్పవచ్చు. మండలం అంతా వర్షదారంతో ఆదార పడే పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం వర్షాలు కోసం అన్నదాతలు ఎదురు చూపు చూడక తప్పడం లేదు.గడిగెడ్డ రిజర్వాయర్ కింద ఆయకట్టు రైతులు పరిస్థితి కూడా దయనీయంగా తయారైంది. తోటపల్లి నుంచి నీరు వచ్చే పరిస్థితి కూడా గత కొన్నేళ్లుగా రావడం లేదు. రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు.వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సకాలంలో వర్షాలు పడక ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ప్రాజెక్టుల నుంచి నీరు రాక అన్ని విధాల నష్టపోతున్నామని అన్నదాతలు ఆవేదన వర్ణణాతీతంగా ఉన్నాయి.

## గ్రామ సచివాలయ భవనాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు

గరుగుబిల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న గ్రామ సచివాలయాల భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని మండల ఇంజనీరింగ్ అధికారి మొహమ్మద్ ఫరూక్ సైపుద్దీన్ అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో నిర్మాణం చేపడుతున్న గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులను శుక్రవారం ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెల్లి ఈశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జె.ఇ మహమ్మద్ ఫరూక్ సైపుద్దీన్ మాట్లాడుతూ రావుపల్లి గ్రామంలో ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న గ్రామ సచివాలయంకు సంబంధించి శ్లాబ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా పెద్దూరు గ్రామంలో రైతుభరోసా కేంద్రం పనులు దాదాపు పూర్తి కావచ్చుయన్నారు. గ్రామంలో రైతుభరోసా కేంద్రం గ్రామ సచివాలయంలో పాటు ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని పేర్కొన్నారు. సంతోషపురం గ్రామ పంచాయతీలో రైతుభరోసా కేంద్రం గ్రామ సచివాలయ భవనంతో పాటు ఆరోగ్య కేంద్ర భవనం పనులు పూర్తయ్యాయన్నారు. అదేవిధంగా చిన్న గొడవ గ్రామంలో సచివాలయ భవనం త్వరలోన మాజీ మంత్రి కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి చేతుల మీదుగా ప్రారంభించనున్నామని తెలిపారు. ఆయా గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులకు సంబంధించి ఒక్కొక్క భవనానికి 40 లక్షల రూపాయలు, అదేవిధంగా రైతుభరోసా కేంద్రం నిర్మాణానికి 20.80 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నామన్నారు.

## విద్యుత్ సమస్యలపై అవగాహన సదస్సు

కురుపాం, ఆగస్టు 18 ప్రభాతవార్త



కురుపాం జూనియర్ కళాశాలలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. శుక్రవారం జరిగిన సదస్సులో పలు విద్యుత్ సమస్యలు వచ్చాయి. చైర్‌పర్సన్‌గా డాక్టర్ బి.సత్యనారాయణ సభ్యులుగా ఎస్.హరిబాబు, స్వతంత్ర సభ్యులుగా డాక్టర్ రాయనం సురేంద్రకుమార్ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో పలు సమస్యలు పరిష్కారం చేశారు.

## శ్రావణమాసం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

గరుగుబిల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త



శ్రావణమాసం సందర్భంగా మండల పరిధిలోని రావివలస గ్రామంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో సంతోషిమాత ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. వచ్చే నెల 15వ తేదీ వరకు శ్రీ సంతోషిమాత ఆలయంలో శ్రావణశుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రదాన అర్చకులు తామరాపల్లి వెంకటలక్ష్మి నరసింహమూర్తి తెలిపారు. అదేవిధంగా ఈ నెల 31వ తేదీన శ్రావణ పౌర్ణమి సందర్భంగా ప్రాత: కాలమున శ్రీ సంతోషిమాత ఉత్సవ మూర్తికి క్షీరాభిషేకం కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం ప్రత్యేక పీఠంపై సంతోషిమాతను అవగాహనం చేయనున్నామని, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులు పొందాలని కోరారు. అదే విధంగా ఈ నెల 25వతేదీన వరలక్ష్మి వ్రతములను నిర్వహించనున్నామన్నారు. ఈ మేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలు

గరివిడి, ఆగస్టు 18 ప్రభాతవార్త



స్థానిక సహాయ్ పార్క్‌లో సహాయ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేజాజీసుభాష్ చంద్రబోస్ వర్థంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సహాయ్ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన వేడుకల్లో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎస్.ఎం.ఎస్ పరిశ్రమ యూనిట్ హెడ్ వాకాడ గోపి, గరివిడి ఎస్.ఐ దామోదరరావు, ఉప్పు శ్రీను, తదితరులు సుభోష్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన దేశ స్వాతంత్ర్య ఆవిర్భావానికి, బ్రిటీష్ వారికి ఎదురు తిరిగే ధీరత్వాన్ని,ధైర్యాన్ని పోరాట పటిమని వివరించారు. శత్రు సైన్యాన్ని ఎదుర్కొన్న పోరాట యోధుడు, ధీరుడు అంటూ వక్తలు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ కీర్తిని కొనియాడారు. కార్యక్రమంలో కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, వైకాపా పట్టణ అధ్యక్షుడు బొంపల్లి వెంకట్రావు, సహాయ్ ప్రతినిధులు బడిగంటి సీతారాం, పక్కి శ్రీనివాస్, కొట్టు ఉమామహేశ్వరరావు, పట్నాయక్, సంతోష్, హెచ్.ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన కుంబా రవిబాబు

శృంగవరపుకోట, ఆగస్టు 18 ప్రభాతవార్త



ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వంచే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించిన రాష్ట్ర ఎస్.టి కమిషన్ మాజీ చైర్మన్, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కుంభా రవిబాబు శుక్రవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కార్యక్రమానికి ఎమ్మెల్సీ రఘురాజు హాజరై ఆయనకు పుష్పగుచ్ఛం అదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేపాడ ఎంపిపి దొగ్గ సత్యవంతుడు, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.జగన్నాథం, వేపాడ మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

విజయనగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త

నియోజకవర్గ స్థాయి సమీక్షలో భాగంగా శనివారం బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అధ్యక్షతన జరిగే సమావేశంలో జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, తదితరులు పాల్గొంటారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో పాటు, నియోజకవర్గంలోని వివిధ మండలాలు, మున్సిపాలిటీ అధికారులు ఈ సమావేశానికి హాజరవుతారు.

## బొనమాళి పాఠశాలను విలీనం చేయొద్దు

ఇచ్ఛాపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త



కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ బొనమాళి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జెన్నాఘాయి పాఠశాలలో విలీనం చేయవద్దని సీడాప్ చైర్మన్ శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. 40మంది విద్యార్థులు చదువుతున్నారని, నిరుపేద సామాజికవర్గానికి చెందిన విద్యార్థులు జెన్నాఘాయికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, డ్రాపౌట్స్ లేకుండా ఉండాలంటే గ్రామంలో పాఠశాలను పునఃప్రారంభించాలని కోరారు.

## వైఎస్సార్ సీపీ వెంటే రెడ్డిక సామాజిక వర్గం

ఇచ్ఛాపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రెడ్డిక సామాజిక వర్గం ఉంటుందని రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి అన్నారు. పార్టీని బలహీనపరిచే విధంగా రెడ్డిక సామాజికవర్గం రానున్న ఎన్నికల్లో దూరమవుతున్నట్లు చేస్తున్న ప్రచారాలను ఖండించారు. రెండు రాష్ట్రస్థాయి చైర్‌పర్సన్ పదవులు మున్సిపల్ చైర్మన్ పదవి, రెండు ఎంపీపీ పదవులు, ఒక జెడ్పీటీసీ పదవిని ఇచ్చిన పార్టీతోనే కొనసాగుతామని చెప్పారు. అధినాయకత్వం ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పని చేసి గెలిపించి విజయం సాధిస్తామని చెప్పారు. పార్టీలో ఉంటూ పదవులు పొంది ద్రోహం చేసేవారికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దక్కత నూకయ్యరెడ్డి, పిట్ట మామయ్యరెడ్డి, ఆర్.చిట్టిబాబు, రంగాల కృష్ణారెడ్డి, కారంగి త్రినాధరెడ్డి, దక్కత జయదేవ్‌రెడ్డి, ఆశి పురుషోత్తం, ఈదుపురం సచివాలయం కన్వీనర్ వరలక్ష్మి, లోపింటి దీనబందురెడ్డి, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాసంతి పట్నాయక్ సేవలు ఆదర్శం

ఇచ్ఛాపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త



భిర్లంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పని చేసి మండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన వాసంతి పట్నాయక్ సేవలు ఆదర్శమని ప్రస్తుత హెచ్‌ఎం వెంకటరమణ అన్నారు. ఉపాధ్యాయులు భాస్కర్‌పాడి, రాజేశ్వరరావు బదిలీపై వెళ్లడంతో వారిని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాణి బెహరా, అశోక్, రాజేష్, భాస్కర్‌రెడ్డి, రాజు, వెంకట్, అమర్, రవీంద్ర రౌళో, పార్వతి, దమయంతి, లక్ష్మిశెట్టి, సంతోషిణి, శివరాం తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం 25 Glorious years వార్త

## ఆసుపత్రులకు పది ఏసిలు అందజేసిన యూనియన్ బ్యాంకు

విజయనగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త



నగరంలోని రెండు ఆసుత్రులకు పది ఎయిర్ కండిషన్ యూనిట్‌లను యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాంతీయ సమకూర్చింది. ఈ మేరకు రూ.3.54 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన పది ఏ.సిలను ఆ బ్యాంకు ప్రాంతీయ హెడ్ పి.నరేస్ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. నగరంలోని గోషాసుపత్రికి ఐదు ప్రభుత్వ సార్వజన ఆసుపత్రికి ఐదు ఏసిలను అందజేయాలని కోరారు. తమ బ్యాంకు కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల నుంచి వీటిని అందజేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆసుపత్రులకు ఏ.సిలు అందజేసిన యూనియన్ బ్యాంకు యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ ఆభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్.డి.ఎం శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## ప్రజావసరాల మేరకు రోడ్ల విస్తరణ

### విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ విజయ నిర్మలా

విజయనగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త



ప్రజావసరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రోడ్లు, ఇతర సౌకర్యాలను అభివృద్ధి చేస్తోందని మహా విశాఖ ప్రాంతీయ నగరాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మలా అన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ నిధులు రూ.3.22 కోట్లతో నగరంలోని రోడ్డు భవనాల కూడలి నుంచి పాల్‌నగర్ వరకు చేపట్టనున్న 1.03 కిలోమీటర్ల రోడ్లు విస్తరణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయనగరం పట్టణలో డిప్యూటీ స్పీకర్ నేతృత్వంలో వివిధ రకాల గ్రాంట్‌లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జనుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఐదు మున్సిపల్ వార్డులతో పాటు పరిసర పది గ్రామాల ప్రజలకు కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ రోడ్డును రెండు లైన్ల బి.టి రోడ్డుగా అభివృద్ధి చేసి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేస్తామని, రోడ్డుకు ఇరువైపులా కాలవలు కూడా నిర్మించనున్నట్టు విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ వెల్లడించారు. నగర ప్రముఖులు వి.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో గత నాలుగున్నరేళ్ల కాలంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో నగర రూపురేఖలు మార్చే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వి.విజయలక్ష్మి, కార్పొరేటర్లు పిన్నింటి కళావతి, వి.ప్రభాకర్‌రెడ్డి, తొగరోతు సంధ్యారాణి, దాసరి సత్యవతి, విఎంఆర్‌డిఎ పర్యవేక్షక ఇంజనీరు వి.భవానీశంకర్, ఇ.ఇ శ్యాంప్రసాదరావు, డిఈ కార్తీక, డీఇ ప్రసాద్, మున్సిపల్ ఇంజనీరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 30 రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల గృహ ప్రవేశాలు

### జిల్లాలో 36 వేల ఇళ్లను ప్రారంభానికి సిద్ధం చేయాలి

### బొబ్బిలిలో జిల్లాస్థాయి గృహ ప్రవేశ కార్యక్రమం

విజయనగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల జగనన్న ఇళ్లలో ఈ నెల 30 సామూహిక గృహ ప్రవేశాలు జరగనున్నాయని గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి జిల్లా ప్రత్యేక అధికారి బి.ఎం దివాస్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని సామర్లకోట వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. బి.ఎం దివాస్ జిల్లాలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని వివరించారు. జిల్లాలో తొలివిడత 36,030 ఇళ్ల నిర్మానం లక్ష్యం కాగా, ఇప్పటి వరకు సుమారు 34,050 ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యిందని చెప్పారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వాటిని ఈ నెలాఖరుకి పూర్తి చేసి, ప్రారంభానికి సిద్దం చేయాలని ఆదేశించారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్లు సుమారు 40 వేల సోక్‌పిట్స్ నిర్మాణంలో కూడా లక్ష్యాల మేరకు పూరిత చేయాలని చెప్పారు. ఎంపిడిలు, మున్సిపల్ కమిషనర్లు గృహ నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని సూచించారు. ఈ ఇళ్లు పూర్తి కాగానే రెండో దశ ఇళ్లను డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు తగిన రోజువారీ ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి బి.ఎం దివాస్ మాట్లాడుతూ జగనన్న గృహ నిఆర్మణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. దేశంలోనే అత్యంత భారీ స్థాయిలో చేపట్టిన ఈ గృహ నిర్మాణ కార్యక్రమంలో తొలివిడత ఇళ్లను ఆగస్టు 30న ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.దీనిలో భాగంగా జిల్లాలో బొబ్బిలి జగనన్న లే అవుట్‌లో జిల్లాస్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సామూహిక గృహ ప్రవేశాలకు మరో పది రోజులు మాత్రమే గడువు ఉందని, ఈ లోగా ఇచ్చిన లక్ష్యాలను అనుగుణంగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీని కోసం రోజువారీ లక్ష్యాలను ఏరాపటు చేసుకోవాలని ప్రతిరోజూ కనీసం 300 ఇళ్ల స్టేట్ అప్టేషన్ జరగాలని ఆదేశిచంఆరు. ఇసుక, సిమ్మెంటు, ఐరన్ లభ్యతపై ఆరా తీశారు. గృహ నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాదాన్యత ఇస్తోందని, బిల్లులకు ఎక్కడా సమస్య లేదని చెప్పారు. ఈ నెలలో సుమారు రూ.900 కోట్లు బిల్లులు విడుదల కానున్నాయని తెలిపారు. కనీసం 25 పైబడి ఇళ్లను జగనన్న కాలనీకి స్వాగత ద్వారం నిర్మించాలని ఆదేశించారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా, దేశంలోనే రికార్డుస్థాయిలో ఒకేసారి రాష్ట్రంలో 30 లక్షల ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని దివాస్ చెప్పారు.వేల కోట్ల రూపాయల ఖర్చుతో భూసేకరణ చేసి, మౌలిక వసతులను కల్పించి ఇళ్ల పట్టాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జోరుగా తొలిదశ ఇళ్ల నిర్మానాలు జరుగుతున్నాయని, పురాతన కాలనీలో ఫొటోలను వీడియోలను సంబంధిత వెబ్‌సైట్‌లో వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మకమైన పిఎంఎవై అవార్డు ఈ సారి కూడా మన రాష్ట్రానికి రావాలని, అందుకు గృహ నిర్మాణ శాఖ అధికారులు తనవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ వెరిఫికేషన్ బుధవారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని దివాస్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెకుట డైరెక్టర్ వి.శ్రీనివాస్, హౌసింగ్ డిఇలు, ఏఈలు, ఎంపిడిలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## 23న న్యూమాడ్యుల్ లీగల్ ఎవేనెస్ క్యాంప్

విజయనగరం, ఆగస్టు 18 ప్రభాతవార్త

ఈ నెల 23న జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయసేవా సదన్‌లో న్యూ మాడ్యుల్ లీగల్ ఎవేర్‌నెస్ క్యాంప్ జరుగుతుందని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఈ సందర్భంగా వివిధ న్యాయపరమైన అంశాలు, చట్టాలపై నిపుణుల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా నల్సా (ఎన్.ఎ.ఎల్.ఎస్ఎ) స్కీం -2015 కింద మానసిక, శారీరక వికలాంగులకు, డ్రగ్స్ బాధతులకు న్యాయ సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ,డుమా, వైద్యాఆరోగ్యశాఖ, సర్వశిక్షాభియాన్, పశు సంవర్ధకశాఖ, మత్స్యశాఖ, ఆయుష్, మార్కెటింగ్,జిసిసి, ఔషద నియంత్రణ తదితర శాఖాలతో పాటు గురుదేవా చారిటబుల్ ట్రస్టు కూడా తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

19-8 Pg 9 cheli :Layout 1 1/1/02 6:49 AM Page 1



# మహిళల ఉమ్మడి శక్తి 'రసోయి'



మా ఆయన కిరాణా దుకాణంలో పని చేస్తాడు. నాకేమో వంట తప్ప మరో ప్రపంచం తెలీదు. ముగ్గురు పిల్లలు..పోషణే కష్టం. ఇక చదువులేం చదివిస్తామన్న బెంగ ఉండేది. ఇప్పుడు నా పిల్లలు కాన్వెంట్‌లో చదువుతున్నారు' అని ఆనందంగా చెబుతోంది. రూపాయి కావాలన్నా మా ఆయన ముందు నిల్చోవాల్సిందే. నాకంటూ ఓ గుర్తింపే ఎరుగను. ఎప్పుడైనా బయటికి వెళ్లినా కొందరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాక ముడుచుకుపోయేదాన్ని. అలాంటి నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఎవరి ఆధారమూ లేకపోయినా బతకగలనన్న ధైర్యం వచ్చింది. కొంత ఇంగ్లీష్ కూడా నేర్చుకున్నా'నంటోంది దేవి.

వీళ్లిద్దరే కాదు.. బిహార్‌లో గడపదాటి కాలు బయటపెట్టని ఎంతోమంది గృహిణులు సంపాదిస్తున్నారు. ఉమ్మడిగా చేరి వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడటమే కాదు. రూ.55 కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించారు. వాళ్ల కథేంటో తెలుసుకుందాం.

**దీ దికి రసోయి...**

2018లో పైలట్ ప్రాజెక్టు కింద బిహార్‌లోని వైశాలీ జిల్లాలో ప్రారంభమైంది. గ్రామీణ ప్రాంత మహిళల అభివృద్ధి కోసమని అక్కడి ప్రభుత్వం 'జీవిక' అనే కార్యక్రమం ద్వారా దీన్ని ఆరంభించింది. కేరళలోని 'కుడుంబశ్రీ కేఫ్' దీనికి ఆదర్శం. ఇదో విమెన్ నెట్‌వర్క్. చిన్న రెస్టారెంట్లు, హోటళ్ల మహిళలే నిర్వహించుకుంటూ ఉపాధి పొందుతున్నారు. వీళ్లను అనుసరించే బిహార్‌లో 'దీదీ కి రసోయి' ప్రారంభమైంది. ప్రపంచ బ్యాంకూ దీనికి సాయమందించింది. ఆసక్తి ఉన్న మహిళలను జీవిక బృందం ఎంపిక చేస్తుంది. వారికి శుభ్రత నుంచి కస్టమర్ సర్వీస్, వంట గది నిర్వహణ, కస్టమర్లతో ప్రవర్తించే తీరు మొదలైన వివిధ అంశాల్లో శిక్షణనిస్తారు. ఆపై పెట్టుబడి దగ్గర్నుంచి, ఎక్కడ ప్రారంభిస్తే లాభాలొస్తాయనేదీ ఆ బృందమే పరిశీలిస్తుంది. సరకులు, కావల్సిన సామగ్రి సహా అందిస్తాయి. అంతేకాదు. ఆరోగ్యం సహా వివిధ ప్రభుత్వ విభాగాలు వీరికి అండగా ఉంటాయి. వీళ్ల చేయాల్సిందల్లా ఆరోగ్యకరమైన ఆహారాన్ని వండి, అందివ్వడం. మొదట ప్రభుత్వ ఆసుపత్రుల్లో మొదలైన ఈ గృహిణుల సేవలు.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. ఎస్‌బిఐ, ఆర్‌బిఐ ఆఫీసులు, రెసిడెన్షియల్ స్కూళ్లకు విస్తరించాయి. రాష్ట్రవ్యాప్తంగా 97 కిచెన్లు ఏర్పాటు అయ్యాయి. నిర్వహణ అంతా మహిళలదే. హెడ్ కుక్, కౌంటర్ స్టాఫ్. ఇలా హోదాలూ ఉంటాయి. విధులను బట్టి ఒక్కొక్కరికీ నెలకు రూ.8వేల నుంచి 10వేల వరకూ జీతాలొస్తున్నాయి. పోషకాలతో కూడిన ఆహారమే వీళ్ల మెనూలో దొరుకుతుంది. ఏ రోజుకారోజు మహిళలే నిర్ణయించుకొని వంటకాలు సిద్ధం చేస్తారు. ఆసుపత్రుల్లో ఆరోగ్యకరమైన ఆహారం అందివ్వడంతోపాటు మహిళలకు ఉపాధి కల్పించినట్లు అవుతుందన్న ప్రభుత్వ ఆలోచన రెండు వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. వీధి కన్నురుగని గృహిణులను తమ కాళ్లమీద తాము నిలబడేలా చేస్తోంది. ఏర్పాటు చేసిన ప్రతిచోటా లాభాల బాట పట్టడమే కాదు. ఆన్‌లైన్ సేవలూ అందిస్తున్నారు. ప్రస్తుతం దీదీ కా రసోయి రూ.55 కోట్ల టర్నోవర్‌నీ అందుకుంటోంది. అందుకే ఇతర ప్రాంతాకీ విస్తరించే ఆలోచనలో ఉంది బిహార్ ప్రభుత్వం. మహిళల ఉమ్మడి శక్తికి ఈ రసోయీ చిహ్నంలా ఉంది కదూ ? ❑

# వెనిగర్‌తో శుభ్రం చేయండి..



నేల, వంటగట్టు, స్నానాలగది.. ఇలా ఒక్కోదాన్నీ శుభ్రం చేయడానికి ఒక్కో లిక్విడ్ వాడుతుంటాం. వాటల్లోని రసాయనాలతో ప్రమాదం కదా.. బదులుగా వైట్ వెనిగర్ ప్రయత్నించి చూడండి.

- ఒక వంతు నీళ్లకు, రెండు వంతుల వెనిగర్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోయండి. దాంతో అద్దాలు, కిటికీలను తుడిస్తే దుమ్ము, మరకలు పోవడమే కాదు..మెరుస్తాయి కూడా!
- వంటగట్టు పదే పదే తుడుస్తుంటాం. శుభ్రంగా కనిపించడానికే కాదు.. బ్యాక్టీరియా వగైరా చేరతాయన్న భయమూ దానికి కారణమే. అరగ్లాసు చొప్పున వెనిగర్, నీళ్ల తీసుకుని, దానికి కొన్ని చుక్కల లిక్విడ్ సోప్ కలిపి తుడవండి. మొండి మరకలు పోతాయి. ఇంకా దుర్వాసనలూ, కీటకాల బెడదా ఉండదు.
- రెండు టేబుల్ స్పూన్ల వెనిగర్‌కి చెంచా ఉప్పు కలిపి వాటర్ ట్యాప్‌లకు పట్టించి, రాత్రంతా వదిలేయాలి. ఉదయాన్నే నీటితో కడిగేస్తే సరి. నీటి మరకలు, వాటిపై పేరుకున్న తుప్పు వంటివన్నీ పోతాయి.
- స్నానాలగది గోడంతా సబ్బు మరకలతో నిండి, త్వరగా వదలవు. వైట్ వెనిగర్‌కు బేకింగ్ సోడా కలిపి, స్పాంజ్‌తో రుద్దండి. కొద్ది సేపయ్యాక రుద్ది కడిగితే మరకలు మాయం.
- టాయ్‌లెట్ కద్దిరోజులకే రంగు మారడం గమనిస్తుంటాం కదా! దాని మీ వెనిగర్‌ని నేరుగా పోసి 2,3, గంటల వదిలేయండి. తర్వాత నీటితో రుద్ది కడిగేస్తే సరి. అయితే వెనిగర్ గాఢత పోవడానికి మాత్రం కొంత సమయం పడుతుంది. త్వరగా వదలాలంటే ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్‌ని చల్లడం మేలు.
- గచ్చు తుడిచాక నేలమీద ఎండిన నీటి మరకలు కనిపిస్తుంటాయి. అరబకెట్ నీళ్లకి పావుకప్పు వెనిగర్ కలిపి తుడిచి చూడండి. ❑

# అందమైన కుచ్చుల బ్లౌజ్..



ట్రెండింగ్ దుస్తుల్ని ఎంచుకోవడంలో తగ్గేదే లేదంటున్నారు మగువలు. వారి అభిరుచులకు తగ్గట్టుగానే ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు మార్కెట్లోకి వస్తున్నాయి. నిన్నమొన్నటి వరకు బ్లవుజుల్లో డీప్‌నెస్, బోట్‌నెస్‌ల హవా నడిచింది. కానీ ప్రస్తుతం ఈ తీరు మారింది. మగువల మెడల్లో నగలకు చోటులేకుండా రకరకాల డిజైనర్ నెక్‌లు ఆ స్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. ఈ హెవీ హై నెక్‌లను వేసుకుని తారలూ మురిసిపోతున్నారు. ఇంకెందుకు ఆలస్యం మీరు ప్రయత్నించేయండి మరి.













**చెలి చిట్కా**

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి. ❑

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో కండ్లకలక-2



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

రకాలు....వ్యాధి తీవ్రతను బట్టి

మైల్డ్ కంజెక్టివైటిస్ : వ్యాధి లక్షణాలు మైల్డ్‌గా ఉండి దానంతట అదే 3-4 రోజుల్లో తగ్గిపోతోంది.

సివియర్ కంజెక్టివైటిస్ : వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లల్లో ఇన్ఫెక్షన్స్ వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

రికరెంట్ కంజెక్టివైటిస్ : స్టీవెన్స్ జాన్సన్ సిండ్రోమ్, ఎలర్జీల వల్ల కొందరిలో తరుచుగా లేదా ప్రతి సంవత్సరం కండ్ల కలక వస్తుంది.

4. అక్యూట్ కంజెక్టివైటిస్ : వ్యాధి లక్షణాలు 1-2 వారాలకి తగ్గిపోతుంది. 5. క్రానిక్ కంజెక్టివైటిస్ : వ్యాధి లక్షణాలు తగ్గడానికి 4-5 వారాలు పడుతుంది.

**వ్యాధి లక్షణాలు :** దురదలు, ఇరిటేషన్ కనురెప్పల వాపు, కళ్ళు ఎర్రబడడం, నీళ్ళు కారడం, కళ్ళ మంటలు, వెలుతుర్ని చూసిన నొప్పి, కండ్లు పొడిబారినట్లు, ఇసుక పోసినట్లుండి, తాకినా బాధగా ఉంటుంది. కళ్ల నుండి పచ్చటి/ చిక్కటి స్రావాలు కారడం, పసుపు పచ్చని లేదా నీళ్ళ వంటి స్రావాల వల్ల కనురెప్పలు ఉదయాన అంటుకొని పోతాయి. కనురెప్పలపై పక్కులు కట్టడం, జ్వరం, చూపు మసకగా ఉండడం, చెవి, ముక్కు గొంతు ఇన్ఫెక్షన్స్, దగ్గు, జలుబు వంటి లక్షణాలుంటాయి.

**వ్యాధి నిర్ధారణ :** కన్ను వ్యాధి లక్షణాల్ని బట్టి వ్యాధిని నిర్ధారించ వచ్చు.

కాంప్లికేషన్స్ : కార్నియా అల్సర్, కంటిపై మచ్చలు, తరుచు ఇన్ఫెక్షన్‌స రావడం, కనుర్ప్పెల వాపు, కన్నీటి గ్రంథులు బ్లాక్ కావడం వంటి కాంప్లికేషన్స్ వస్తాయి.

**జాగ్రత్తలు :** చికిత్స : ఏ కారణం వల్ల, ఏ రకం కండ్లకలక వచ్చిందో గమనించాలి. 5% మందిలో ఎటువంటి కారణం కన్పించదు. అంటువ్యాధులు (మజిల్స్, చికెన్‌పాక్స్) ప్రబలినపుడు వ్యాధి వ్యాపించకుండా చూడాలి. ఇంట్లో, స్కూల్‌లో ఎవరికైనా కండ్లకలక ఉంటే సపరేట్‌గా ఉంచాలి. తాకినా, దగ్గినా, తుమ్మినా, స్రావాల వల్ల రోగి వస్తువుల వాడినా వ్యాపిస్తుంది. కాబట్టి రోగికి క్లోజ్‌గా ఉండరాదు. రోగి వస్తువుల్ని సపరేట్‌గా ఉంచాలి. మురికి చేతులతో కళ్ళు నూసుల్ని తీయరాదు. గోరు వెచ్చని శుభ్రమైన క్లాత్ లేదా దూదితో తడిపి క్లీన్ చేయాలి. కంటిని శుభ్రమైన నీటితో కడగాలి. చల్లని క్లాత్ అప్లై చేయడం వల్ల వాపు, నొప్పి తగ్గుతుంది. దురదలున్నప్పుడు కళ్ళు రుద్దుకూడదు. గర్భిణీల్లో గనేరియా, క్లామిడియా వంటి సుఖ వ్యాధులు లేకుండా ఆంటినేటల్ చెకప్‌లో చూసుకోవాలి. ఆంటి హిస్టమిన్ ఐ డ్రాప్స్ ఎలర్జిక్ కంజెక్టవైటిస్‌కి, ఆంటి బయాటిక్ ఐ డ్రాప్స్ ఇన్ఫెక్టివ్ కంజెక్టవైటిస్‌కి వాడాలి. ఇవేగాక నోటి ద్వారా మందులు, డ్రాప్స్, ఆంటి ఎలర్జిటిక్ మందుల్ని వాడాలి. గోరు వెచ్చని నీటితో స్రావాల్ని, కంటిని క్లీన్ చేసి కాపడం పెట్టాలి. చేతుల పరిశుభ్రత పాటించాలి. **హోమియో చికిత్స :** ఎకోనైట్ 6-30 కండ్లలో ఇసుకపోసి నట్లు బాధ, వాపు, కళ్ళు, ఎర్రబడి వెలు తుర్ని చూడ లేకపోవ డం, చంటి పిల్లల్లో వచ్చే కండ్లకల కకి మంచి మందు. **బెల్లడోనా :** 3- 30 : కండ్లు ఎర్ర బడి నీళ్లు కారడం, కండ్లు ఆర్చు కొని పోయిన


ట్లుండి వెలు తుర్ని చూడ లేకపోవ డం

ఉన్నప్పుడు ఆక్యునెటే కంజెక్టవైటిస్‌కి మంచి మందు.

**యుఫ్రేషియా 3-30 :** కనురెప్పలు వాచి ఎర్రబడి ఒరుపు కల్గించే నీళ్లవంటి స్రావం, ముక్కు గొంతు ఇన్ఫెక్షన్స్, పొంగు, చికెన్ పాక్స్ వ్యాధులున్నప్పుడు ప్రివెంటివ్‌గా వాడుకోదగ్గ మందు.

**మెర్క్‌సాల్ 30:** పసుపు పచ్చని స్రావంతో కళ్ళు అంటుకొని పోవడం, రాత్రిళ్ళు బాధ ఎక్కువ. కనురెప్పలు దళసరెక్కడం, వంటి బాక్టీరియల్ కంజెక్టివైటిస్‌కిది మంచి మందు.

**సల్ఫర్30:** రికరెంట్, క్రానిక్ కంజెక్టివైటిస్‌వల్ల కళ్ళ మంటలు ఎర్రబడి



నీళ్లు కారడం, తలనొప్పి ఉన్నప్పుడు వాడుకోవచ్చు. ఇనేగాక రూస్టాక్స్, గ్రాఫైటిస్, నేట్రం మూర్, ఆర్జెంటిమ్ నైట్రికమ్, ఎపిస్, ఫాస్పరస్, పల్సటిల్లా మందుల్ని లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. ❑

# దత్తాత్రేయుడు

దాత్తత్రేయుడిని మాయాయుక్తావ ధూత అని, విశ్వంభరావధూత అని కూడా అంటారు. ఒక్కొక్క లీల అలా వారికి ఒక్కొక్క పేరును తెచ్చిపెట్టింది. కౌపీనధారి, యువకుడు, ద్విబాహువు, దండ భిక్షాపాత్రధారియై ఆయన ఒక రోజు బిక్ష కోసం శీలుడు అనే బ్రాహ్మణుని ఇంటిలోకి ఒక కుక్కతోపాటి ప్రవేశించాడు. శీలుడు శ్రాద్ధ కర్మలను జరిపిస్తున్నాడు. ఆ మధ్యాహ్నవేళ, ఈ భిక్షువు సరాసరి వెళ్లి పీటమీద కూర్చొన్నాడు. ప్రక్కనే నల్లని కుక్క నిల్చొంది శీలుడు, ఇతరులు ఆశ్చర్యభకితులయ్యారు. శీలుడు తిరస్కార భావంతో కొన్ని ప్రశ్నలేశాడు. భిక్షుమిచ్చిన సమాధానాలు ఆతని కళ్ళు తెరిపించాయి. శీలుడు ఆయన శరణువేడి, నెయ్యి తెనె పూలతో పూజించాడు. ఆయనకు శ్రాద్ధాన్నమిచ్చి, తాంబూల ఆరతులిచ్చాడు. దీన్నంతా చూసిశ్రాద్ధభోక్తలు శీలునిపై ఆగ్రహించి వెళ్లిపోయారు పట్టణములోకి పోయి బ్రాహ్మణులనంతా ప్రోగు చేసి విషయాన్ని చెప్పారు. అందరూ శీలుని ఇంటికివచ్చి దత్తాత్రేయుని నిలదీశారు. బ్రహ్మకర్మను భ్రష్టంచేస్తారా? అన్నారు. భిక్షురూపంలో వున్న దత్తుడు వారితో బ్రహ్మ కర్మ అంటే నాకు తెలీదు. ఆత్మ ఒక్కటే తెలుసు అన్నాడు. వారు 'ఓంకారమే బ్రహ్మము. నిత్యనైమిత్తికమని కర్మలు ద్వివిధము. నీవు భ్రష్టుడవు గనుక వేదాలు వినరాదు, అన్నారు. అప్పుడు భిక్షువు, కుక్కవంటి సగుణమైన నిత్యనైమిత్తిక కర్మలకు అనర్హుడనే, కారణం నేను మాయా రహితుడను. అయినా కుక్కకు అవన్నీ తెలుసు అంటూ తన కుక్కవైపు చూశాడు. ఆ కుక్క వేదాలు, శాస్త్రాలు వల్లించింది, అందరూ ఆ భిక్షు శరణుపొందారు. శీలుడికి ఉపదేశించి ఆ భిక్షువు వెళ్లిపోగా అందరు ఆయన్ను అనుసరించారు.కర్మలను గూర్చి వివరించే శాస్త్రాలకన్నా ఆత్మజ్ఞానం మిన్న అని దత్తాత్రేయుల వారు సూచించారు. వేదాలు వరమాత్మచుట్టూ తిరిగే కుక్కలు. మనం కోరాల్సింది పరమాత్మను (ఆత్మను)గానీ కుక్కల్నికాదు. ఆత్మజ్ఞానమే శాస్త్రం జ్ఞానము కన్నా ముఖ్యం. ఆధారం 'శ్రీగురుగీత' ఆచార్య ఎక్కిరాల భరద్వాజ శ్రాద్ధకర్మలను చేస్తూ కాలాన్ని గడపటం కన్నా ఆత్మజ్ఞానం కొరకు శ్రమించటం శ్రేష్టం అను సూచన కూడా ఉంది ఇందులో.

**- రాచమడుగు శ్రీనివాసులు**

**ఆధ్యాత్మికం**

# హెర్బల్ బ్లీచ్ ఇంట్లోనే ఇలా..



ఫేషియల్ బ్లీచ్ అనగానే అందరి చూపూ బ్యూటీ పార్లర్ల వైపే ఉంటుంది. కానీ, కాస్త ఓపిక వహిస్తే ఇంట్లోనే సులభంగా బ్లీచ్ తయారు చేసుకోవచ్చు. ఇదేదో బాగుందే! ఎలా సాధ్యం అనుకుంటున్నారా? అదెలాగో తెలుసుకోవాలంటే ఇది చదవాల్సిందే మరి !

**కావాల్సినవి :** పుల్లటి పెరుగు-పావుకప్పు, పసుపు-పావు టీస్పూన్, చందనం పౌడర్-పావు టీస్పూన్, నిమ్మరసపం - ఒక స్పూన్, తేనె-2 టీస్పూన్లు, నిమ్మతొక్కల పొడి-పావు టీస్పూన్, నారింజ తొక్కల పొడి-పావు టీస్పూన్,

**బ్లీచ్ వేసుకునే విధానం :** పైన చెప్పినవన్నీ ఒక గిన్నెలో వేసి బాగా కలపాలి. ముఖాన్ని శుభ్రపరుచుకుని తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా అప్లై చేసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాల తర్వాత మర్దన చేస్తూ శుభ్రపరచుకోవాలి. దీన్ని వారానికి ఒకసారి వేసుకోవచ్చు. సున్నిత చర్మ తత్వం ఉన్నవారు దీనిని వాడే విషయంలో ఒసారి వ్యక్తిగత సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# మైగ్రెయిన్‌ను తగ్గించే చిట్కాలు..



చాలామంది మహిళల్లో భరించలేని మైగ్రెయిన్ నొప్పి వస్తూ ఉంటుంది. పోషక విలువలున్న ఆహారం తీసుకోకపోవడంతో కూడా ఈ సమస్య ఎక్కుయ్యే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మైగ్రెయిన్‌ను నియంత్రించడానికి కొన్ని ఆహార పదార్థాలను సూచిస్తున్నారు.

**ఆకుకూరలు :** ఆకు కూరలు, ఆకుపచ్చ కూరగాయలు శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తాయి. వీటిలోని మెగ్నీషియం, విటమిన్ బి మెగ్రెయిన్‌ను తగ్గిస్తాయి. పచ్చగా ఉన్న కూరగాయలు తినడం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ స్థాయులు మెరుగుపడి తలనొప్పి దూరం అవుతుంది.

**అరటి పండ్లు :** ఈ సమస్యను తగ్గించటంలో అరటిపండు చక్కగా ఉపయోగపడుతుంది. దీనిలో 74 శాతం నీరు, ప్రొటీన్లు, విటమిన్‌లు ఉంటాయి. తలనొప్పి అనిపించినప్పుడు అరటిపండు తింటే కొంచెం ఉపశమనం ఉంటుంది.

**చాక్లెట్స్ :** కొందరు మాములుగానే చాక్లెట్స్ తింటుంటారు. కానీ వాటి కన్నా డార్క్ చాక్లెట్ తినడంవల్ల ఒత్తిడి తగ్గుతుంది. దీంతో మైగ్రెయిన్ నొప్పికి ఉపశమనం దొరుకుతుంది.

**నీరు తాగటం :** డీహైడ్రేషన్ కారణంగా మైగ్రెయిన్ కనిపిస్తుంటుంది. తగినంత నీరు తీసుకుంటే ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

**పుట్టగొడుగులు :** మైగ్రెయిన్ని ఎదుర్కొనడంలో పుట్టగొడుగులు ఉపయోగ పడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. పుట్టగొడుగు, గుడ్లు, నట్స్ వంటి ఆహార పదార్థాలతో రిబోఫ్లావిన్ అధికంగా ఉంటుంది. ఇది తలనొప్పిని తగ్గించడంలో

## విద్యార్థి రవితేజ మృతిపై రాజాంలో హైటెన్షన్!

రాజాం, ఆగస్టు 18 ప్రభాతవార్త



రాజాం పట్టణంలో అంతకాపల్లి సమీపంలో గురువారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో రవితేజ (21) ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థి మృతిపై విద్యార్థులతో పాటు, స్టూడెంట్ ఫెడరేషన్‌ఖ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనలు, రాస్తారోకోలు, నిరసనలు తెలిపారు. మరణించిన రవితేజ ఎస్సీ బాలురు వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నాడు. తన వ్యక్తిగత పనులు ముగించుకుని రవితేజతో పాటు తన స్నేహితుడు సైకిల్‌పై వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. రవితేజ మృతి చెందగా తోటి స్నేహితుడు గాయాల పాలవ్వడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రవితేజ మృతికి కారకులైన వారిని తక్షణమే పట్టుకుని తగిన శిక్ష వేయాలంటూ విద్యార్థి లోకం హైటెన్షన్ సృష్టించారు. తక్షణమే స్థానిక సిఐ రవికుమార్, చీపురుపల్లి డీఎస్పీ కళ్యాణచక్రవర్తి రంగ ప్రవేశం చేసి నిందితులు పట్టుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు శాంతించి ఆందోళన విరమించారు.

## బడుగులపై పిడుగు

గార, ఆగస్టు 18 ప్రభాతవార్త



అంపోలు పంచాయతీలో ఒక అనాధ కుటుంబంపై అదే గ్రామానికి చెందినవారు దౌర్జన్యం చేశారు. దీనిపై గార పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గార ఎస్సై ఎన్.కామేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం అంపోలు పంచాయతీ మంగళవారంపేటకు చెందిన గుడ్డాల ఆదినారాయణకు తాతలు ఇచ్చిన 5 సెంట్లు భూమిని అదే గ్రామానికి చెందిన వంజరాపు రాజన్న, అప్పలరాజు, అప్పన్న,రాము, ఎర్రయ్యలు ఆ స్థలం ఆక్రమించి అంపోలుకు చెందిన గొండు వెంకటరమణ ప్రోత్సాహంతో దౌర్జన్యానికి దిగి చంపుతాము అని బెదిరించడంతో గార పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కామేశ్వరరావు తెలిపారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల ద్వారా అదనపు ఆదాయం

ఆమదాలవలస, ఆగస్టు 18 ప్రభాతవార్త



మహిళలకు బ్లాక్ పెయింటింగ్ మరియు మగ్గం వర్క్‌పై నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కార్యక్రమాల ద్వారా అదనపు ఆదాయం వస్తుందని సిడ్బి బ్యాంక్ డీజీఎం సుకుమార్ తెలిపారు. శ్రీనివాసాచార్యుల పేట గ్రామంలో ఆర్ట్స్ సంస్థ వారు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈయన మాట్లాడుతూ మహిళలకు ఈ శిక్షణ ఎంత ఉపయోగపడుతుందని వారికి అదనపు ఆదాయం వచ్చేటందుకు ఉపయోగపడుతుందని శిక్షణ అనంతరం యూనిట్ ఏర్పాటు చేసుకుంటే మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూక సన్యాసిరావు, డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 60 మంది మహిళలకు బ్లాక్ పెయింటింగ్ మరియు మగ్గం వర్క్‌లు తయారీలో మంచి గిరాకీ ఉందని ప్రస్తుతం ఉన్న ఫ్యాషన్‌కి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని మహిళలందరూ నేర్చుకోవాలని తెలిపారు. ఈశిక్షణ కార్యక్రమంలో వాసు, భీమవరం అప్పలనాయుడు, సీఈఓ చిక్కోలు చేనేత కంపెనీ మరియు బి.శంకరరావు సీఈఓ మన్యం సహజ ఉత్పత్తిదారుల కంపెనీ సిహెచ్. సూర్యనారాయణ, సీఈఓ గ్రామీణ సహజ రైతు ఉత్పత్తుల కంపెనీ, మహిళలు ఆర్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యుల అంతర్గత అప్పులకే అధిక ప్రాధాన్యత : ఏపీఎం పైడి కూర్మారావు

ఆమదాలవలస, ఆగస్టు 18 ప్రభాతవార్త



మహిళా స్వయంశక్తి స్వయంశక్తి సం ఘాల గ్రేడింగ్‌లో సభ్యుల మధ్య అంతర్గత అప్పులకు అధిక ప్రాధాన్యత ఉంటుందని వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. కలివరం క్లస్టర్ స్థాయి సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలస్థాయిలో 1174 సంఘాలు నెలవారి చేసుకున్న పొదుపు నిల్వలు బ్యాంకు ఖాతాలలో 12 కోట్ల 61లక్షల రూపాయలు ఉన్నట్లు ఇప్పటి వరకు కేవలం 843 సంఘాలు మాత్రమే 4 కోట్ల 17 లక్షలు రూపాయలు పొదుపు నుంచి అప్పుగా వినియో గించుకుంటున్నట్లు వివరించారు. ఇంకా 8 కోట్ల రూపాయలు సభ్యులు తమ అవసరాలకు వినియో గించుకోకుండా, బ్యాంకు ఖాతాలోనే నిల్వ ఉంచుకుని అనవసరంగా అప్పులు వాడుకుని అధిక వడ్డీలు చెల్లిస్తున్నారని ఈ విషయం అందరూ గమనించాలని తెలిపారు. సిబ్బంది అందరూ ఫైనాన్స్ మేనేజ్ మెంట్ శిక్షణ పొంది ఉన్నారు. అయినప్పటికి సొంత నిధులను సంఘాలు సక్రమంగా వినియోగిం చుకునేటట్లు మన సిబ్బంది ఫెసిలిటేట్ చేయడంలో విఫలమవుతున్నట్లు సూచించారు. స్వయంశక్తి సంఘాలలో గ్రామ సంఘాలలో సొంత నిధులను పూర్తిగా వినియోగించుకున్న తర్వా మాత్రమే ఉన్నతి, సిఐఫ్ శ్రీనిధి మొదలగు తక్కువ వడ్డీకి వచ్చిర రుణాలను మాత్రమే వాడుకుని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ పథకాలతో పాటు వీధి వ్యాపారస్తులు, చిల్లర వర్తకులకు వడ్డీ లేకుండా ప్రభ్వుం అందిస్తున్న జగనన్న తోడు రుణాలను కూడా సద్వినియోగ పర్చుకునేటట్లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. మహిళా రైతులందరినీ రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పాటు చేయించి, వారికి బ్యాంకు అనుసంధానం కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. క్లస్టర్ కోఆర్డినేటర్ మామిడి చంద్రరావు, ఎఫ్‌పిఓ సీసీ రామప్పడుతో పాటు కలివరం క్లస్టర్ విఓఏలు పాల్గొన్నారు.

## జగ్గుశాస్త్రులపేట గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఆమదాలవలస, ఆగస్టు 18 ప్రభాతవార్త



ఆమదాలవలస మండలం జగ్గుశాస్త్రుల పేట గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంఓ ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో కళాజాతి కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరుపబడింది. సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్‌బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబ్స్ మన్ టోల్‌ఫ్రీ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వలంటీర్ పవన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాజాతి బృందం కె.శంకరరావు, కె.సత్యనారాయణ, ఎం.లక్ష్మి, సిబ్బంది నిర్వహించారు. సిఎఫ్ఎల్ సిబ్బంది చిన్నా, రామారావు పాల్గొన్నారు.

## ఆశ్రమానికి వాషింగ్ మిషన్ వితరణ

హిరమండలం, ఆగస్టు 18 ప్రభాతవార్త



మండల కేంద్రమైన హిరమండలం 2 సచివాలయం సమీపంలోని ప్రేమసాయి వృద్ధాశ్రమానికి శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎం.అనురాధ, వారి సోదరీమణులు శశికళ, వరలక్ష్మి, తులసీ రత్నం, భారతి, సుజాత, సోదరుడు గోపాలకృష్ణల సహకారంతో వారి తల్లిదండ్రులు ఎం.కూర్మయ్య, లక్ష్మీనారాయణమ్మల జ్ఞాపకార్థం ఆశ్రమ వాసుల సౌకర్యార్థం 20వేలు విలువ చేసే వాషింగ్ మిషన్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఆశ్రమానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఆశ్రమ అభివృద్ధిలో తనను భాగస్వామి చేసినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్.సాయిబాబా, జోషుల గోవిందశర్మ, చంటి మాస్టారు, మేనేజర్ కె.జయరాం, ఆశ్రమ వాసులు కె.నరసింహమూర్తి, పి.పోతయ్య తదితరులు ఉన్నారు.

## హోరాహోరీగా ఉప ఎన్నికలు

బూర్జ, ఆగస్టు 18 ప్రభాతవార్త




మండలంలోని పెద్ద లంకాం పంచాయతీలో సర్పంచ్ ఉప ఎన్నికలు అచ్చంనాయుడు, గోవిందరావుల మధ్య హోరాహోరీగా జరుగుతున్నాయి. నేనంటే నేనే అని ఇద్దరూ పోటీ పడుతున్నారు. ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఓటర్లు ఎటూ తేల్చుకోలేని పరిస్థితి నెలకొంది. వలస ఓటర్లు కూడా గ్రామానికి చేరుకున్నారు. మంచం గుర్తుపై పోటీ చేస్తున్న అచ్చంనాయుడుకు తెలుగుదేశం పార్టీ మద్దతు తెల్పగా, కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న గోవిందరావుకు వైసీపీ నాయకులు మద్దతు తెలుపుతున్నారు. దీంతో ఆ గ్రామపంచాయతీలో హడావుడి నెలకొంది. పోలీసులు ఎన్నికల సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. ఎస్సై అశోక్‌బాబు తన సిబ్బందితో గ్రామానికి వెళ్లి శాంతి భద్రతలు పరిరక్షించాలని కోరారు. ఏది ఏమైనా ఆ గ్రామంలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగనున్నాయి.

## సంతబొమ్మాళి వార్డు మెంబర్ ఎన్నిక వాయిదా

సంతబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త

సంతబొమ్మాళి పంచాయతీ 12వ వార్డు మెంబర్ ఎన్నికలు 23వ తేదీకి వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయని ఎంపీడీఓ ప్రేమలీల తెలిపారు. ఈ వార్డు ఎన్నికకు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. వీరికి శనివారం ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులు తారుమారు కావడం, మొదటి ప్రచారంలో అధికారులు ఇచ్చిన గుర్తులు మారడం నేపథ్యంలో ఎన్నికల అధికారులు మళ్లీ ప్రచారం చేసుకునేందుకు వీలుగా 23వ తేదీకి వాయిదా వేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

## వలస, వారతస్వ పాలనకు విముక్తి

### పాతపట్నం సమగ్రాభివృద్ధి సంకల్పయాత్రలో పల్లెలను చుట్టేస్తున్న సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం/మెళియాపుట్టి, ఆగస్టు 18 ప్రభాతవార్త



పాతపట్నం నియో జకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వ రరావు సంకల్ప యాత్రతో నియోజక వర్గంలోని ప్రతిపల్లెను పలకరిస్తున్నారు. అక్కడి ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటూ వారితో మమేక మవుతున్నారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం తన ఆలోచనలు, విధానాలు గురించి జనాలకు వివరిస్తున్నారు. ఆరోరోజైన గురువారం పాతపట్నం మండలం రొంపివలస, రొమదళ, ఆర్ఎల్.పురం, ఎఎస్.కవిటి, బైదలాపురం, శోభ, సున్నాపురం, సోద, అనంతగిరి, జగ్గిలిబొంతు తదితర గ్రామాల్లోను, అలాగే 7వ రోజు మెళియాపుట్టి మండలం పడ్డ, డబారు, గొడ్డ, ఇలాయిపురం, నేలబొంతు, ముకుందాపురం జలకలింగుపురం, మర్రిపాడు తదితర గ్రామాల్లో సంకల్పయాత్ర కొనసాగింది. సిరిపురం తేజేశ్వరరావు ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు. పాతపట్నం అన్ని రంగాల్లో వెనుక బడటానికి వలస, వారసత్వ నాయకుల పాలనే కారణమని వివరించారు. రాబోయే ఎన్నికల్లో తాను ప్రజా గొంతుకగాపోటీ చేస్తానని, మద్ధతు ఇవ్వాలని కోరారు. పాతపట్నం ఆత్మ గౌరవం కాపాడటం, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే తన సంకల్పమని వివరించారు. సిరిపురం పర్యటించిన ప్రతి చోట ప్రజల నుంచి ఆయన సంకల్పానికి ఆశీస్సులు లభించాయి. తేజేశ్వరరావు లక్ష్యం నెరవేరాలని వృద్ధులు, మహిళలు పెద్ద మనసుతో ఆయన్ని దీవించారు.



## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



సంతబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త

మండలంలోని దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానిం చారు. పాఠశాలలో సుదీర్ఘకాలం సేవలందించిన ఉపాధ్యాయులు పి.అరుణశ్రీ, హిందీ ఉపాధ్యాయులు మర్రిపాడు ఉన్నత పాఠశాలకు, పి.భవానీ గణిత ఉపాధ్యాయులు కోటబొమ్మాళి ఉన్నత పాఠశాలకు, డి.సూర్యకాంతం వ్యాయామ ఉపాధ్యాయులు టెక్కలి బాలికోన్నత పాఠశాలకు, ఎం.సునీత ఆంగ్ల ఉపాధ్యాయులు కోట బొమ్మాళి బాలికోన్నత పాఠశాలకు, ఆర్.చంద్రశేఖరరావు ఫిజిక్స్ ఉపాధ్యాయులు గెద్దలపాడు ప్రాథమికోన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. వీరి సేవలను గుర్తించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య మాట్లాడుతూ బదిలీ అనేది ఉద్యోగంలో ఒక భాగమని, వీరంతా తమ వృత్తిని దైవంగా భావించి తమ తమ విధులను నిర్వర్తించేవారని, వీరు విద్యార్థుల తో ఎంతో మమేకమై ఉండేవారని, నిరంతరం పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ప్రగతికి కృషి చేసే వారని మీ సేవలు మరువలేనివని కొనియాడారు. ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరు పతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయ లక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, కృష్ణవేణి, సీఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగద్ధాత్రి కథానికం ప్రారంభం

ఎచ్చెర్ల, ఆగస్టు 18 ప్రభాతవార్త



మహిళలు ఎలాంటి బాధ్యతలైనా ఎలా స్వీకరిస్తారు, కర్తవ్య సాధన కోసం ఎలా పోరాడుతారు అనే అంశం ఆధారంగా రూపొందిన దీప్తి మన్నె, దర్శిచంద్రప్ప ప్రధాన పాత్రలలో నటించిన జగద్ధాత్రి సీరియల్ ఈ నెల 21 నుంచి ప్రతిరోజూ రాత్రి 7.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. జగధాత్రి అనే ప్రధాన పాత్ర మహిళా సీక్రెట్ ఏజెంట్ చుట్టూ ముడిపడిన పరిస్థితులే ఈ సీరియల్ కథ అన్నారు.

## బిజెపి పటిష్టతకు కృషి చేయండి

### ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పిలి చైతన్యకుమార్


రేగిడి, ఆగస్టు 18 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీని గ్రామస్థాయిలో పటిష్ట పర్చి రానున్న ఎన్నికల్లో బిజెపి విజయానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేయాలని ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కుప్పిలి చైతన్యకుమార్ కోరారు. రేగిడి మండలం ఉంగరాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి నిరంతరం పోరాడుతుందని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అంటే ఏమిటి అనే పేరు వచ్చిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆరాచక పాలనపై బిజెపి నేతలు పోరాటం చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో బిజెపి మరింత బలోపేతం చేయడానికి బిజెపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి విజయనగరం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లి మోహనరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి విజయానికి రాజాం అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెట్టంగి హైస్కూల్ స్థలం ఆక్రమణ

### పరిశీలించిన సబ్ కలెక్టర్ నూరల్‌కమర్

వీరఘట్టం, ఆగస్టు 18 ప్రభాతవార్త



మండలంలోని తెట్టంగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం ఆక్రమణలకు గురైందని, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, పాలకొండ సబ్‌కలెక్టర్ నూరల్‌కమర్‌లకు గ్రామస్తులు స్పందనలో ఫిర్యాదు చేయడంతో శుక్రవారం పాలకొండ సబ్‌కలెక్టర్ నూరల్‌కమర్ గ్రామానికి చేరుకుని పాఠశాల ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గతంలో ఎస్సీ కాలనీకి సమీపంలో ఉన్న స్థలాన్ని జగనన్న లేఅవుట్ దగ్గర కూడా స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఉన్న ఈ గృహాలను తొలగించి వేరే చోట నిర్మాణాలు చేపడితే పాఠశాల అభివృద్ధి చెందుతుందని గ్రామస్తులు సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. పాఠశాలకు నాడు నేడు కింద 41లక్షలు అదనపు తరగతుల కోసం మరో 60లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. అలాగే ఆక్రమణలు వుండడంతో మధ్యంతరంగా ప్రహరీగోడ నిర్మాణం కూడా ఆగిపోయిందని గ్రామస్తులు సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ ఆక్రమణలలో అధికారి కంగా 13 మంది పూరిగుడిసెలను నిర్మించుకున్నారన్నారు. వీరికి వేరే చోట ప్రత్యామ్నాయంగా స్థలాలకు పట్టాలు కూడా అందజేసినట్లు వారు వివరించారు. ఆక్రమణలు తొలగించి తమ గ్రామ హైస్కూల్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని వారు విన్నవించారు. అనంతరం పాఠశాలలోనే పదో తరగతి విద్యార్థులు విద్యాప్రమా ణాలపై ఆరా తీశారు. చక్కగా చదివి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ ఎఎంసి ఉపాధ్యక్షులు పొట్నూరు లక్ష్మణరావు, సర్పంచ్ అలజంగి విజయమ్మ, వైస్‌సర్పంచ్ పొట్నూరు పరిశి నాయుడు, ఎంపీటీసీ ఎస్.చిన్నమనాయుడు, వి.కృష్ణమోహన్, తహశీల్దార్ చందక సత్యన్నారాయణ, మండల విద్యాశాఖ అధికారి గౌరునాయుడు, ప్రధానోపాధ్యాయులు దూసి నాగమణి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఎస్.మారుతీరావు, విఆర్వో రెయ్యన్న, సచివాలయ కార్యదర్శి బంగారుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ జెండా దిమ్మ పునర్నిర్మాణం

పలాస, ఆగస్టు 18 ప్రభాతవార్త



పలసా మున్సిపాలిటీ పరిధిలోని అంతరకుడ్డ గ్రామంలో ఇటీవల అర్ధరాత్రి తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మను ధ్వంసం చేసిన దుండగులు. మళ్లీ అదే స్థానంలో స్థానిక టీడీపీ కార్యకర్తలు జెండా దిమ్మను నిలబెట్టారు. ఈ విధమైన కవ్వింపు చర్యలు చేయడంతో వైసీపీ చర్యలను టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు.



## గోల్డ్‌బాండ్ స్కీంలో కొత్తమ్మతల్లి బంగారం

కోటబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త

కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లికి భక్తులు సమర్పించిన 750 గ్రాముల బంగారం విశాఖపట్నంలోని ఎస్‌బిఐ బ్రాంచ్‌లో గోల్డ్‌బండ్ స్కీమ్‌లో అధికారులు డిపాజిట్ చేశారు. వీరిలో ఆర్‌జెఎల్ ఎం.వి.సురేష్‌బాబు బంగారు ఆభరణాల తనిఖీ అధికారి రాజమహేంద్రవరం భవానీ జ్యూయలరీ తనిఖీ అధికారి రాజమహేంద్రవరం స్థానిక ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ సమక్షంలో డిపాజిట్ చేయడం జరిగింది.



శ్రీకాకుళం వార్త

25 Glorious years

## కార్యాలయంలో కునుకు తీస్తున్న సచివాలయ ఉద్యోగిని

సంతబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త



మండలంలో మర్రిపాడు సచివాలయంలో సిబ్బంది బాధ్యత వహించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని చెప్పుకోవచ్చు. ఇటీవల ఆగస్టు 15కు జాతీయ జెండాకు అవగతం చేయకుండా అవమాన పరిచారు. మళ్లీ బుధవారం అదే సచివాలయ సిబ్బంది బాధ్యతా రహితంగా విధులు నిర్వహిస్తున్న సంఘటన శుక్రవారం సోషల్ మీడియా ద్వారా వెలుగు చూసింది. మర్రిపాడు సచివాలయంలో మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న జానకమ్మ విధులు నిర్వహించకుండా కుర్చీలో కూర్చుని టేబుల్‌పై నిద్రపోతున్న చిత్రం సోషల్ మీడియా ద్వారా వైరల్ అవుతుంది. విధులు నిర్వహించకుండానే ఉదయాన్నే ప్రశాంతంగా కార్యాలయంలో కుర్చీపై కునుకు తీస్తున్న దృశ్యాలు సచివాలయానికి వచ్చిన లబ్ధిదారులకు దర్శనమిచ్చాయి. మమ్మల్ని అడిగేది ఎవరు లేరంటూ ఏ మాత్రం ఉన్నతాధికారుల భయం లేకుండా విధులు సమయంలో నిద్రపోవడంతో సచివాలయం సిబ్బందిపై బహిరంగ విమర్శలు వస్తున్నాయి. సచివాలయం సిబ్బందికి ఉన్నతాధికారుల భయం ఎలాగో లేదు, కనీసం సచివాలయ సిబ్బందికి వచ్చిన లబ్ధిదారులు చూస్తారని ఆలోచన లేకపోవడం గమనార్హం. సచివాలయాలకు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చూపడమే కారణమని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సక్రమంగా విధులు నిర్వహించని సచివాలయ సిబ్బందిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పాముకాటుతో సచివాలయ మహిళా పోలీస్ మృతి

సంతబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస గ్రామానికి చెందిన తామాడ జ్యోతి శుక్రవారం పాముకాటుకు గురై మరణించారు. ఈమె కోటబొమ్మాళి మండలం తర్లిపేట గ్రామ సచివాలయంలో మహిళ సంరక్షణ కార్యదర్శిగా పని చేస్తున్నారు. శుక్రవారం వేకువజామున పూల మొక్కల మధ్య నుంచి బాత్రూంకి వెళ్తుండగా పాముని ఆమె కాలితో తొక్కడంతో పాము కాటేసింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో జ్యోతి మృతి చెందిందని స్థానికులు తెలిపారు. జ్యోతికి భర్త జయరాజ్, ఏడో తరగతి చదువుతున్న కుమారుడు రఘునాథ్ ఉన్నారు. కళ్లముందే అనంత లోకానికి వెళ్లిన కన్నతల్లికి కడసారిగా కన్నీటి ధారలతో కొడుకు రఘునాథ్ తలకొరివి పెట్టాడు, కాపుగోదాయవలసలో శవానికి దహన సంస్కారం నిర్వహించారు. అందరితో కలివిడిగా ఉండే జ్యోతి ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సందర్భంగా ఆమె సేవలను తలచుకుంటూ అధికారులు, సచివాలయం సిబ్బంది ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

## హరిజన వీధులకు పేరు మార్పు చేయాలి

కంచిలి, ఆగస్టు 18 ప్రభాతవార్త



కంచిలి మండలంలో గల హరిజన వీధులకు పేరు మార్పు చేయాలని శ్రీకాకుళం జిల్లా జైభీంసేన కార్యదర్శి మర్రిపాటి పూర్ణ వినతిపత్రం ద్వారా తహశీల్దార్ హైమావతికి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి కోరారు. కంచిలి మండలంలో తలతంపరతో పాటు మిగతా పంచాయతీల్లో అనేక హరిజన వీధులు ఉన్నాయని ఆ హరిజన వీధులకు ఇప్పటికీ అదే పేరు చలామణి అవుతుందని ఆయా పంచాయతీల్లో తహశీల్దార్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి హరిజనవీధి వాసులతో మాట్లాడి వారి కోరిక మేరకు ఆయా పేర్లు పెట్టాలని వినతిపత్రం ద్వారా కోరారు. ఈయనతో పాటు జె.భగవతిరావు కూడా పాల్గొన్నారు.

## ఉద్దానం ఫోటోగ్రాఫర్స్ రక్తదాన శిబిరం

కంచిలి, ఆగస్టు 18 ప్రభాతవార్త

కంచిలి వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఉద్దానం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఉద్దానం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. శనివారం ఉదయం ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు 184వ ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా ఈ భారీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రక్తదాతలు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసి విజయవంతం చేయాలని కోరారు.

## మాతృత్వానికి మాయని మచ్చ... మురుగు కాలువలో పసికందు

పలాస, ఆగస్టు 18 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 30వ వార్డు హడ్కో కాలనీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మానవత్వాన్ని మంట కలుపుతూ, మాతృత్వానికే మాయని మచ్చ తెచ్చే విధంగా ఆరు నెలల పిండాన్ని ఓ కర్కశతల్లి మురుగు కాలువలో పడేయడంతో శుక్రవారం ఉదయం మురుగు కాలువలో ఉన్న పిండాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా కాశీబుగ్గ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ హృదయవిదారక ఘటన పట్టణంలో కలకలం రేపింది.

### మురుగు కాలువలో మృత శిశువు...

పలాస హడ్కో కాలనీలో ఓ మురుగుకాలువలో మృత శిశువు లభిచండం స్థానికంగా కలకలం సృష్టించింది. శుక్రవారం వేకువజామున స్థానికులు రోడ్డుపై వెళ్తుండగా కుక్కలు ఎక్కువగా కాలువ చుట్టూ తిరగడాన్ని గుర్తించి ఏమిటని ఆరా తీయగా మృతశిశువు కనిపించడంతో నివ్వెరపోయారు. తహశీల్దార్ కార్యాలయంనకు కూతవేట దూరంలో ఈ సంఘటన జరగడం విశేషం. బిడ్డకు ఏడు నెలలు ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. కారణాలు ఏమైనా బిడ్డ పూర్తిగా జన్మించకముందే ఈ విధంగా మురుగు కాలువలో దర్శనమివ్వడం పట్ల స్థానికులు శాపనార్థాలు పెడుతున్నారు. తాము ఎన్నడూ ఈ ప్రాంతంలో ఇటువంటి సంఘటనలు జరగలేదని, దీనిపై పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చొరవ తీసుకుని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని హడ్కో కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## తక్షణ సహాయం రూ.10వేలు అందజేత

కోటబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త



మండలం కస్తూరిపాడు పంచాయతీ పరిధి గంగుపేట గ్రామానికి చెందిన గంగు వెంకటరమణమూర్తి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో కుటుంబ సభ్యులు గంగు సరళికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద పది వేల రూపాయలు సర్పంచ్ గురువెల్లి నిర్మల గోవింద్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.ఎన్.చైతన్య, సంక్షేమ, విద్యాసహాయకుడు, వాలంటీర్, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సెప్టెంబర్ 9న జాతీయ లోక్‌అదాలత్

పలాస, ఆగస్టు 18 ప్రభాతవార్త

పలాస సివిల్ కోర్టులో సెప్టెంబర్ 9న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి ఎస్.హెచ్.ఆర్ తేజా చక్రవర్తి తెలిపారు. పలాస కోర్టులో శుక్రవారం న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్‌అదాలత్ ద్వారా కక్షిదారుల మధ్య రాజీ సూత్రంతో కేసులు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని, కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లోక్‌అదాలత్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా కోర్టు చుట్టూ తిరుగుతున్నా కక్షిదారులకు కాలం, ధనం వృధా అవుతుందని, లోక్‌అదాలత్‌ను ఉపయోగించుకుని రాజీ ద్వారా వాటిని కాపాడుకోవచ్చని అన్నారు. సాంఘిక, సామాజిక అభివృద్ధికి కక్షిదారులు లోక్‌అదాలత్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలాస బార్ అసిసోయేషన్ అధ్యక్షులు ఎన్.విశ్వేశ్వరరావు, కొమర దేవరాజు, కామేశ్వరరావు పట్నాయక్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

19-08Pg10exHMNWJQEBPR:Layout 1 1/1/02 6:47 AM Page 1





## తొలి సారి బిజినెస్ క్లాస్.. మంచి ఫీలింగ్

### టీమిండియా బ్యాటర్ రింకూసింగ్

**డబ్లిన్:** ఐర్లాండ్‌పర్యటనలో భాగంగా భారత క్రికెట్‌జట్టు టి20 సిరీస్‌కు సిద్ధం అయింది. సీనియర్లు అందరికీ రెస్ట్ ఇచ్చిన యాజమాన్యం ఐపిఎల్‌లో సత్తాచాటిన రింకూసింగ్, జితేశ్‌శర్మ వంటివారికి తొలిసారి ఛాన్స్ ఇచ్చింది. ఐపిఎల్ చివరి ఓవర్‌లో ఐదు సిక్స్‌లు కొట్టి తన జట్టు కెకెఆర్‌ను గెలిపించిన రింకూసింగ్ ఈసిరీస్‌తో టీమిఒండియా తరపున అరంగేట్రం చేస్తున్నాడు. జట్టుకు ఎంపికైన రింకూసింగ్; జితేశ్‌శర్మలు తొలిసారి బిజినెస్ క్లాస్‌లోప్రయాణించారు. రింకూసింగ్ తన మొదటి బిజినెస్ క్లాస్ విమానప్రయాణాన్ని తాను టీమిండియాకు ఎంపికైనపుడు అనుభవించిన మొదటి విమానప్రయాణం ఫీల్‌ను వెల్లడించాడు. ఈమేరకు బిసిసిఐ ఇందుకు సంబంధించిన విడియోను పోస్టుచేసింది. చాలాసంతోషంగా ఉద్దని, నా డ్రీమ్ నెరవేరిందని, నాపేరుతో ఉన్న 35వ నంబరు టీమిండియా జెర్సీ చూసి ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని ఈరోజుకోసమే కష్టపడ్డానని ఇది ఎంతో ఎమోషనల్ ఫీలింగ్ అన్నాడు. జితేశ్‌శర్మ మాట్లాడుతూ భారత క్రికెట్‌జట్టుతోకలిసి విదేశాల్లో పర్యటించడం గొప్ప అనుభవమని జట్టుతరపున ప్రాతినిధ్యం వహించడం అనేది మంచి అవకాశమని అంతేకాకుండా బాధ్యతకూడా అని మన సత్తాకు తగిన ఛాన్స్‌అని అన్నాడు. తొలిసారిగా బుమ్రా రీఎంట్రీతోపాటు జట్టుకు కెప్టెన్సీ వహిస్తున్నాడు. అలాగే ఇపుడు రింకూసింగ్, జితేశ్‌శర్మలపైనా మంచి ఆసక్తి రేకెత్తుతోంది. అందరి దృష్టి ఈ యూత్‌క్రికెటర్లపైనే ఇపుడు పడింది.

# ఈసారి ప్రపంచకప్ మాదే!

## దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడా



**జోహాన్స్‌బర్గ్:** ప్రపంచకప్‌ల టోర్నీలో 1992 నుంచి పోటీపడుతున్న దక్షిణాఫ్రికా ఇంతవరకూ ఒక్క వన్డేట్రోఫీకూడా గెలిచిందిలేదు. కచ్చితంగా గెలిచే మ్యాచ్‌లలో విజయం అంచులదాకా వెళ్లి బోల్తాపడటం చోకర్స్ అనే నామధేయం తమకు సరిగ్గా సరిపోతుందని మళ్లీమళ్లీ నిరూపించుకోవడం ఆజట్టుకు అలవాటయింది. అయితే ఈసారి ఆ బ్యాడ్‌నేమ్ చెరిపేసుకుంటామని అంటున్నాడు. ప్రొటీస్ స్పీడ్‌స్టర్ కగిసో రబాడా ప్రపంచకప్ ట్రోఫీ గెలవడమే లక్ష్యంగా భారత్‌లో బరిలోకి దిగుతామన్నాడు. ఇప్పటివరకూ జరగనిది ఇపుడు చేసి చూపిస్తామని ధీమా ప్రకటించాడు. ప్రొటీస్ పేస్‌దళానికి నాయకత్వం వహిస్తున్న 28 ఏళ్ల రబాడా ఈమేరకు మాట్లాడుతూ దక్షిణాఫ్రికాక్రికెట్ గురించి బయటనడుస్తున్న డ్రామా చర్చలగురించి మేం అస్సలు పట్టించుకోమన్నాడు.

ప్రపంచకప్ టోర్నీల్లోఆడుతూ ఒక్కసారి కూడా టైటిల్ గెలవకపోతే ఎలా ఉంటుందో తెలుసన్నాడు. 2019 ప్రపంచకప్‌లో మాంచెస్టర్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై పది పరుగుల తేడాతో గెలిచి విజయంతో టోర్నీని ముగించింది. అయితే ఈసారైనా కప్ గెలుస్తారంటూ ఎన్నో ఆశలు పెట్టుకున్న అభిమానులకు మాత్రం ఫాప్ డుప్లెసిస్‌బృందం నిరాశనే మిగిల్చింది. భారత్ వేదికగా అక్టోబరు ఐదునుంచి వన్డే వరల్డ్‌కప్ ఈవెంట్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగానేరబడా మాట్లాడుతూ ఒక్కసారి జట్టునుప్రకటిస్తే ఆ తర్వాత ఏంజరుగుతుందో మీరకేచూస్తారు అంటూ ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు. ఇప్పటి వరకూ నాలుగుసార్లు వరల్డ్‌కప్ సెమీస్‌వరకూ చేరిన దక్షిణాఫ్రికా ఒక్కసారికూడా ఫైనల్‌కు వెళ్లలేదు.


## 15యేళ్ల కెరీర్ రికార్డుతో రన్‌మెషిన్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** 15 యేళ్లక్రితం సరిగ్గా ఇదేరోజు ప్రపంచక్రికెట్‌లో ఒక సంచలనం నమోదయింది. 2008లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో రాణించాడు.మంచి ఫామ్‌లో ఉన్న ఆతడు మళ్లీ వెనక్కి తిరిగిచూడలేదు. ఇన్నేళ్లుగా ప్రపంచక్రికెట్‌ను ఏలుతూనే ఉన్నాడు. శ్రీలంకపై అరంగేట్రంచేసిన విరాట్ కోహ్లీ తన మొదటి మ్యాచ్‌లో అంతగా రాణించలేదు. 12 పరుగులే చేసి పెవిలియన్‌చేరాడు. ఆటతీరు గమనించిన అందరూ కోహ్లీకి మంచిఫ్యూచర్ ఉందన్నారు. దీనితోనే క్రికెట్‌చరిత్రలోనే బెస్ట్ ఆటగాడిగా కొనసాగుతున్నాడు. తన కెరీర్‌లో ఎన్నో మైలురాళ్లు అధిగమించాడు. ఎవ్వరూ అందుకోలేని ఘనత సాధించాడు. తొలిమ్యాచ్‌లో రాణించని కోహ్లీ రెండో అంతర్జాతీయ మ్యాచ్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమ్‌మొత్తం 143 పరుగులు ఛేజింగ్‌చేస్తుంటే 37 పరుగులుచేసాడు. బ్యాటింగ్‌చేయడం కష్టంగా ఉన్న పిచ్‌పై మిగిలిన బ్యాటర్లు తేలిపోయినా కోహ్లీమాత్రం చాలా పట్టుదలగా ఉన్నాడు. ఇటీవలే అంతర్జాతీయ కెరీర్‌లో 500వ మ్యాచ్ ఆడిన కోహ్లీ ఇప్పటికీ తన సత్తా తగ్గలేదని చూపించాడు. వెస్టిండీస్‌తో జరిగిన టెస్టుమ్యాచ్‌లో అద్భుత శతకం సాధించాడు. తద్వారా 500వ అంతర్జాతీయ మ్యాచ్‌లో సెంచరీబాదిన ఏకైక ప్లేయర్‌గా రికార్డు సాధించాడు. ఈనేపథ్యంలోకోహ్లీ అంతర్జాతీయ అరంగేట్రాన్ని ఫ్యాన్స్ సెలబ్రేట్‌చేసుకుంటున్నారు. కోహ్లీ కెరీర్ ఆరంభరోజులకు సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో పంచుకుంటున్నారు. కోహ్లీకి ప్రత్యేక ఫ్యాన్‌బేస్ సాధించిన పెట్టిన ఇన్నింగ్స్ విడియోలు కూడా షేర్‌చేస్తున్నారు.

## ఒక్కపరుగుతోనే విండీస్ బాహుబలి రనౌట్!

**టొబాగో:** వెస్టిండీస్ భారీ కాయం రఖీమ్ కార్న్‌వాల్ క్రికెట్ అభిమానులకు చిరపరిచితుడే. 6.5 అడుగుల ఎత్తు దాదాపు 140 కిలోల బరువు ఉండే ఈ క్రికెటర్ టి20 క్రికెట్‌లో కేవలం 77బంతుల్లోనే 205 పరుగులు బాదేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. తన బరువు కారణంగా రఖీమ్‌కార్న్‌వాల్ వికెట్లమధ్య పరుగెత్తడానికి ఇష్టపడడు. హిట్టింగ్‌కే ఎక్కువ ఛాన్స్‌ఇస్తాడు.ఆతడు రన్స్‌కోసం పరుగెత్తడం చాలాఅరుదు. ఈ విండీస్ బాహు బలి కరీబియన్ ప్రీమియర్‌లీగ్‌లో ఉన్నాడు. బార్బడోస్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ ఆల్ రౌండర్ ఇన్నింగ్స్ మొదటి బంతికే రిస్క్‌తో కూడిన సింగడిల్‌కు యత్నించి రనౌట్ అయ్యాడు. సెయింట్ లూసియా కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన లూసియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 201 పరుగులుచేసింది. బార్బడోస్ రాయల్స్ తరపున రఖీమ్ కార్న్‌వాల్ కైల్‌మేయర్స్ ఓపెనర్లుగా వచ్చారు. కార్న్‌వాల్ స్ట్రైకింగ్‌లో ఇన్నింగ్స్ ఆరంభం అయింది. మొదటి బంతి వైడ్‌కావడంతో ఒకే పరుగువచ్చింది. తర్వాత బంతిని ఎదుర్కొన్న ఈ బాహు బలి రిస్క్‌చేసి సింగిల్ తీసాడు. కానీ పరుగెత్తలేక రనౌట్ అయిపోయాడు. ఇపుడు ఈ విడియో నెట్టింట వైరల్ అవుతోంది.



## రెజ్లింగ్‌లో ప్రియామాలిక్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత యువ రెజ్లర్ ప్రియామాలిక్ అదరగొట్టింది. జోర్డాన్ వేదికగాజరిగిన జూనియర్ రెజ్లింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో మొదటిస్థానం సాధించి స్వర్ణపతకం తన ఖాతాలో వేసుకుంది. మహిళల 74 కిలోల ఫైనల్స్‌లో జర్మనీకి చెందిన లారా సెల్లీని ప్రియామాలిక్ చిత్తుచేసింది. ఈమ్యాచ్‌లోప్రియా ఏకంగా 5-0తేడాతో విజయం సాధించింది. ప్రియా అద్భుతంగా పోరాడటంతో లారా కనీసం ఒక్కపాయింట్‌కూడా సాధించలేకపోయింది. జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గిన రెండో భారత రెజ్లర్‌గా ప్రియామాలిక్ రికార్డుసృష్టించింది. గత ఏడాది అంతిమ్ సంఘాల్ ఈపోటీలో పసిడి నెగ్గిన సంగతి తెలిసిందే. ఇదేపోటీలో డిఫెండింగ్ ఛాంపియన్ అంతిమ్ సంఘాల్‌తో పాటు సవిత, అంతిమ్‌కుందుకూడా రాణించారు. ముగ్గురూ కూడా తమతమ విభాగాల్లో ఫూఐనల్‌కు వెళ్లారు.

53 కిలోల విభాగంలో పోటీపడుతున్న అంతిమ్ సెమీఫైనల్‌లో పోలినా లుకినాను 12-0తో చిత్తుగా ఓడించింది. దీనితో ఆమె ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఫైనల్ గెలిస్తే అంతిమ్ ఈ టోర్నీలో తన టైటిల్ నిలబెట్టుకుంటుంది. ఆసియా క్రీడలకు వెటరన్ రెజ్లర్లు వినేశ్‌పొగట్ తదితరులకు ట్రయల్స్ లేకుండా ఎంపికచేయడంపై ఇటీవలే అంతిమ్ ఆగ్రహం వ్యక్తంచేసారు.వినేశ్ ఇటీవలికాలంలోప్రాక్టీస్‌చేయలేదని, ఆమెను తనతోపాటు చాలామంది సులువుగా ఓడించగలమని అంతిమ్ సంచలన ప్రకటనచేసింది. ఈక్రమంలోనే కోర్టులో దావావేసి వార్తల్లోకివచ్చింది. 62 కిలోల విభాగంసెమీస్‌లోఫ్రాన్స్‌కు చెందిన ఐరిస్ మతిల్డేపై బైపాల్ విధానంలో నెగ్గిన సవితకూడా ఫైనల్‌చేరింది. అలాగే 65 కిలోల కేటగిరీలో అంతిమ్‌కుండు 9-5తో ఎకతరీనా కోష్కినాపై గెలిచింది. అదే సమయంలో 72 కిలోల విభాగంలో హార్షిత 1-2 తేడాతో టర్కీ ప్లేయర్ బుకారెస్ సెర్ట్‌చేతిలో ఓడి కాంస్యం కోసం తలపడేందుకు సిద్ధం అయింది.

## లక్నో ఫ్రాంచైజీకి గౌతమ్ గంభీర్ గుడ్‌బై!



**లక్నో:** ఐపిఎల్ సూపర్‌జట్టు లక్నో సూపర్‌జెయింట్స్ (ఎల్‌ఎస్జీ) మెంటార్ గౌతమ్ గంభీర్ తాను ఆఫ్రాంచైజీని వదిలేస్తున్నట్లు ప్రకటించాడు. హెడ్‌కోచ్ ఆండీఫ్లవర్ ఇటీవలే ఈ టీమ్‌ను వదిలేసాడు. దీనితో ఆతనిస్థానంలో ఆసీస్ మాజీకోచ్ జస్టిస్ లాంగర్‌ను లక్నో యాజమాన్యం తీసు కుంది. తాజాగా మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్‌ను తమ స్ట్రాటజిక్ కన్సల్టెంట్‌గా నియమించుకుంది.

ఈ తరుణంలో వచ్చే ఐపిఎల్‌కు ముందే గంభీర్ ఈఫ్రాంచైజీని వదిలేస్తున్నట్లు వార్త లొస్తున్నాయి. కోచింగ్‌లో గంభీర్‌కు దక్కిన మొదటి పెద్ద జాబ్ ఎల్‌ఎస్జీమెంటార్ అనే చెప్పాలి. లక్నోజట్టు ప్రారంభంనుంచి ఆ జట్టుతోనే ఉన్నాడు. టీమ్ కెప్టెన్ కెఎల్‌రాహుల్ తదితరులకంటే గంభీర్‌ప్రజెన్స్ ఈ టీమ్‌లోఎక్కువగా ఉంది. రెండు ఐపిఎల్ సీజన్లలో ప్లేఆఫ్స్ చేరడంతో ఈటీమ్ ఫ్యాన్‌బేస్‌కూడా బాగాపెరిగింది కానీ రెండుసార్లు ఫైనల్‌కు చేరకుండానే వెనక్కిపోయింది. ఆండీఫ్లవర్ తర్వాత ఇపుడు గౌతమ్ గంభీర్ వదిలేస్తున్నాడు. అంతకుమించి ఏం చెప్పలేం అని లక్నోటీమ్‌కు చెందిన ఒక వ్యక్తిచెప్పాడు. ఇపుడు టీమ్‌తో చేరిన ఎమ్మెస్కె ప్రసాద్‌తో గతంలో గంభీర్‌కు వివాదాలున్నాయి. ఇదికూడా గంభీర్ వైదొలగడానికి ఒక కారణమని తెలుస్తోంది.








17.78 cm SmartPlay Studio (Available from Zeta variant onwards)
High Ground Clearance and SUV-like Stance
Auto Gear Shift
Spacious and Comfortable Interiors
1.2L VVT Petrol Engine

NEXA Safety Shield
- DUAL FRONT AIRBAGS
- ABS WITH EBD
- PEDESTRIAN PROTECTION COMPLIANCE
- COMPLIANT WITH -
  - FULL FRONTAL IMPACT
  - FRONTAL OFFSET IMPACT
  - SIDE IMPACT

*Features and accessories shown may not be part of standard fitment. Black Glass Shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. For details on functioning of safety features, including air bags, kindly refer Owner's Manual.

VISIT YOUR NEAREST NEXA DEALERSHIP TO AVAIL EXCITING OFFERS UP TO ₹ 59 000#.

Contact us at 1800-200-6392 1800-102-NEXA
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

VIZAG: NEXA DASAPALLA HILLS (VARUN MOTORS PH: 04067263434), NEXA VIP ROAD (JAYABHERI AUTOMOTIVES PH: 04067263428),
SRIKAKULAM: NEXA SRIKAKULAM CENTRAL (VARUN MOTORS PH: 9885294466),
NEXA VIZIANAGARAM CENTRAL (JAYABHERI AUTOMOTIVE PH: 04067263325)
RAJAMUNDRY: NEXA RAJAHMUNDRY EAST (SB MOTOR CORP PH: 04067263416),
KAKINADA: NEXA KAKINADA JAGNADHPURAM (VARUN MOTORS PH: 04067263351).

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Scan to know more.
- Multiple financiers
- Digital Document Upload
- Live Loan status
- Complete transparency (associated fees & charges)

*Offers vary across variants. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. For more details, please contact your nearest NEXA dealership.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.